పసోదానికి కథలు, సీరియల్స్
విజ్ఞానానికి వివిధ శీర్షికలతో
రంగుల బొమ్మలతో పిల్లలను, పెద్దలను
రంజింపచేసే....
తెలుగు కామిక్స్ మాస పత్రిక
నవచిత్రకథ

ఆంధ్ర పత్రిక

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

ANDHRA PATRIKA — Simultaneously Published From HYDERABAD & VIJAYAWADA — Regd. H/HD 231

సంపుటం: 77 సంచిక: 165 — ఉదయం * — హైదరాబాదు శనివారం 15-9-90 — పుటలు: 8 వెల: 1-30 పైసలు

రుచిలో నెం.1 క్రేన్ వక్కపొడి
దక్షిణ భారతదేశపు నెం.1 వక్కపొడి

సహకారసంఘాలు స్వతంత్రంగా నిలబడాలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబర్ 14:

ప్రధానమంత్రి 1990 దశాబ్దాన్ని రైతులబ్దంగా ప్రకటించిన నేపథ్యంలో సహకారసంఘాలు ప్రభుత్వాలపై ఆధారపడకుండా స్వంత పెట్టుబడులతో తమ కార్యక్రమాలను కొనసాగించాలని కేంద్రప్రభుత్వ వ్యవసాయ సహాయమంత్రి శ్రీ నితీష్‌కుమార్ పిలుపునిచ్చారు. జాతీయ సహకారసంఘాల అభివృద్ధి సంస్థ శుక్రవారంనాడు నగరంలోని జూబ్లీహాల్‌లో ఏర్పాటుచేసిన సహకార మార్కెట్‌ల జాతీయ సదస్సును ఆయన ప్రారంభించారు. సహకార సంఘాలలో ప్రభుత్వ పెట్టుబడులు ప్రారంభదశలోవున్నా ఆయా సంఘాలు తమ సూతన సభ్యుల ద్వారా పెట్టుబడులను పెంచుకోవాలని, తమ కార్యక్రమాలను విస్తరించుకోవాలనీ శ్రీ నితీష్‌కుమార్ కోరారు. రైతులను ఆదుకోవడానికి సహకార మార్కెట్‌లు ఏకగవాక్ష విధానాన్ని అనుసరించాలనీ, రైతులకూ, వినియోగదారులకూ సహకరించడానికి సహకార మార్కెట్ విధానానికీ, వినియోగదారుల సహకార సంఘాలకు సమన్వయం అవసరమనీ శ్రీ నితీష్‌కుమార్ పేర్కొన్నారు. కొన్ని ఫెడరేషన్‌లు తమ స్వంత లాభాలను దృష్టిలో వుంచుకొని పనిచేస్తుండటాన్ని కేంద్రమంత్రి విమర్శించారు. భారత ఆర్థికవ్యవస్థలో సహకార సంఘాలపాత్ర ఎంతో ముఖ్యమైందనీ, 150 మిలియన్‌ల సభ్యులుగల మూడున్నర లక్షల సహకారసంఘాలు ప్రస్తుతం పనిచేస్తున్నాయనీ శ్రీ నితీష్ కుమార్ తెలిపారు. 1988-89 సంవత్సరం చివరికి 5,466 కోట్ల కొనుగోళ్ళతో సహకారసంఘాలు క్రమంగా తమ కార్యక్రమాలను పెంచుకుంటూ ఏడాదికి 10 శాతం పెరుగుదలను సాధించాయని కేంద్రమంత్రి తెలిపారు. ఈ సహకార సెక్టార్‌కి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ ఈ సెక్టార్ అభివృద్ధికి దీర్ఘకాలిక ప్రణాళికను చేపడుతున్నట్లు మంత్రి వివరించారు. 8వ పంచవర్షప్రణాళికలో ఒకటిన్నర మిలియన్‌ల నుండి రెండు మిలియన్ టన్నుల సామర్థ్యం గల గోడౌన్‌లను నిర్మించాలని ప్రభుత్వం నిశ్చయించిందనీ, ఈ మేరకు గత జనవరి చివరిలో ఒక ప్రకటన కూడా వెలువడిందనీ, ఈ గోడౌన్‌ల నిర్మాణం ఎక్కువగా సహకార సెక్టార్‌లకు సంబంధించి వుంటుందని శ్రీ నితీష్‌కుమార్ వివరించారు. కార్యక్రమానికి విచ్చేసిన రోడ్లు, భవనాలశాఖా మంత్రి శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి మాట్లాడుతూ సహకార మార్కెట్‌లకు ఆర్థికసహాయం అందించేందుకై ప్రత్యేక ఆర్థిక సంస్థను ఏర్పాటుచేయడానికి ప్రభుత్వం పూనుకోవాలనీ రైతుల అంచనాలకు అనుగుణంగా సహకారసంఘాలు తమ పనితీరును మెరుగుపర్చుకోవాలనీ కోరారు.



రామాంతపూర్‌లో యిరువర్గాల ఘర్షణలో రెండు దుకాణాలు దగ్ధమైనాయి. పరిస్థితిని అదుపుచేయడానికి పోలీసులు రంగంలో దిగారు. వక్ఫ్ మంత్రి శ్రీ షబ్బీర్‌అలీ కూడా ఆ ప్రాంతాన్ని సందర్శించారు.

ఆందోళనకారులతో చర్చకు చెన్నారెడ్డి హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబర్ 14:

రిజర్వేషన్లకు వ్యతిరేకంగా, అనుకూలంగా ఆందోళనలు చేస్తున్న నాయకులతో త్వరలో చర్చలు జరపనున్నట్లు ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి హామీ ఇచ్చినట్లు బి.సి, ఎస్.సి, ఎస్.టి. సంయుక్త కార్యచరణ కమిటీ శుక్రవారం విలేఖరుల సమావేశంలో పేర్కొంది.

కార్యాచరణ కమిటీ నాయకులు ప్రతినిధి బృందం పార్లమెంటు సభ్యులు శ్రీ టి. బాలాగౌడ్ వెనుకబడిన తరగతుల నాయకులు శ్రీ గౌతు లచ్చన్న, మాజీ మంత్రి శ్రీ కె.వి. కేశవులు, హరిజన నాయకులు శ్రీ బి.నాగయ్య, శ్రీ జె.బి. రాజు గురువారం ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డిని కలసి పోలీసు పక్షపాతపై ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ఆ తర్వాత ప్రతినిధి బృందం డి.జి.పి.ని కలసి పరిస్థితిని వివరించినట్టు తెలిపారు. ఇకనుంచి అనుకూల, వ్యతిరేక ఆందోళనకారుల పట్ల పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరిస్తారని డి.జి.పి. శ్రీ ఆర్.ప్రభాకరరావు హామీ ఇచ్చినట్టు వారు తెలిపారు.

ఈ నెల 24వ తేది నుంచి జిల్లాలవారీగా ఎస్.సి, ఎస్.టి., బి.సి. సంయుక్త కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీలు, ప్రదర్శనలు, బహిరంగ సభలు నిర్వహించనున్నట్టు వారు తెలిపారు.

రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న ఉద్యమకారులు రెచ్చగొట్టే విధంగా కులాల వృత్తులను హీనంగా ప్రదర్శిస్తున్నారని శ్రీ గౌతు లచ్చన్న ఆరోపించారు. శాంతియుత పరిణామాలకు రిజర్వేషన్ దోహదం చేస్తుందని ఆయన అన్నారు.

రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న ఉద్యమకారులు శాంతియుత ప్రజాస్వామ్య పోరాటాలకు పాల్పడుతున్నవారిపట్ల పోలీసులకు ఎలాంటి నష్టం జరగనివ్వబోమని వారు విజ్ఞప్తి చేశారు.

త్వరలో ముఖ్యమంత్రి చర్చలకు ఆహ్వానించిన సందర్భంగా రిజర్వేషన్ వ్యతిరేకులు ఈ నెల 15వ తేదిన తలపెట్టిన బంద్‌ను విరమించుకోవాలని వారు మరోసారి విజ్ఞప్తి చేశారు.

రిజర్వేషన్లు కేవలం ఉద్యోగాల కోసం కాదని, ప్రభుత్వ పరిపాలనలోకూడా భాగస్వామ్యం ఉండాలని హరిజన నాయకుడు శ్రీ జె.బిరాజు అన్నారు. రాష్ట్ర సచివాలయంలో హరిజన, ఐ.ఎ.ఎస్. అధికారులు కేవలం 35 మంది మాత్రమే ఉన్నారని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రజాస్వామ్యంలో ఉన్నపుడు పరిపాలనలోకూడ భాగస్వామ్యం ఉండాలని శ్రీ జె.బి.రాజు అన్నారు.

రిజర్వేషన్లు రెండు తరాల వరకే ఉండాలన్న ప్రతిపాదనను శ్రీ జె.బి.రాజు తిరస్కరిస్తూ అగ్రకులాలవారు తరతరాలనుంచి వస్తున్న ఆస్తులను అనుభవిస్తున్నారు. అలాకాకుండా వారికికూడా రెండుతరాల వరకే ఆస్తులను అనుభవించే ప్రతిపాదన ప్రభుత్వం చేసినపుడు రిజర్వేషన్లను కూడా రెండు తరాలకు పరిమితం చేస్తే మాకు ఎలాంటి అభ్యంతరం వుండదని ఆయన అన్నారు.

ఎస్.సి, ఎస్.టి.లకు 22.5 శాతం రిజర్వేషన్లు ఉంటే అందులో కేవలం 7.7 శాతం మాత్రమే అనుభవిస్తున్నారని కేంద్రమంత్రి శ్రీ ఉపేంద్రటి.వి. ఇంటర్వ్యూలో చెప్పిన సంగతిని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

పోలీసులు యూనివర్సిటీ అధికారులు రిజర్వేషన్ వ్యతిరేక ఉద్యమకారులకు మద్దతు ఇస్తున్నారని బి.సి. నాయకులు శ్రీ ఆర్.కృష్ణయ్య ఆరోపించారు. రాజ్యాంగంలో లేనటువంటి సౌకర్యాలు కల్పిస్తూ ఆర్థికంగా వెనుకబడిన తరగతులవారికి 10 శాతం రిజర్వేషన్ ప్రభుత్వం కల్పిస్తే అగ్రకులాలవారు ఉద్యమం ఎందుకు చేయాలని శ్రీ కృష్ణయ్య ప్రశ్నించారు.

రిజర్వేషన్లపై రౌండ్ టేబుల్ చర్చకు నాయకుల వినతి

రిజర్వేషన్ల వ్యతిరేక ఉద్యమం కొనసాగించడంలో నీమాత్రం అర్థంలేదని, ఇప్పటికే రాష్ట్రంలో బి.సి.లకు 25 శాతం రిజర్వేషన్లు కొనసాగుతున్నదని దాన్నే కేంద్రంలోకూడా అమలుచేస్తున్నారని దీనివల్ల ఏ వర్గానికి పెద్దనష్టం జరగలేదని బి.సి. నాయకులు శ్రీ ఆర్. కృష్ణయ్య, శ్రీ వై.శ్‌కర్ వివరించారు. కేంద్రప్రభుత్వ సర్వీసులో బి.సి.ల ప్రాతినిధ్యం కేవలం ఒక్క శాతం మాత్రమేనని వారు తెలిపారు. స్వాతంత్ర్యం లభించిన 43 సంవత్సరాల్లో గడచిన దేశ జనాభాలో 52 శాతానికి పైగా వున్న బి.సి.లకు కేవలం రెండు శాతం మాత్రమే ప్రాతినిధ్యం ఉండడం చూస్తే బి.సి. లు ఎంత నిర్లక్ష్యానికి గురయ్యారో ప్రతిఒక్కరు అర్థం చేసుకోవచ్చని వారు తెలిపారు.

రిజర్వేషన్ల సమస్యపై సమాజంలో విభిన్నవర్గాలు మేధావులతో, రాజకీయ పార్టీల నాయకులలో ఉద్యమకారులలో జాతీయ స్థాయిలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రి శ్రీ విశ్వనాథప్రతాప్‌సింగ్‌ను విజ్ఞప్తి చేశారు. రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాట్లు చేస్తే పరస్పర అవగాహన పెరిగి అపోహలు తొలగిపోయే అవకాశం ఉంటుందని వారన్నారు.

వివిధ ప్రాంతాల్లో కొందరు రిజర్వేషన్ వ్యతిరేక ఆందోళనకారులు అంబేద్కర్ విగ్రహాన్ని పగులగొట్టడం, అంబేద్కర్ దిష్టిబొమ్మలను తగులబెట్టడం బలహీనవర్గాలను రెచ్చగొట్టడమే అవుతుందని, ఇటువంటి రెచ్చగొట్టే కార్యక్రమాలను మానుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

బస్సులకాలంమూడింది

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబర్ 14:

రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న ఉద్యమకారులు శుక్రవారం నగరంలో పలుచోట్ల ఆర్టీసి బస్సులపై రాళ్లు రువ్వి అద్దాలు పగులగొట్టారు. మరికొన్ని చోట్ల టైర్లలో గాలి తీసి పాకపోకలకు అంతరాయం కల్గించారు.

రిజర్వేషన్ వ్యతిరేక, అనుకూల ఆందోళనకారులు బస్సులకు తీవ్రనష్టం కల్గించడంతో అధికారులు ముందుజాగ్రత్త చర్యలుగా అన్ని బస్సులకు డ్రైవర్ పైపు మాత్రమే అద్దాలనుంచి మిగతా అన్ని వైపుల అద్దాలను తొలగించారు.

ఎస్.ఎఫ్.ఐ. ర్యాలీ

ఒకప్రక్క రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఆందోళనకారులు బస్సులను హైజాక్ చేసి ప్రదర్శనలు చేస్తుంటే మరోప్రక్క రాష్ట్రం నలుమూలలనుంచి భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో హాస్టల్ విద్యార్థులు వేల సంఖ్యలో నగరానికి తరలివచ్చి రిజర్వేషన్లకు అనుకూలంగా గొప్ప ప్రదర్శన చేశారు

బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుంచి బుద్ధపూర్ణిమి ప్రాజెక్టు వరకు విద్యార్థులకు స్టైఫండ్ పెంచాలని వారు నినాదాలు చేశారు.

రైలులో కాల్పులు: 26 మంది మృతి

జోహన్స్‌బర్గ్, సెప్టెంబర్ 14:

జోహన్స్‌బర్గ్‌లో ఒక రైలులో యువకులు హఠాత్తుగా విజృంభించి ప్రయాణీకులపై దాడి జరపడంతో 26 మంది మరణించారు. 100 మందికిపైగా గాయపడ్డారు. చాలా మంది ప్రయాణీకులు రైలులోంచి దూకేశారు.

నిర్వాసితులకు భద్రతామండలి వరం

ఆహారసరఫరాకు అనుమతి

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబర్14:

ఇరాక్, ఆక్రమిత కువాయిట్‌లో ప్రజలకడగండ్లను తీర్చడానికి మాత్రమే ఆహారాన్ని తీసుకు వెళ్లే నౌకలను అనుమతించాలని భద్రతా మండలి నిర్ణయించింది. ఈ ఆహారాన్ని స్వచ్ఛంద మానవసేవాసంస్థలు సంపిణీ చేయాలని కూడా మండలి ఆదేశించింది.

ఇరాక్, కువాయిట్‌లో చిక్కుకుపోయిన భారతీయుల అవసరాలు తీర్చడానికి ఒక నౌకలో ఆహారపదార్థాలు పంపడానికి భద్రతామండలి ఆక్షల పర్యవేక్షక సంఘం భారత్‌కు అధికారాన్ని ఇచ్చింది.

"ఇరాక్, కువాయిట్‌లో చిక్కుపడిన భారతీయుల అవసరాలు తీర్చేందుకు ఒక భారతీయ నౌకలో ఆహారపదార్థాలు పంపడానికి భారతీయ అధికారులను అనుమతిస్తున్నాం" అని ఆక్షల సంఘం అధ్యక్షుడు సంపిన "ముసాయిదా లేఖ"లో పేర్కొన్నారు. భద్రతామండలి తీర్మానాలకు లోబడి యీ ఆహారసరఫరా జరగాలి. ఇరాక్, కువాయిట్‌లలో పౌరులు కడగండ్లను తొలగించడానికి భద్రతామండలి మార్గదర్శక సూత్రాలను రూపొందించిన అనంతరం ఆక్షల సంఘం వాటిని ఆమోదించగానే యీ లేఖ అమలులోకి వస్తుంది.

ఇరాక్, కువాయిట్‌లలో చిక్కుకుపోయిన తమదేశస్థులకు ఆహారాన్ని సరఫరాచేయడానికి అనుమతించాలని భారత్, ఫిలిప్పీన్స్ దేశాలు భద్రతా మండలి ఆక్షల సంఘాన్ని కోరినసందర్భంగా తెలిసినదే. అయితే ఆక్షల సంఘం యీ విషయంలో నిర్ణయాన్ని తీసుకోలేక మండలికి ఒప్పగించింది. ఆహార సరఫరాకు సంబంధించిన తీర్మానంపై మండలిలో జరిగిన ఓటింగులో అనుకూలంగా 13 ఓట్లు, ప్రతికూలంగా 2 ఓట్లుపడ్డాయి. ఇరాక్, కువాయిట్‌లలో ప్రజలకు అపరిమితంగా ఆహార సరఫరాకు దారితీసే ప్రత్యామ్నాయ తీర్మానాన్ని క్యూబా ప్రతిపాదించినప్పటికీ మండలి దానిని తిరస్కరించింది.

ఇరాక్, ఆక్రమిత కువాయిట్‌లలోని 1.40 లక్షల మంది భారతీయులకు, 93 వేల మంది శ్రీలంక జాతీయులకు, 60 వేల మంది ఫిలిప్పీనియన్లకు ఆహారాన్ని సరఫరా చేయజాలమని, వారు ఆహారంకోసం వారివారి ప్రభుత్వాలపై ఆధారపడవలసిందేనని ఇరాక్ ఎప్పుడో స్పష్టంచేసింది.

భద్రతామండలి ఆమోదించిన తీర్మానంలో ఇరాక్‌లోనూ, ఆక్రమిత కువాయిట్‌లోనూ వున్న విదేశీయుల భద్రత, సంక్షేమం బాధ్యత ఇరాక్‌దేనని స్పష్టం చేసింది. ఈ విషయంలో అంతర్జాతీయ మానవీయ చట్టాలను, నాలుగవ జెనీవా ఒప్పందాన్ని పాటించాలని కూడా ఆదేశించింది. సైనిక ఆక్రమణలోవున్న ప్రదేశాలలో పౌరుల హక్కుల భద్రతకు యీ చట్టాలూ, ఒప్పందం రక్షణ కల్పిస్తున్నాయి.

"విదేశీయులను బందీలుగా పట్టుకొని తన అక్రమ ఆక్రమణను యితరదేశాలతో అంగీకరింపచేయడానికి వారిని అడ్డుపెట్టుకొని బ్లాక్‌మెయిల్ చేసే విధానానికి ఇరాక్ శ్రీకారం చుట్టింది" అని అమెరికా రాయబారి థామస్ పికరింగ్ విమర్శించారు. "భారత, శ్రీలంక, ఫిలిప్పీన్ జాతీయులను మలమల మాడ్చడం ద్వారా తన ఆక్రమణ ప్రభావపరిధిని విస్తృతం చేసుకోవడానికి ఇరాక్ నిర్ణయించడంవల్ల ప్రస్తుత సంక్షోభం తలెత్తింది. తమవద్ద ఆహారం అపా

(మిగతా 7వ పేజీలో)

అవినీతిబయట పెట్టండి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబర్ 14:

ముఖ్యమంత్రి డాక్టర్ ఎం.చెన్నారెడ్డి హయాంలో అవినీతిపరులైన కొందరు అధికారులను తిరిగి ఉద్యోగాల్లో నియమించారనీ కొందరిని తీసివేశారనీ వాటి వివరాలను బహిరంగంగా ప్రభుత్వం ప్రకటించాలనీ శాసనసభలో తెలుగుదేశంపార్టీ ఉపనాయకుడు శ్రీ ఎం.రఘుమారెడ్డి ప్రచార కార్యదర్శి శ్రీ గాలిముద్దుకృష్ణమనాయుడు, శాసనసభ్యుడు శ్రీ ఎఫ్. వేణుగోపాలాచారి శుక్రవారం ఇక్కడ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

డా.చెన్నారెడ్డి హయాం అవినీతికి అలవాలమైన తరుణంలో పత్రికలు, ప్రజలు ఘోషించిన తర్వాత కొంతమంది అధికారులకు ప్రమోషన్ యిచ్చి ఒకరిద్దరిపైనే చర్యలు తీసుకోవడం ఎంత మాత్రం సమర్థనీయంకాదని అందువల్ల మొత్తం వివరాలను ప్రభుత్వం బహిర్గతం చేయాలని సర్వశ్రీ రఘుమారెడ్డి, ముద్దుకృష్ణమనాయుడు, వేణుగోపాలాచారి సంయుక్తంగా జరిపిన పత్రికా గోష్ఠిలో ప్రభుత్వాన్ని కోరారు.

ప్రమోషన్‌ల విషయంలో కొందరిని మినహాయించారని ఉద్యోగుల సర్వీస్ నిబంధనలను కూడా ప్రభుత్వం ఉల్లంఘిస్తున్నదని ఆరోపించారు. ఎంతమందిని ఉద్యోగాల నుండి తొలగించినది, ఎందరిని నియమించారన్న విషయం ప్రభుత్వం స్పష్టపరుచుటకు చేయాలనీ ద్వంద ప్రమాణాలకు స్వస్తి చెప్పాలని వారు కోరారు. ముడుపులు తీసుకొని ప్రమోషన్‌లు యిచ్చారని అనుమానాలు ప్రజల్లో కలుగుతున్నాయని వారు పేర్కొన్నారు.

న్యాయమూర్తి శ్రీ ఎ.సీతారాంరెడ్డి లోకాయుక్తగా నియమించబడిన నెలరోజులకే, ఆయన హైకోర్టులో న్యాయమూర్తి పదవీకాలం ముగిసిందనీ ఆయన లోకాయుక్తగా కొనసాగడం రాజ్యాంగ విరుద్ధమనీ శ్రీ రఘుమారెడ్డి, శ్రీ ముద్దుకృష్ణమనాయుడు, శ్రీ వేణుగోపాలాచారి అన్నారు. లోకాయుక్త పదవికి రిటైర్ అయిన ప్రధాన న్యాయమూర్తిని నియమించాలని, హైకోర్టులో న్యాయమూర్తిగా వున్నవారు ఆ పదవికి అర్హులైన, వారి న్యాయమూర్తిపదవి ముగింపుతో లోకాయుక్త అర్హత కోల్పోతుందని వారు చెప్పారు.

శ్రీ సీతారాంరెడ్డి న్యాయమూర్తి పదవీకాలం నెల రోజుల్లో ముగుస్తుందనగా ఆయనకు రాష్ట్రప్రభుత్వం ప్రధాన న్యాయమూర్తి హోదా కల్పించిందనీ, అటువంటి అధికారం రాష్ట్రప్రభుత్వానికి లేదని తె.దే. నాయకులు స్పష్టం చేశారు. న్యాయమూర్తులను ప్రధాన న్యాయమూర్తులుగా ప్రమోషన్ యిచ్చే అధికారం రాష్ట్రపతికి మాత్రమే వుందనీ ఈ విషయంలో తాము తగు సమయంలో కోర్టుకు నివేదించగలమని వారు వివరించారు.

కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం ప్రారంభం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14:

పంజాబ్‌పై పార్టీ వైఖరిని రూపొందించేందుకు కాంగ్రెస్(ఐ) కార్యవర్గ సమావేశం శుక్రవారం యిక్కడ ప్రారంభమైంది.

సమావేశానికి పార్టీ అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీ అధ్యక్షత వహించారు. దేశంలో రాజకీయపరిస్థితిని, ధరల పరిస్థితిని గురించికూడా సమావేశం చర్చిస్తుంది. ఎన్టు రిజర్వేషన్ వ్యతిరేక ఆందోళన మండల్ కమిషన్ నివేదిక అమలుగురించికూడా చర్చించవచ్చని తెలుస్తోంది.

ఎజెండాలో లేకపోయినప్పటికీ వివిధ మంచ్‌ల నుండి పోరాల నుండి వచ్చిన సమాధానాలుకూడా సమావేశంలో పరిశీలనకు రావచ్చు.

లైబీరియాలో ప్రతీకార హత్యలు

మన్రోవియా, సెప్టెంబర్ 14:

లైబీరియా అధ్యక్షుడు శామ్యూల్ డో భవనంనుంచి వెయ్యి మందిని పశ్చిమ ఆఫ్రికన్ సైనికదళాలు రక్షించి తీసుకువచ్చాయి. డో హత్యకు గురైన సంగతి తెలిసినదే.

ఇదిలా వుండగా నగరంలో గురువారంకూడా ప్రతీకార హత్యలు కొనసాగాయి. శామ్యూల్ డోకు మద్దతునిస్తున్నారన్న నెపంతో క్రాహ్న్, మండింగో జాతులకు చెందినవారిని తిరిగుబాటు నాయకులు ప్రిన్స్ జాన్సన్, ఛార్లెస్ టేలర్‌లు ఊచకోతకోస్తున్నట్లు తెలుస్తోంది. పశ్చిమ ఆఫ్రికన్ టాస్క్‌ఫోర్స్ ఈ మారణకాండను అపలేకపోతోంది.

అంతర్ జిల్లాముఠా అరెస్ట్

నిర్మల్, సెప్టెంబర్ 14:

అంతర్‌జిల్లా దొంగలముఠాను ఈ నెల 7న కట్టుర్‌లో అరెస్ట్‌చేసినట్లు డి.ఎస్.పి. ప్రభాకర్‌రెడ్డి విలేఖరులకు తెలిపారు. ఓరుగంటి రాజన్న, నర్సింలు, ముఠాను అరెస్ట్‌చేసి రిమాండ్‌కు పంపినట్లు ఆయన తెలిపారు. ఈ ముఠా దగ్గరినుండి ఒక లక్షా తొంభై వేల విలువగల బంగారునగలు, టేప్‌రికార్డులు, గడియారాలు, నగలు స్వాధీనం చేసుకొన్నట్లు వివరించారు.

వారం-వర్జ్యం

శనివారం

ప్రమోదనామ సం. భాద్రపద మాసం బ. ఏకాదశి. వ. 5.20, వర్జ్యం: సా. 7.43, వర్జ్యం లేదు.

ఒక్కక్షణం

సి.ఆర్.పి.లపై రాకెట్లతో దాడి

శ్రీనగర్, సెప్టెంబర్ 14:

బారాముల్లా జిల్లా సోపోరా పట్టణంలోని సంగ్రామ వద్ద కేంద్ర రిజర్వ్ పోలీస్ దళాల పికెట్ మీద ఉగ్రవాదులు రాకెట్లతో దాడి చేయడంతో 10 మంది పోలీసులు గాయపడ్డారు. వారిలో ఇరువురి పరిస్థితి ఆందోళనకరంగా వుంది. క్షతగాత్రులను మిలటరీ వైద్యశాలలో చేర్చారు.

ఉగ్రవాదిని అరెస్టు చేసినందుకు నిరసనగా నినాదాలు ఇస్తూ, ఆందోళన జరుపుతున్న మహిళా ఉద్యమకారులను చెదరగొట్టడానికి పోలీసులు రెండు రౌండ్లు గాలిలో కాల్పులు జరిపారు.

సంపేరా పట్టణ కమిటీ భవనంలో బాంబు పేలుడు సంభవించటంతో భవనం దెబ్బతిన్నది. అలాగే పాదిశామి కవాడలోకూడా మరో బాంబు పేలింది. అయితే ఈ సంఘటనల్లో ఎవరూ గాయపడలేదు. పోలీసులు ఒక మృతదేహాన్ని కనుగొన్నారు.

మధ్యంతరఎన్నికల్లో బోఫోర్స్

బోఫోర్స్ శతఘ్ని ప్రత్యక్ష యుద్ధంలో ఎలా పనిచేస్తుందో తెలియదుగాని రాజకీయ సంగ్రామంలో సాటిలేని మేటినాయకుడు. గత లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమికి బోఫోర్స్ కారణంకాదనీ, పార్యాలలో తాను అమలు చేసిన అభ్యుదయ కార్యక్రమాలే కారణమని శ్రీ దేవీలాల్ అంటున్నా పార్యాలలో ఆయన ఏమి జరిపారో ఉత్తర భారత ఓటర్లు అంటే తెలుసుకొని జనతాదళ్‌ను గెలిపించారంటం నమ్మదగిన మాట. రామజన్మభూమి వంటి సమస్యలు కొన్ని బి.జె.పి.కి కొన్ని ప్రాంతాల్లో ఓట్లు తెచ్చిపెట్టి వుండవచ్చు. కాని కాంగ్రెస్ పరాజయానికీ, జనతాదళ్ విజయానికీ బోఫోర్స్ శతఘ్నిని శ్రీ వి.పి. సింగ్ గురిచూసి ఉపయోగించటం ప్రధాన కారణమన్నది నిర్వివాదాంశం. బోఫోర్స్‌ను అడ్డంపెట్టుకొని శ్రీ వి.పి.సింగ్ పత్రికలవారి సహాయంతో కాంగ్రెస్‌ను అవినీతి కూపంగా చిత్రించటంలో విజయం సాధించారు. అదే పత్రికల సహాయంతో ఆయన నైతిక విలువలకు కట్టుబడ్డ నిష్కళంక, నిష్కల్మష రాజకీయ నాయకుడుగా ప్రజల దృష్టిలో ఎదిగిపోయారు. ఓటర్లు ఆయన్ను నమ్మారు. శ్రీ రాజీ [illegible] గ్‌ను గద్దె ఎక్కించారు. అంతటితో నిజానికి బోఫోర్స్‌తో శ్రీ వి.పి.సింగ్ పని తీరిపోయింది. అయితే బోఫోర్స్‌కు అయనతో పని తీరిపోలేదు. ఆ పిరంగి ఆయన చేతుల్లోంచి శ్రీ సుబ్రహ్మణ్య స్వామి, శ్రీ ఎం.జె.అక్బర్‌వంటి రాజకీయ నాయకులచేతుల్లో పడింది. "అధికారంలోకి వచ్చిన క్షణం రోజుల్లో భోఫోర్సులపేర్లు చెబుతానన్నారుకదా చెప్పండి" అంటూ కూర్చున్నారు. అందుతో సి.బి.ఐ దర్యాప్తులు ఎఫ్.ఐ.ఆర్.లు ప్రారంభమయ్యాయి. క్షణంకాదు, పదోనెల వచ్చినా ఇంతవరకూ అతీగతీలేదు. ఈలోపున మధ్యంతర ఎన్నికల మాటలు అరంభమయ్యాయి. మధ్యంతర ఎన్నికలు వస్తే ఈసారి బోఫోర్సు శతఘ్ని ఎవరిని దెబ్బ తీస్తుందన్నది ప్రశ్న.

బోఫోర్స్ అయుధం శ్రీ వి.పి.సింగ్ చేతుల్లో వుండగా చావుదెబ్బతిన్నవారు మొదట శ్రీ అమితాబ్ బచన్. ఆ తరువాత శ్రీ రాజీవ్‌గాంధీ. బోఫోర్స్ ముడుపులు శ్రీ రాజీవ్‌గాంధీ నేస్తం శ్రీ అమితాబ్ బచన్‌కు ముట్టాయన్న ప్రచారం ఆయన రాజకీయ జీవితాన్నే నాశనం చేసింది. పార్లమెంటు సభ్యత్వానికి రాజీ [illegible] అదరించినా ఆయన అభిమానులే తిరస్కరించారు. ఆయన నటించిన చిత్రాలు వరుసగా వెల్లకిలా పడ్డాయి. ఆయన బుక్ చేయబూనానికి నిర్మాతలు భయపడే స్థితికి వచ్చారు. చిత్రానికి నూటపాతిక ఇక్కలు తీసుకునే శ్రీ బచన్ తన రేటును సగానికి సగం తగ్గించుకున్నా నిర్మాతలు భయపడ్డారు. అంతా బోఫోర్స్ మహిమ. నిజ జీవితంలో అవినీతిపరులైన వ్యక్తి తెరపై నీతులు వల్లిస్తే నిన్న మొన్నటివరకూ అందలం మోసిన వీరాభిమానులు సైతం అసహ్యించుకుంటారు. అమితాబ్ విషయంలో అదే జరిగింది. అభిమానులు లేని హీరోనైన అగ్రశ్రేణి ప్రొడ్యూసర్లు వెట్టుబడి పెట్టారు. ఇది వ్యాపారం.

ఈ దశలో లండన్ హైకోర్టులో అమితాబచన్, అజితాబచన్ నిర్దోషులన్న విషయం నిర్ద్వంద్వంగా నిరూపణ అయింది. వారిపై ప్రచురించిన తప్పుడు సమాచారాన్ని అందించింది. భారతప్రభుత్వం చక్కాన దర్యాప్తు జరుపుతున్న వారికి చెందినవారేనని స్వీడన్ పత్రిక క్షమాపణ చెబుతూ వెల్లడించింది. ఇది అమితాబ్‌కు మరువని జయం. అందులో ఆయన [illegible]

(మిగతా 7వ పేజీలో)

రామంతపూర్‌లో ఉద్రిక్తత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబర్ 14:

నగరశివారులో గల రామాంతపూర్‌లో శుక్రవారం ఉదయం ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణ 144వ సెక్షన్‌కు దారితీసింది.

పోలీసుల కథనం ప్రకారం రామాంతపూర్‌లో ప్రభుత్వస్థలంలో వివాయకుని పీఠాన్ని గురువారం రాత్రి ఆర్.డి.వో. తన సిబ్బందితో వెళి తొలగించినట్లు తెలిపారు. ఈ విషయాన్ని శుక్రవారం ఉదయం గమనించిన హిందువులు ముస్లింలకు చెందిన చెప్పుల దుకాణం, మరికొన్ని దుకాణాలను దగ్ధం చేసినట్లు తెలిపారు.

ఉద్రిక్తతను అరికట్టేందుకు పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేసి కొందర్ని దుర్లోకి తీసుకున్నారు.

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144వ సెక్షన్ విధించారు.

బి.సి.ల ఇండ్ల నిర్మాణం చేపట్టనందుకు నిరసనగా సి.పి.ఎం. ఆధ్వర్యంలో ఆలేరు మండల రెవెన్యూ కార్యాలయం ముందు ధర్నా జరిపిన దృశ్యం.

ఆలేరులో ఇళ్ల నిర్మాణానికై ధర్నా

ఆలేరు, సెప్టెంబరు 14: ఆలేరు పట్టణంలో బి.సి.కాలనీలో ఇళ్ళ నిర్మాణం చేపట్టనందుకు నిరసనగా సి.పి.ఎం. డి.వై.ఎఫ్.ఐ. ఈ 7న నెల ఎం.ఆర్.వో. కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఈ సందర్భంగా ఆలేరు మండలాధ్యక్షులు శ్రీ ఎస్.ఎట్టయ్య మాట్లాడుతూ, మూడేళ్ళ క్రితం పట్టాలు పంచి ఇంతవరకు ఇళ్లు నిర్మాణం చేపట్టనందుకు ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఉద్యమం ఇంతటితో ఆపకుండా ఇళ్ళు నిర్మాణం చేపట్టే వరకు కొనసాగించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది పాల్గొన్నారు. తరువాత ఎం.ఆర్.ఓ.కు మెమోరాండం సమర్పించారు.

ఉపాధ్యాయులు సమాజానికి 'గుండె'లాంటివాళ్ళు

అనంతపురం, సెప్టెంబరు 14: మనిషికి గుండె ఎంత ప్రధానమో, సమాజానికి పత్రికావిలేఖర్లు, ఉపాధ్యాయులు అంతే ప్రధానమని విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ చంద్రశేఖర్ పేర్కొన్నారు.

కళ్యాణదుర్గంలో లయన్స్ క్లబ్ ఏర్పాటుచేసిన గురుపూజోత్సవ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ నానాటికీ ఉపాధ్యాయుల ప్రతుకులు దుర్భరమౌతున్నాయనీ, నేడు సమాజంలో ప్రముఖస్థానంలో ప్రతి ఒక్కరూ ఒకప్పుడు ఉపాధ్యాయులవద్ద విద్యనభ్యసించినవారేనని ఆయన తెలిపారు. సమావేశానికి లైన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్రీ పి.నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. సమావేశంలో మండల విద్యాశాఖాధికారి శ్రీ పి.వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ శ్రీ జె.వెంకటరెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎల్.సూర్యనారాయణరావు తదితరులు ప్రసంగించారు. క్లబ్ కార్యదర్శి శ్రీ ఎం.ఆంజనేయులు నివేదికను సమర్పించారు. క్లబ్ రీజనల్ కార్యదర్శి శ్రీ తిప్పేస్వామి ప్రస్తుత సంవత్సరంలో తమ క్లబ్ నిర్వహించే కార్యక్రమాల్నిగూర్చి వివరించారు.

బంద్ ప్రశాంతం

అనంతపురం, సెప్టెంబరు 14: రిజర్వేషన్లకు వ్యతిరేకంగా జరిపిన బంద్ పట్టణంలో ప్రశాంతంగా జరిగింది. ప్రభుత్వకార్యాలయాలు, ప్రైవేటు కార్యాలయాలు, దుకాణాలు, హోటళ్ళు, సినిమాహాళ్ళు మూసివేశారు. బస్సుల రాకపోకలు నిలిచిపోయాయి.

నంద్యాల దళిత క్రైస్తవులను షెడ్యూల్డ్‌కులాల క్రింద పరిగణించాలని కోరుతూ మౌనప్రదర్శన నిర్వహిస్తున్న క్రైస్తవులు.

రోడ్ల అభివృద్ధికి బాండ్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) విజయవాడ, సెప్టెంబరు 14: రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధికి అవసరమైన నిధులసేకరణకు, 'బాండ్లు' విడుదల చేసేందుకు అనుమతించవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరామని రాష్ట్ర ఆర్థిక, రవాణాశాఖలమంత్రి శ్రీ కె.రోశయ్య పేర్కొన్నారు.

ఇక్కడ లారీ యజమానుల, సంఘం కృష్ణాజిల్లా శాఖ ఆధ్వర్యాన గురువారం తనను అభినందించినందుకు సమాధానమిస్తూ దేశంలోని వనరులను ఆయా రాష్ట్రాలు, విడివిడిగా తీసుకుంటే కేంద్ర ఆర్థిక వనరులకు దెబ్బతగులుతుందనే ఉద్దేశంతో కేంద్రం ఆమోదించలేదని, అయితే ఈ విషయమై కేంద్రానికి నచ్చచెప్పడానికి అన్ని విధాలైన ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన వివరించారు.

'రోడ్ బాండ్ల' ద్వారా రు.250 కోట్ల సేకరణ పథకం సిద్ధమై ఉన్నదని ఆయన చెప్పారు. ఆరేళ్లకు పైగా అస్తవ్యస్తంగా తయారైన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కబరచేందుకు ప్రజలు సలహాలు, సహకారం అందించాలని ఆయన కోరారు. ఆడంబరాలు, వ్యర్థఖర్చులు జోలికి తమ ప్రభుత్వం పోబోదని ఆయన స్పష్టం చేశారు.

ఆరేళ్లలో ఒక్క మెగావాట్ విద్యుదుత్పత్తిని కూడా పెంచుకోలేని దిక్కుమాలిన రాష్ట్రం దేశంలో ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని మొన్న ఢిల్లీలో జరిగిన విద్యుత్ మంత్రుల సమావేశంలో ఇతర రాష్ట్రాలతో పోల్చుకు చూసుకుంటే చిన్నతనమనిపించిందని శ్రీ రోశయ్య అన్నారు.

90-91లో విద్యుత్‌కు రు.446 కోట్లు కేటాయించి ఇరిగేషన్‌కు రెండు ప్రాధాన్యతనిచ్చారని ఆయన చెప్పారు. గత రెండేళ్లలో ప్రారంభమై వివిధ దశలలో ఉండిపోయిన ఇండ్లు పూర్తి కావడానికి రు.67 కోట్లు అవసరం వున్నదని ఆయన చెప్పారు. 83లో నబ్సిడీ బియ్యంపై రు.78 కోట్లు ఖర్చు కాగా ఇప్పుడు రు.450 కోట్లకు పెరిగిందని ఇటీవల కేంద్రం పెంచిన బియ్యంధరలతో ఆ భారం మరో రు.112.5 కోట్లకు పెరిగిందని చెబుతూ ఈ పతకంపై ప్రజాభిప్రాయం, విజ్ఞుల సలహాలు కావాలని శ్రీ రోశయ్య కోరారు.

గిరిజన ప్రాంతాలలో ఇచ్చే బియ్యం ధర 83-84లో కిలో రు.1.77 పైసలు వుండగా ఇప్పుడు కేంద్రం ఆ ధరను రు.3.44కు పెంచిందని ఆయన వివరించారు. రోడ్లు అధ్వాన్నంగా ఉన్నందుకు ఒక పొరుడిగా సిగ్గుపడుతున్నానని, ఏటా జరగాల్సిన మామూలు మరమ్మత్తులు కూడా గత ఆరేళ్ళుగా జరుగక పోవడం ప్రస్తుత దుస్థితికి కారణమని శ్రీ రోశయ్య పేర్కొన్నారు. చెక్‌పోస్టులపై త్వరలో సమీక్షించి ఇబ్బందులు తొలగిస్తామని ఆయన చెప్పారు.

ఈ కార్యక్రమంలో శ్రీ రోశయ్యకు సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.వి. సుబ్బారావు స్వాగతం పలికి వినతిపత్రం సమర్పించారు. లోక్‌సభ సభ్యులు శ్రీమతి విద్య, రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ పి.కేశవరావు, శ్రీ ఎ.నారాయణప్రసాద్, శ్రీ జె.రాఘవేంద్రరావు, శ్రీ చెన్నుపాటి శేషగిరిరావు ప్రభృతులు ఈ సమావేశంలో ప్రసంగించారు.

దుర్గసన్నిధిలో 'హనుమంతు'

విజయవాడ, సెప్టెంబర్ 14:(నవవార్త) ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ వి.హనుమంతరావు గురువారం ఉదయం దుర్గగుడికి వెళ్లి దేవిని దర్శించుకొన్నారు. శ్రీ హనుమంతరావు ఉదయం కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌కు రావలసివుండగా రెండు గంటల ఆలస్యంగా 11 గంటలకు రాష్ట్ర అతిథి గృహానికి చేరుకున్నారు. అక్కడ కుటీర పరిశ్రమల మంత్రి శ్రీ మహమ్మద్‌జానీ, సాంకేతిక విద్యాశాఖామంత్రి శ్రీ కటారి రుద్రేశ్వరకుమార్ కాంగ్రెస్ కార్యకర్తలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శ్రీ హనుమంతరావు దుర్గగుడికి వెళ్లారు.

దారిలో గెస్ట్‌హౌస్‌నుండి బందరురోడ్డు ఎక్కుతుండగా రెండువర్గాల కాంగ్రెస్ కార్యకర్తలమధ్య కొంత గొడవ జరిగింది. శ్రీ హనుమంతరావు వారిని సర్దిచెప్పారు.

శ్రీ హనుమంతరావు విజయవాడలో శ్రీ జి.ఎస్.రాజు రచించిన "కాంగ్రెస్ అదర్శాలు రాజకీయ పరిజ్ఞానం" అన్న పుస్తకాన్ని ఆవిష్కరించారు. సిపిఎం క్లబ్‌లోని సిటీస్ కంవెన్షన్‌లో జరిగిన ఒక సమావేశంలో ఆవిష్కరణ జరిగింది. యోగాభ్యాసం ద్వారా 3 లక్షల మందికి కాంగ్రెస్ కార్యకర్తలకు ఉత్తమ క్రమశిక్షణగా బోధించడానికి ఈ పుస్తకాన్ని రచించినట్లు శ్రీ జి.ఎస్.రాజు చెప్పారు. ఈ కార్యక్రమానికి శ్రీయుతులు రుద్రేశ్వర్‌కుమార్, మహమ్మద్‌జానీ, దుగుమోలు వెంకట్రావు, ఎమ్.జి.సత్యకుమార్, శ్రీమతి సత్యకుమారి తదితరులు హాజరయ్యారు.

నిధులులేనప్పుడు వరదనష్టాల చర్చెందుకు!

జగిత్యాల, సెప్టెంబరు 14:(నవవార్త) కరీంనగర్ జిల్లా జగిత్యాల మండలంలో ఇటీవల జరిగిన వరదనష్టాల గూర్చి చర్చించడానికి ప్రత్యేక సమావేశం నిర్వహించే విషయమై ఈ నెల 6న జరిగిన జగిత్యాల మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశంలో గందరగోళం ఏర్పడింది.

వరద నష్టాల మరమ్మత్తులు నిధులు లేనప్పుడు చర్చించి ఏం లాభమని పలువురు సర్పంచులు ప్రశ్నించారు. జగిత్యాల శాసనసభ్యులు శ్రీ టి.కిషన్‌రెడ్డి సమావేశానికి రాకపోకడం చాలా బాధాకరంగా వుందని వారన్నారు. వరదనష్టాలను చర్చించడానికి మరోసారి ప్రత్యేక సమావేశం నిర్వహించాలని సర్పంచులు కోరారు.

కిలోసిన్ కోటా పెంచాలని తిప్పనపేట సర్పంచ్ శ్రీ రాజన్న, కల్లెడ సర్పంచ్ ఉమామహేశ్వరరావు, తాతాపూర్ సర్పంచ్ శ్రీ జీతేందర్‌రావు కోరారు.

సమావేశానికి ఎం.పి.పి అధ్యక్షులు శ్రీ ఎం.ఎల్లారెడ్డి అధ్యక్షత వహించారు. (కం)

సంతాపం

అనంతపురం, సెప్టెంబరు 14: సుప్రసిద్ధ వ్యక్తులు శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు మృతికి, సంస్కృత పండితులు, అధ్యాత్మిక విషయాల్లో వేదావులు డా.శ్రీ మృతికి స్టాన్లీ టౌన్ బ్యాంకు అధ్యక్షులు శ్రీ ఓ.గాతమ్ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

అంతర్జాతీయ అక్షరాస్యతా వారోత్సవాల సందర్భంగా భువనగిరి క్రాస్ సెంట్ ఆధ్వర్యంలో ఆలేరు పట్టణంలో సైకిల్ ర్యాలీని నిర్వహిస్తున్న దృశ్యం.

నిర్మల్‌లో వ్యవసాయశాస్త్రవేత్తల సదస్సు

నిర్మల్, సెప్టెంబరు 14: నిర్మల్‌లో జగిత్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనాకేంద్ర ఆధ్వర్యంలో వ్యవసాయ శాస్త్రవేత్తల సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో 60 మంది వ్యవసాయ శాస్త్రవేత్తలు 30 మంది డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు పాల్గొన్నారు. ఉత్తర తెలంగాణా జిల్లాలైన ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, నల్గొండ, ఖమ్మం, మెదక్ జిల్లాలకు చెందిన రైతులు పాల్గొన్నారు. నిర్మల్ ఆర్.డి.ఓ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ మార్కెట్లో నాణ్యతగల విత్తనాలు రైతులకు లభించడంలేదని, విత్తనాలను బ్లాక్‌లో కొనాల్సిన దౌర్భాగ్యం రైతుకు ఏర్పడిందని, అసలు నకిలీ విత్తనాలు మార్కెట్‌లోకి ఎలా వస్తున్నాయో అర్థంకావడంలేదని వీటిపై అధికారులు నిఘా వుంచాలని ఆయన అన్నారు.

ఈ సదస్సులో ఉత్తర తెలంగాణా జిల్లాల శాస్త్రవేత్తలు ఉన్నతాధికారులు వ్యవసాయరంగంలో వారు ఎదుర్కొంటున్న సమస్యల్ని గురించి చర్చించారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ డైరెక్టర్ శ్రీ వీరారెడ్డి ప్రసంగిస్తూ పరిశోధనాంశాల్ని రైతులకు అందజేయాల్సిన బాధ్యత ఆయా జిల్లా అధికారులపై వుందని సూచించారు.

అసోసియేటెడ్ డైరెక్టర్ పద్మనాభరాజు ఖరీఫ్ పంటలపై ప్రస్తుత వాతావరణ ప్రభావాన్ని గురించి వివరించారు.

పాయింట్ డైరెక్టర్ వి.వి.సుబ్బారావు తన ప్రసంగంలో రైతులు కృత్రిమ ఎరువుల్ని ఉపయోగించడంలో ముందుకు వస్తున్నారని గతంలో ఇంత పెద్ద మొత్తంలో ఉపయోగం జరగలేదని అన్నారు. రాష్ట్రంలో మొత్తం 90 వాటర్ షెడ్ పథకాలున్నాయని అందులో ఆదిలాబాద్ జిల్లాలో 8 ఉన్నాయని ఒక్క దానికి 10 వేలు పరిశోధన కింద ఖర్చు చేయడం జరుగుతుందని ఆయన వివరించారు.

రాయలసీమఉద్యమిస్తే ఆర్డియస్ ఆగుతుందా!

నందికొట్కూరు సెప్టెంబరు 14:(నవవార్త) ఆర్డియస్ రైతాంగం ప్రజానాయకులు రాయలసీమ ప్రాంతులను కించపరుస్తూ వ్యంగ్య ప్రకటనలు చేస్తూ కె.సి. కెనాలు రైతాంగాన్ని అవమానపరుస్తూ వారిని ఉద్రేకపరచడం తగదని రాయలసీమ యూత్ సొసైటీ సభ్యులు రైతు నాయకులు శ్రీ బి.ఎల్.ప్రసాద్‌రెడ్డి, మందడి సుధాకరరెడ్డి, రెడ్డిగారి గోవిందరెడ్డి, బాలిస్వరరెడ్డి హెచ్చరించారు. ఆర్డియస్ తూములను రాయలసీమ యూత్ సర్వీస్ సొసైటి అధ్యక్షులు శ్రీ బైరెడ్డి రాజశేఖరరెడ్డి పగులగొట్టాడని అతనిని రాజద్రోహి అని దూషించడం శోచనీయమని వారు తెలిపారు. కె.సి. కెనాల్‌కు గత ఏడు సంవత్సరాలనుండి నీరు లేక రాజకీయ నాయకుల అండలేక అలమటిస్తున్న సమయంలో రాయలసీమ నవాసి శ్రీ బైరెడ్డి రాజశేఖరరెడ్డి కె.సి.కెనాల్ రైతులకన్నింటిని తుడిచేందుకు జరుగుతున్న అన్యాయాన్ని తెలుపుతూ ముందుకు వస్తున్న ఒక యువనాయకుల సమస్యలు మభ్యపెట్టేందుకు అతనిని అరెస్ట్ చేయమని డిమాండ్ చేయడం రవీంద్రనాథ్‌రెడ్డి వంటి ప్రజానాయకులకు తగదని తెలిపారు. బైరెడ్డి రాజశేఖరరెడ్డి నంద్యాల బహిరంగ సభలో ప్రసంగిస్తూ కె.సి.కెనాల్ రైతులు తమకు రావలసిన న్యాయమైన వాటాకోసం ఉద్యమిస్తున్నారేకాని ఆర్డియస్ నీటిని అక్రమంగా మళ్ళించేందుకుకాదని ఆయన తెలిపారని రైతులు, నాయకులు వివరించారు.

అయితే రవీంద్రనాథ్‌రెడ్డి ప్రజానాయకుడు సమస్యను పరిష్కరించేదిపోయి ఇంకా తీవ్రమౌతం దాల్చే విధంగా వర్యకు ప్రతిచర్య అని మాట్లాడడం సమంజసంకాదని వారు తెలిపారు.

ఉద్యోగస్తులకు ఆర్టీసి సీజన్ పాసులు

ఉద్యోగస్తులకు ఆర్.టి.సి. సీజన్ పాసులు ఇస్తున్నట్లు స్థానిక నందికొట్కూరు డిపో మేనేజర్ టి.వేణుగోపాల్‌రావు తెలిపారు. ఉద్యోగస్తులు సీజన్ పాసు తీసుకొనేందుకు ప్రతినెల 1వ తేదీ నుంచి 5వ తేదీవరకు స్థానిక డిపో మేనేజర్ కార్యాలయంలో దరఖాస్తులు ఇస్తామని ప్రతినెల 20 రోజులకు సరిపోవు చార్జీలను వెల్లించవలసి వుంటుందని ఆయన తెలిపారు. సీజన్‌పాసులు ఉన్నవారు ఎక్స్‌ప్రెస్సులు నాన్‌స్టాపులు అన్ని బస్సులలో ప్రయాణం చేయుటకు అనుమతి ఇస్తామని ఆయన తెలిపారు. (కం)

టీచర్ల వేతనస్కేళ్ళు మంజూరుచేయండి

నందికొట్కూరు సెప్టెంబరు 14: (నవవార్త) సంవత్సరాల వేతన స్కేళ్ళలో గ్రేడ్‌వన్ పండితులకు చాలా అన్యాయం జరిగిందని రాష్ట్ర ఉపాధ్యాయుసంఘం నందికొట్కూరు మండల శాఖ అధ్యక్షులు శ్రీ ఎస్.ఎ.మునాఫ్ ఒక ప్రకటనలో ఆక్షేపించారు. గతంలో ప్రభుత్వం ఉపాధ్యాయులకు కూడా ఎస్.జి.ఒ.లకు ఇచ్చినట్లే 10, 15, 22 సంవత్సరవేతన స్కేళ్ళు మంజూరు చేశారు. ఈ స్కేళ్ళు 1982 మార్చి 12 నుంచి అమలులోకి వస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. అడ్వాన్స్‌మెంట్ పరీక్షలు పాస్ కాని క్యాటగిరికి II క్యాటగిరికి III లకు చెందిన పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు ఐదు సంవత్సరాల గడువు ఇచ్చారు. అయితే గ్రేడ్ I పండితులు కూడా పాస్ కావాలనే షరతు పెట్టారు. అయితే ఈ విషయంలో ఆందోళన పోరాటం ఫలితంగా 15 సంవత్సరాల స్కేలు పొందడానికి పరీక్షలు పాస్ కావాలనే ఆదేశాలు జారీ చేశారు. అయితే ప్రభుత్వం సకాలంలో భాషా పండితులకు అడ్వాన్స్‌మెంట్ పరీక్ష నిర్వహించలేదు. ఎట్టకేలకు ఈ ఏడాది జూన్ 24న పరీక్షలు నిర్వహించడం జరిగింది. అనాటినుండి గ్రేడ్ I పండితులకు 15, 22 సంవత్సరాల స్కేళ్ళు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు.

కోడూరు విద్యార్థుల బస్‌పాస్‌రాయితీని మరోసారిపరిశీలించాలి

రైల్వేకోడూరు, సెప్టెంబరు 14: (నవవార్త) రాష్ట్రరోడ్డు రవాణా సంస్థ వారు విద్యార్థులకు చార్జీలో రాయితీ కల్పించినట్లు అయితేవారు చదివే కళాశాలనుంచి కేవలం 35 వేల మీటర్లు దూరం వుంటేనే ఈ రాయితీ వర్తిస్తుందని ఆర్.టి.సి. అధికారులు తెలిపారు. అయితే కోడూరు విద్యార్థులకు ఈ రాయితీలు అధికం. ఆర్.టి.సి కోర్సు కోడూరులో లేని దాదివల్ల విద్యార్థుల సమీపాన వున్న రాజంపేట కోడూరు మధ్యదూరం 36 కిలోమీటర్లు కాగా, ఆర్టీసి వారు విద్యార్థులకు ఇచ్చిన రాయితీ కేవలం 35 కిలోమీటర్లవరకే, ఒక్క కిలోమీటర్లను స్టేజి మారుతున్నందున, రాజంపేట, కోడూరు మధ్య విద్యార్థులు రాయితీ పాసులను పొందలేకవున్నారు. విధిలేని పరిస్థితిలో రాజంపేట-కోడూరు మధ్య 210 రూపాయలు చెల్లించి సీజన్ పాసుకొనుక్కుంటున్నారు.

ఆర్టీసి అధికారులు తక్షణ చర్యలు తీసుకొని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో వుంచుకొని వారు చదువులకై ప్రయాణించే దూరాన్ని అందుబాటులో ఉండేలా చూడాలని విద్యార్థులు కోరారు. (కం)

అధ్యాత్మికప్రవచనాలకు హాజరుకండి

అనంతపురం, సెప్టెంబరు 14: కర్ణాటక రాష్ట్రం తుంగూరు జిల్లా బైభావురం గ్రామానికి చెందిన చైతన్య స్వామి సెప్టెంబర్ 30వ తేదీ వరకూ రాజ్యలక్ష్మమ్మ ఆశ్రమంలో ఆధ్యాత్మిక ప్రవచనములు చేస్తున్నారనీ, భక్తులు హాజరుకావలసిందిగా ఆశ్రమపాల కవర్గం ఒక ప్రకటనలో కోరింది.

రిజర్వేషన్లపై చర్చావేదిక

వెనుకబడిన తరగతులకు కేంద్ర ప్రభుత్వం కల్పించిన రిజర్వేషన్‌లపై దేశవ్యాప్తంగా ఆందోళన చెలరేగి హింసాయుతమైన మలుపు తిరిగింది. మండల్ కమిషన్ సిఫార్సులపై విద్యావంతులైన యువతరం నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. సమాజంలో వెనుకబడిన తనం అనే అంశంపై సమగ్ర చర్చ జరగవలసిన అవసరత సామాజిక ప్రయోజనం దృష్ట్యా మిక్కుటంగా కనుపిస్తున్నది. మారిన సామాజిక పరిస్థితులలో సాంఘికంగా, విద్యా విషయకంగా వెనుకబడిన తనం అనే అంశానికిగల ప్రాముఖ్యాన్ని వాటి మధ్యగల లేదాను సామాజికులు గాఢంగా చర్చించవలసిన అవసరం తలఎత్తింది. ఈ నేపథ్యంలో "వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు" అనే అంశంపై సకలాంధ్రజనం నుంచి, సకలాంధ్ర పత్రికా పాఠకావళి నుంచి అభిప్రాయాలను ఆహ్వానిస్తున్నాం. మేధావులు, విద్యావంతులు, విద్యార్థులు, ఇతరేతర వర్గాలు, సామాజిక శ్రేయోభిలాషులు ఈ వేదికను సద్వినియోగం చేసుకోగలరని, తమతమ అభిప్రాయాలను సవివరంగా వ్రాసి ఫోటోతోసహా పంపగలరని కోరుతున్నాము.

-సంపాదకుడు

దొంగలమాటవిని శీలాన్ని శంకించినందుకు గృహిణి ఆత్మహత్య

జగిత్యాల, సెప్టెంబర్ 14: ఒక గృహిణి ఇంటికి దొంగతనానికి వచ్చిన ఇద్దరు దొంగలు సొమ్ము దోచుకుపోతూ పట్టుబడిపోయి ఆ గృహిణితో అక్రమసంబంధం వుందని అబద్ధమాడడంతో ఆ గృహిణి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జగిత్యాల డివిజన్‌లో జరిగింది.

పెగడపల్లి మండలం నాయుపూర్ గ్రామంలో ఇటీవల ఇద్దరు అగంతకులు మల్లమ్మ అనే గృహిణి ఇంటిలోకి ప్రవేశించి నగదు దొంగిలించుకుని పారిపోతుండగా గ్రామస్థులు వారిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు. ఆ దొంగలిద్దరూ తాము దొంగలంకాదని, మల్లమ్మతో కొంతకాలంగా అక్రమసంబంధికులమని ఆమె పిలువుమేరకే తాము ఆమె ఇంటికి వచ్చామని అబద్ధమాడారు.

ఈ విషయం మల్లమ్మ తల్లిదండ్రులకు తెలిసి వారుకూడా కూతురు మల్లమ్మ శీలాన్ని శంకించారు.

నిజాన్ని తెలుసుకోక తల్లిదండ్రులు ఇరుగుపొరుగువారు తన శీలాన్ని శంకించారని, తనని తిట్టారని అది భరించలేక మల్లమ్మ పురుగులమందు త్రాగి ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన ఈ నెల 2వ తేదీన జరిగింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కాంట్రాక్టర్ అశ్రద్ధకు ఆగిన పాఠశాల నిర్మాణం

వనపర్తి, సెప్టెంబర్ 14:(నవవార్త) మహబూబ్‌నగర్ జిల్లా మమ్మదుస్వేన్‌పల్లిలో పాఠశాల నిర్మించుటకు ఒక కంట్రాక్టర్‌కు పని అప్పజెప్పి దాదాపు ఐదు సంవత్సరాలు అవుతున్నా నేటికి పని పూర్తికాలేదని సర్పంచ్ తెలిపారు.

కంట్రాక్టర్‌పై చర్యలు తీసుకొని పాఠశాల భవనం పూర్తిచేయుటకు స్థానిక ఎమ్మెల్యే శ్రీ జి.చిన్నారెడ్డి సంబంధిత సూపర్‌వైజర్‌ను ఆదేశించినట్లు సర్పంచ్ తెలిపారు.(కం)

దినఫలం

శనివారం
15-9-1990
గంటల పంచాంగం

శ్రీ ప్రమోదనామ సం. భాద్రపదమాసం, బ. ఏకాదశి: శనివారం.

1990వ సంవత్సరం సెప్టెంబర్ 15, శనివారం, శని: బ. ఏకాదశి: ప. 8-26, పుష్యమి: సా. 7-43, వర్జ్యం: లేదు.

1990వ సంవత్సరం సెప్టెంబర్ 16, ఆదివారం, ఆది: బ. ద్వాదశి: ఉ. 7-22, ఆశ్లేష: సా. 7-30, వర్జ్యం: ప. 8-24 మొదలు 9-59 వరకు.

మేషం : పత్రికారంగాన శ్రమించు వారికి అనుకూలం. దూర ప్రాంతాలకు వెళ్లవలసిన అగత్యమున్నది. రాజకీయంగా ఏ మాత్రం మేలుగాదు. ప్రసిద్ధుల సహాయమున్నది. గ్రహించాలి.

వృషభం : శుభ సమయం. ఆదాయమున్నది. నూతన మిత్రులు చేరుతారు. వ్యవహారరీత్యా సర్వానుకూలం. వ్యాపారాన చెప్పదగిన అనుకూల మార్పు రాగలదు.

మిథునం : సభా మర్యాదయున్నది. పాత్రికేయుల సహాయమున్నది. రాజకీయవాదులకు అనుకూలం. కృషిలోపం ఉండరాదు.

కర్కాటకం : సభా మర్యాదయున్నది. ఆరోగ్యమందు పెంపు. ఆదాయం లేకపోలేదు. అప్పులుంటే వసూలు కాగలవు. స్థితియందు పెంపు. సుఖశాంతులు.

సింహం : ధనలోపం లేదు. ఖర్చులకు తగినంత అయినా అందకపోదు. ఉత్తరాలమూలంగా పలు విషయాలు గ్రహింపవున్నారు.

కన్య : ఆదాయమున్నది. అనుకూల మిత్రులు చేరుతారు. 'కోర్టు' వ్యవహారాలు వాయిదా పడవచ్చు, గ్రహించాలి. శ్రమిస్తే మేలున్నది.

తుల : సర్వ విధాలా మేలైన దినం. ఏమయినా కనిపించని శత్రువర్గమున్నది, జాగ్రత్త పడాలి, వయసుమీరిన వారు జాగ్రతపడాలి.

వృశ్చికం : సుకరమైన దినం. మీ మాట నలుగురిలో నెగ్గితీరుతుంది. ప్రజారంగాన ప్రసిద్ధియున్నది. అధిక వ్యయం కూడా లేకపోలేదు.

ధనుస్సు : గత కొన్ని రోజుల కన్నా మేలైన దినం. మీ ఆలోచన ప్రకారమే కార్యసాధనయున్నది. ఆరోగ్యవృద్ధి, యత్నకార్యానుకూలం.

మకరం : నూతన మిత్రులు చేరుతారు. అధికంగా వ్యయం చేయవలసిన పరిస్థితులుంటాయి. రాజకీయంగా అనుకూలమని గ్రహించాలి. సభా మర్యాదయున్నది.

కుంభం : స్థితియందు పెంపు చెప్పవచ్చు. రాజకీయవాదులకు మేలుగాదు. ఉద్యోగయత్నాలు సానుకూలమవుతాయి. ప్రజారంగాన మేలే.

మీనం : దూర ప్రాంతాలకు వెళ్లవలసిన అగత్యం ఉంటుంది, కొంత తటపటాయిస్తే మేలు. ప్రజారంగాన ప్రసిద్ధి చేకూరుట లాభప్రదమే. రాజకీయరంగాన మేలుగాదు.

-విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి

సరస్వతీకాల్వ మరమ్మత్తులకు నిధులువిడుదల

నిర్మల్, సెప్టెంబరు 14: ఇటీవల కురిసిన భారీవర్షాలకు నిర్మల్ నియోజకవర్గంలోని లక్షణచాందా మండలంలో నుండి ప్రవహిస్తున్న సరస్వతి ప్రధానకాల్వకు గండి పడి చేయి ఎకరాల పంట నష్టపోయిన విషయం తెలిసిందే. దీని మరమ్మత్తులగురించి టి.ఆర్. 27 క్రింద నాలుగులక్షల రూపాయలు అందనా నిధులు ఇప్పించటం జరిగినదని త్వరలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు అధికారులు పనులు ప్రారంభించి పూర్తి చేయగలరని అన్ని గ్రామాలకు నీటి సరఫరా జరిగేట్లు చూస్తారని నిర్మల్ ఎం.ఎల్.ఎ. విలేఖర్ల సమావేశంలో తెలిపారు.

రిజర్వేషన్లఅమలుకు డిమాండ్

అనంతపురం, సెప్టెంబరు 14: కేంద్రప్రభుత్వం ప్రకటించిన మండల్ కమిషన్ అమలు ఒక బూటకమనీ, ఇది దళిత జాతుల ఓట్లు కొల్లగొట్టడానికి వస్తు మరియు ఎలతమనీ దళిత జాతుల జిల్లా సంఘం అధ్యక్షులు శ్రీ ఎ.నుళ్ళాయప్ప ఒక ప్రకటనలో తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చి నాలుగు దశాబ్దాలు గడిచిపోయినా ఈ నాటికీ సక్రమంగా రిజర్వేషన్లు అమలుచేయడం లేదని ఆయన విమర్శించారు. ప్రధాని శ్రీ సింగ్ బిసిల ఆర్వేషన్లు ఖచ్చితంగా అమలు చేస్తానని వాగ్దానం హాస్యాస్పదమని ఆయన పేర్కొన్నారు. దాంధ్యతేజ దిగువన ఉన్నవారికే రిజర్వేషన్లు కల్పిస్తే వారు అభివృద్ధి చెందుతారనే ప్రకటన బూటకమని ఆయన తెలిపారు. ఉన్న రిజర్వేషన్లు సక్రమంగా అమలుచేయవలసిందిగా ఆయన డిమాండ్ చేశారు.

జంటనగరాలలో సినిమాలు

తెలుగు

బొబ్బిలిరాజా	-	సుదర్శన్70,రాజేశ్వర్, వెంకటేశ,మీరాడీలక్స్,లక్ష్మీకళ, మేనక,రాఘవేంద్ర,సత్యం, కోణార్క,శ్రీదేవి,నవరంగ్, శ్రీనివాస(ఉప్పల్),మిలన్, శ్రీనివాస(రామచంద్రాపురం)
ఇరుగిల్లుపొరుగిల్లు	-	సుదర్శన్35, ప్రశాంత్,మీరా,శోభన, సురేష్,ప్రాణకామాయి,రాజధాని, జ్యోతి(రామచంద్రాపురం)
సాహసఘట్టం	-	తారకరామ, అమరావతి,మనోహర్,గంగ, శ్రీరమణ,శిష్యుపాల్
కొండవీటిపులి	-	సప్తగిరి, అజంతా,రామచంద్ర, శ్రీకృష్ణచిత్రమందిర్(ఉప్పల్)
ఇద్దరూఇద్దరే	-	ఓడియన్,అంజలి
మామా శ్రీ	-	శ్రీనివాస,సుష్మ
నాయకురాలు	-	పల్లవిడీలక్స్
బుజ్జిగాడిబాబాయి	-	సుభాష్
నేటిదార్శనం	-	దీపక్,రాధిక
మగాడు	-	సంధ్య70,షాడియేటర్
కొదమసింహం	-	దేవి70
అంజలి	-	సంధ్య35
కర్తవ్యం	-	శాంతి,అరాధన, అంబా,శ్యామ్
ముద్దులమేనల్లుడు	-	స్వామి
20వ శతాబ్దం	-	శ్రీ ఆజీజ్
పున్నమినాగు	-	వెంకట్రాధ్రి
మనసుమమత	-	రామ

హిందీ

జూన్‌లడాదేంగే	-	రామకృష్ణ70, సుధాలక్ష్మి,రామా
కర్మామా	-	పరమేశ్వరి
పాపకేకమాయి	-	అల్కా
దూల్‌కాజర్జ్	-	జ

జాఫ్నాలో భయం, భయం

జాఫ్నా, సెప్టెంబర్ 14: రెండు హెలికాప్టరు "గన్‌షిప్స్" నగరంపై తిరగడంతో ప్రజలు భయభ్రాంతులై తోటివారిని హెచ్చరించారు. కొద్ది నిముషాలలో శక్తివంతమైన మరుతుపాకులు గగనంనుంచి గుండ్ల వర్షం కురిపించాయి. భవనాల గోడలు బీటలు వారాయి. కిటికీల అద్దాలు ముక్కచెక్కలయాయి. ఇండ్ల పైకప్పులు ఎగిరిపోయాయి.

ఆ పిదప ఇక బాంబర్లు రంగంలో దిగాయి. పది విమానాల నుంచి బాంబులు ప్రయోగించబడ్డాయి. ఇది వరకే శిథిలమైన ఇండ్లు ఇప్పుడు నామరూపాలులేకుండా నుగ్గునుగ్గు అయిపోయాయి. అయితే ఇంత దాడి జరిగినా ప్రాణనష్టాలు అంతగాలేవు.

"మేము ఎలుకలం. తుర్రున పారిపోతాం. కనుక మమ్మల్ని చంపలేరు" అన్నాడు వార్తా పత్రికలమ్మే సదాశివన్ కృష్ణమూర్తి అనే 60 ఏండ్ల వృద్ధుడు.

అతని ఇల్లు ఒక కందకం వంటిది. నేలలోకి లోతుగా త్రవ్వుకున్నాడు. పైకప్పులేదు. అతని భార్య, కుమార్తెలు వంట వార్పు, అంట్లు తోమడం అంతా ఆకందకంలోనే! బాంబులు ప్రక్కగా పడుతున్నా వారు చలించరు.

ఇంతకూ జాఫ్నా గెరిల్లాల అధీనంలో వున్నది. జనాభా 60 వేలు. ఇంచుమించు రోజూ బాంబుదాడులు సాగుతున్నాయి.

1200 పడకలుగల జాఫ్నా ఆసుపత్రి దాదాపు ఖాళీగా వున్నది. ఆవరణలో పశువులు గడ్డి మేస్తూ వుంటాయి. ప్రవేశం నిండా తూటాలు చేసిన గోతులే.

నగరానికి 39 లక్షల డాలర్ల మేరకు నష్టం కలిగిందని నగరపాలక సభ్యుడు సౌన్దర్యా బాలసింగం అంచనా. పరిస్థితి అధ్వాన్నంగా వుందన్నారు.

నగరవీధుల్లో గెరిల్లాలు రైఫిళ్లతో తిరుగుతున్నారు. స్వతంత్ర తమిళనాడుకై దేండ్లుగా సాగుతున్న ఈ పోరాటం తీరుకు విసిగిపోయిన జనం గెరిల్లాలకు సహకారంగా మారుతున్నారు. నగరం చుట్టూ వెళ్లే పోరులపై గెరిల్లా దళం దాడి విధించడం, నగలు రూపంలో డబ్బులు వసూలుచేయడం జరుగుతుంది. విదేశాలలోని బంధువుల నుంచి డబ్బు తెప్పించుకునేవారుకూడా ఈ నగరం వెళ్లించుకోవలసిందే. ఇంచుమించు ప్రతికుటుంబం. ఈ వేధింపుకు గురవుతున్నది.

[illegible] జాఫ్నాకోటను స్వాధీనం చేసుకో[illegible] శ్రీలంక సైనికులు హెలికాప్టరు ఓడలు, లోకల్లు రక్షణవలయం [illegible] గురువారం అక్కడకు చేరుకున్నారు.

ప్రభుత్వదళాలు ఉదయం 7.30 గంటకు జాఫ్నా కోటలోకి ప్రవేశించడానికి ప్రయత్నించినట్లు అధికారులు తెలిపారు. సింహళ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతున్న తమిళ గెరిల్లాలు తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తూ జూన్ 11న జాఫ్నా కోటను ముట్టడించారు. అప్పటి నుంచి ఆ కోటలో 200 మంది సైనికులు చిక్కుకుపోయారు.

జాఫ్నాకోట విషయమై గెరిల్లాలు నుంచిగాని, అనధికారికంగాగాని ఎటువంటి సమాచారం అందలేదు. అయితే నక్షత్రం ఆకారంలో ఉన్న శత్రుకోటలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించే సందర్భంలో ఒక సైనికుడు మరణించినట్లు మరో ఇద్దరు గాయపడినట్లు అధికారులు తెలిపారు. కోట చుట్టూ తమిళ గెరిల్లాలు ఏర్పరచుకొన్న రక్షణ స్థావరాలను సైనికులు కూల్చివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. అక్కడ గెరిల్లాలు ఏర్పరచుకున్న నివాసాలు మాత్రం ఉన్నాయి. కాని అవి ఖాళీగా ఉన్నట్లు వారు చెప్పారు.

సహాయం నిలిపివేతపై ఇరాక్ విచారణ

బాగ్దాద్, సెప్టెంబర్ 14: ఆహార, వైద్య సరుపాయాలు, పిల్లలకు పాలు వంటి నిత్యావసర వస్తువులతోసహా ఇరాక్‌కు అందించే అన్ని సరఫరాలను నిలిపివేయాలన్న అంశంపై బహిరంగ విచారణ జరిపించాలని ఇరాక్ నిర్ణయించింది. ఈమేరకు ఇరాక్ బార్ అసోసియేషన్ చైర్మన్ శ్రీ హామిద్ బల్‌రవి ఒక ప్రకటన చేస్తూ జోర్డాన్, యెమన్, లిబియా, ట్యునీషియా, అల్జీరియా, మౌరిటానియా, పాలస్తీనా దేశాలకు చెందిన న్యాయవాద, మానవహక్కుల సంఘాలు ఈ విచారణలో పాల్గొంటాయని చెప్పారు.

తూర్పుజర్మనీ నుండి సోవియట్ సేనల ఉపసంహరణకు రాజీ

మాస్కో, సెప్టెంబరు 14: తూర్పు జర్మనీలోవున్న సోవియట్ సైన్యాల ఉపసంహరణ విషయంలో రెండు దేశాల మధ్య రాజీకుదిరింది. సైనికదళాల ఉపసంహరణకు ఈ తూర్పు జర్మనీ ధనాన్ని చెల్లించవలసి వుంటుందని సోవియట్ విదేశాంగ మంత్రి ఎడ్వర్డ్ షెవర్డ్‌నాడ్జె చెప్పారు. అయితే ఈ ఒప్పందం ఎలా కుదిరింది, ఎంత మొత్తాన్ని పశ్చిమ జర్మనీ, మాస్కోకు చెల్లాయించేందుకు అంగీకరించింది అనే విషయాలను వివరించడానికి ఆయన అంగీకరించలేదు. అయితే ఈ ఒప్పందం "మాకు మా భాగస్వాములకు సంతృప్తికరంగా ఉంటుంది" అని మాత్రం ఆయన అన్నారు.

ఇదిలా ఉండగా 370,000 మంది మాస్కో సైనిక సిబ్బంది ఉపసంహరణకు అయ్యే ఖర్చుకు పశ్చిమ జర్మనీ 12 బిలియన్ డచ్‌మార్క్‌లను ఇస్తుందని అక్కడి ఒబెర్‌విజన్ పేర్కొంది.

[illegible]!

'బారోప్రోటో' అనేది బ్రెజిల్‌లో అతి పురాతనమయిన నగరం! 16వ శతాబ్దం ఆరంభంనుంచి 1822 వరకు బ్రెజిల్‌ను పరిపాలించిన పోర్చుగీసులు దీనిని నిర్మించారు.

ఇక్కడ 38 చర్చిలు వున్నాయి. యివన్నీ కూడా అప్పటివే! ఇప్పుడీ నగరం శిథిలమయి పోతోంది. చర్చి భవనాలు బీటలువారి పోతున్నాయి. ఇక్కడ నిర్మించిన పైకప్పులు పగిలిపోయాయి. వర్షపునీరు లోపలికి ప్రవేశించి విలువయిన వర్ణచిత్రాలు, దారు శిల్పాలు పాడైనమయిపోతున్నాయి. నగరంలో ట్రాఫిక్ పెరిగిపోయి ప్రాచీనమయిన రాతి రహదారులు గోతులు పడిపోతున్నాయి.

"మా ఫ్రెంచ్‌నగరం ఆత్మ వినాశనానికి దారితీస్తోంది" అని రెవరెండ్ జోస్ పెలిషియానో సిమోన్ అనే క్రయిస్తవ మతాధికారి వ్యాఖ్యానించారు.

ప్రభుత్వం నిర్లక్ష్యంవల్ల దారుణమయిన నష్టం జరుగుతోందని పై కవ్వల్లో నుంచి వర్షం పడే గోడలు, దారు శిల్పాలు, అమూల్యమయిన వర్ణచిత్రాలు దెబ్బతినిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

నగరంలోని నేంద్ర ప్రాంతాలలోవున్న 13 పెద్ద చర్చిలలో ఎనిమిదింటిని పూర్తిగానో పాక్షికంగానో మూసివేశారు. "బారోప్రెటో" అంటే పోర్చుగీసు భాషలో నల్లబంగారం అని అర్థం!

ఈ నగరానికి దగ్గరలో బంగారపు నిక్షేపాలు పుష్కలంగా వుండేవట. 18వ శతాబ్దంలో దక్షిణ అమెరికాలో అతి సంపన్నమయిన నగరాలలో ఇదీ ఒకటి!

రియోడి-జనీరోకి 375 కిలోమీటర్ల దూరంలో కొండలలో వున్న ఈ నగరంలో 1770 లలో నిర్మించిన రంగస్థలం - ఓపెరాహౌస్ - బాటిన్ అమెరికాలోనే అతి పురాతనమయిన కట్టడం!

బంగారం వున్నమా అని ఇక్కడ కళలూ, సంస్కృతి బాగా వృద్ధి నొందాయి. ఇక్కడి వారు రాజకీయాలలో కూడా చురుకుగా పాల్గొనే వారు. కోయాక్విమ్ జోసే -డా-సిల్వా-క్సవియర్ 18వ శతాబ్దం చివరలో పోర్చుగీసులపై తిరుగుబాటు నాయకత్వం వహించాడు. అతడు ఈ నగరవాసే! తిరుగుబాటు విఫలమయిన కారణంగా కోయాక్విమ్‌ని 1792లో ఉరి తీశారు! బ్రెజిల్ ప్రజలు అతడిని "జార్జి వాషింగ్‌టన్ ఆఫ్ బ్రెజిల్"గా యిప్పటికీ చెప్పుకుంటూ వుంటారు!

అమెరికన్ బాలుర చిట్కా!

అమెరికాలో బాలురు తమ శరీర దారుఢ్యాన్ని, కండలను పెంచుకోడానికి, క్రీడలలో ఎక్కువ ప్రావీణ్యాన్ని చూపించడానికి "స్టెరాయిడ్స్"ను అడ్డమైనవి వాడుతున్నారట! దీనివల్ల కలిగే భౌతిక, మానసిక సంబంధమైన పరిణామాల గురించి వాళ్లు పట్టించుకోవడంలేదని ఆరోగ్యశాఖ అధికారులు ఆందోళన చెందుతున్నారు.

"ఎనబోలిక్ స్టెరాయిడ్స్"ని వైద్యం కోసం తప్ప మామూలు సందర్భాలలో వాడడం నిషిద్ధం అయినప్పటికీ వాటిని వాడే పిల్లల సంఖ్య రానురాను పెరుగుతోందట! ఏడవ గ్రేడు-12వ గ్రేడు మధ్యతరగతుల్లో వుంటున్న విద్యార్థులలో 2,62,000 మంది బాలురు స్టెరాయిడ్‌లను వాడారని, లేదా వాడుతున్నారని వెల్లడయింది.

తాము 16వ యేట స్టెరాయిడ్లు వాడకాన్ని ప్రారంభించామని కొందరు చెప్పగా, 17 వ యేట ప్రారంభించామని మరికొందరు చెబుతున్నారు. స్టెరాయిడ్‌లను వాడి శరీర దారుఢ్యాన్ని పెంపొందించు కోవడంలో పోటీ - అంటే సెక్స్ పరమయిన ఉద్దేశం వున్నదా! అన్న అనుమానం కలుగకమానదు!

విశ్వదర్శనం

హెల్సింకీ ఆకర్షణ !

సోవియట్ పర్యాటకులకు, మాస్కోలోని విదేశీయులకు హెల్సింకీ నగరం స్వర్గధామం వంటిది!

రష్యాలో దొరకని ఏ వస్తువయినా - డబ్బాలలో నిల్వచేసిన టొమాటోల దగ్గర నుంచి బూతు చిత్రాల వీడియో కేసెట్లవరకు - ఇక్కడ అవలీలగా దొరుకుతాయి.

మాస్కోలోని ఆంగ్లో-అమెరికన్ పాఠశాలలోని పిల్లల్ని ఫిన్‌లాండ్ రాజధాని పేరు ఏమిటి అని ప్రశ్నించారనుకోండి- వెంటనే "స్టాక్‌మాన్స్" అనే జవాబు టక్కున వస్తుంది. హెల్సింకీలోని అతి పెద్ద డిపార్ట్‌మెంటల్ స్టోర్ పేరు "స్టాక్‌మాన్స్"! అమెరికా అధ్యక్షుడు జార్జి బుష్, సోవియట్ అధ్యక్షుడు మిఖాయిల్ గోర్బచేవ్‌ల అధినాయక సభ (ఆదివారంనాడు జరిగింది) సందర్భంగా హెల్సింకీ వచ్చిన వేలాది విదేశీ దౌత్యవేత్తలు, జర్నలిస్టులు, వ్యాపారవేత్తలు, విద్యార్థుల సౌకర్యార్థం ఆదివారంనాడు కూడా అన్ని దుకాణాలను తెరిచే వుంచారు. మాస్కోలో పని చేస్తూ, అక్కడే వుంటున్న ఇతర దేశాల వారికై హెల్సింకీలో షాపింగ్ అంటే చాలు సంబరపడిపోతారు! ఆనువత్రులూ, ఆంగ్ల చిత్రాలను ప్రదర్శించే మూవీ థియేటర్లు, దంత వైద్య నిపుణులు, మాక్‌డొనాల్డ్ వంటి కళాశాల - యివన్నీ కూడా ఈ పర్యాటకులకు ప్రత్యేక దర్శనీయ స్థలాలే అవుతున్నాయి.

మాస్కోలోని ఒక ప్రముఖుడు తన పెంపుడు పిల్లిని వైద్య పరీక్ష నిమిత్తం హెల్సింకీ పంపించాలనుకుంటున్నారట! హెల్సింకీ వచ్చే మాస్కోవాసుల కోసం ఫిన్లాండ్ విమాన సంస్థ రానుపోను 50 శాతం ధరకే టిక్కెట్లు జారీ చేస్తోంది. ఈ టిక్కెట్లు మూడు రోజులవరకు చెల్లుతుంది.

ఈ మూడు రోజులలోను పర్యాటకులు తమకు కావలసిన సరుకులన్నింటిని స్టాక్‌మన్స్ స్టోర్స్‌లో కొనుగోలుచేసి పెడతారు. ఆ తర్వాత ప్రతి గురువారం హెల్సింకీనుంచి మాస్కోకి వెళ్లే సరకుల రైలులో ఈ సరుకులన్నీ రవాణా అవుతారు. మాస్కోవాసులు ప్రత్యేక దుస్తులకోసం వస్తారట! ఒకసారి ఒక పెద్ద మనిషి "స్టాక్‌మన్స్" దుకాణానికి వచ్చి "మా ఆవిడకు బ్రా కావాలని" అడిగాడు! మీ ఆవిడ ఎక్కడ! అని ప్రశ్నిస్తే "ఆమె మాస్కోలో వుంది!" అయన జవాబిచ్చారు.

దుకాణంలోని వున్న సేల్స్‌గర్ల్స్‌లో ఒకరిని చూసి "ఈమె సైజు బ్రా మా ఆవిడకు సరిపోతుంది!" అని ఆయన చెప్పారట!

ఇక రష్యన్లయితే మాస్కోలోని తమ విదేశీ మిత్రులను హెల్సింకీ వెళ్లినప్పుడు విదేశీ వస్తువులు ఏమి దొరికేనా ఆశరుకు పాదరక్షలయినా సరే తెచ్చిపెట్టమని బ్రతిమాలాడుతారట! ఇటీవల హెల్సింకీని సందర్శించిన సోవియట్ క్రీడా బృందం తమ దగ్గరలో విదేశీమారక ద్రవ్యంలో ఖర్చులకుపోగా కొంత మిగుల్చుకుని రేడియో - టేప్ రికార్డర్లు, దుస్తులు కొనుగోలు చేసింది.

ఇరాక్ విశ్వప్రయత్నం!!

ఇరాక్‌పై ఐక్యరాజ్య సమితి విధించిన ఆంక్షలను గల్ఫ్ ప్రాంతంలోని అమెరికన్ నౌకా దళం తు.చ. తప్పకుండా ఆచరణలో పెడుతోంది. ఫలితంగా ఇరాక్ ఆర్థిక వ్యవస్థలు తూట్లుపడుతున్నాయి. అయితే పాశ్చాత్య పరిశీలకులు అంటున్న దేమిటంటే - ఈ ఆంక్షల పూర్తి ఫలితం సిద్ధించడానికి కనీసం ఒక సంవత్సర కాలమయినా పడుతుందని!

ఇరాక్ అధ్యక్షుడు సద్దామ్ హుస్సేన్ ప్రత్యామ్నాయ మార్గాలను వెతకడానికి 12 నెలల కాలం చాలు! యిప్పటికే పరికరాల ఈ ఆంక్షలను, ప్రపంచదేశాల ఐక్యతను దెబ్బతీయగలమా అని సద్దామ్ ఎదురెగకుండా ఆలోచిస్తున్నారట! ఏమయినా ఆంక్షల ప్రభావం కనబడుతోంది.

కొన్ని ముఖ్యమయిన ఆహార సదార్థాల విషయంలో ఇరాక్ ప్రభుత్వం రేషనింగ్‌ను ప్రవేశపెట్టింది. కొన్ని రకాల వస్తువులు నిండుకున్నాయి. రొట్టె లకోసం జనం క్యూలలో నిలబడడం ప్రారంభించారు. ఒక్కోసారి నాలుగేసి గంటలు నిల్చుంటే గాని రొట్టె దొరకడంలేదు.

ఈ ఆంక్షలు ఇరాకీ పిల్లల పాలిట మృత్యు దేవతలని సద్దామ్ హుస్సేన్ వ్యాఖ్యానించారు.

"పాలు కూడా సరఫరా చేయకూడదు అంటూ అనాలోచితంగా తీసుకున్న నిర్ణయంవల్ల పిల్లలు చనిపోగల పరిస్థితి చరిత్రలో యింతకు ముందెన్నడయినా సంభవించిందా?" అని ఆయన ప్రశ్నించారు.

దేశంలో వున్న ఆహార ధాన్యాల నిల్వల దృష్ట్యాను, ఈ ఏడాది వంటలు పుష్కలంగా పండిన దృష్ట్యాను, బయటివారి సాయం లేకుండానే వాలాకాలం పాటు ఇరాక్ మనగలదని పాశ్చాత్య దౌత్యవేత్తలు చెబుతున్నారు.

ఇరాకీయులు కష్టాలకు ఓర్చుకుని బ్రతకనేర్చినవారని ఒక పాశ్చాత్య సీనియర్ దౌత్యవేత్త తెలిపారు. ఇరాన్‌తో యుద్ధం జరిగిన ఎనిమిది సంవత్సరాల కాలంలో వారు గడిపిన జీవనం ఇందుకు నిదర్శనమని ఆయన అంటున్నారు.

కనీసం మూడు నెలలకు సరిపడే ఆహార సదార్థాలు ప్రస్తుతం ఇరాక్‌లో వున్నాయని దౌత్యవేత్తలు చెబుతున్నారు.

ఆంక్షల ప్రభావం ప్రస్తుతం అత్యంత ఉన్నతమయిన సాంకేతిక నైపుణ్యం వున్న పరిశ్రమలమీద, ఇతర రంగాలమీద పడుతోందని అంటున్నారు.

విదేశీ సాంకేతిక నిపుణుల్లో కొంతమంది ఇతర దేశాలకు పారిపోయారు. మరి కొందరు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. దిగుమతులు, విడిభాగాల సరఫరా నిలిచిపోయాయి. విద్యుదుత్పాదనలో సాంకేతికమయిన లోపాలవల్ల కొన్ని ప్రాంతాలలో విద్యుత్‌కోత జరుగుతోంది. ఇంధనాన్ని పొదుపు చేయవలసిందిగా ప్రభుత్వం ప్రజలను పదే పదే విజ్ఞప్తి చేస్తోంది. యిప్పుడు సమితి ఆంక్షలను పాటిస్తున్న కొన్ని షేద, దుర్బల దేశాలు నెమ్మది, నెమ్మదిగా జారిపోయి ఇరాక్‌కు సాయం చేయవచ్చునని అనుకుంటున్నారు. ఈ దేశాలకు సద్దాము ఎన్నో లాభసాటి అయిన వాగ్దానాలను చేస్తున్నారట! ప్రలోభాలు పెడుతున్నారట!

ఆంక్షల ఫలితంగా ఇరాక్ ప్రజలు సద్దామ్‌మీద తిరుగబడే అవకాశం కొంచెం కూడా లేదని దౌత్యవేత్తలు అంటున్నారు. ఇరాక్‌లో ప్రతిపక్షం అనేదే లేనప్పుడు తిరుగుబాటు ఎలా వస్తుంది? అని వీరు ప్రయత్నిస్తున్నారు.

అగ్రరాజ్యాలను ధిక్కరించిన అరబ్ జనసేతగా సద్దామ్‌ను అభివర్ణిస్తూ - ఇరాక్ సమాచార సంస్థలు పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నాయి. నిత్యావసర వస్తువులు ఉత్పత్తిని అధికం చేసే మార్గాలను అన్వేషించడంకోసం ఇరాక్ మంత్రిత్వ శాఖలు రేయింబవళ్లు పని చేస్తున్నాయి. పండ్లు, కూరగాయలు ఎక్కువ తినవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తులు జరుగుతున్నాయి. పెరటిపొలాల్లో కూరగాయలను విస్తారంగా పండించవలసిందిగా సూచనలు జరుగుతున్నాయి!

కొయ్యబొమ్మనుతెచ్చి కొట్టిన పలుకునా!

న్యూపోర్ట్ (రోడ్ ఐలెండ్), సెప్టెంబరు 14: అయిదేళ్ళబట్టి తన కుతురూ, మనుమరాళ్ళూ, ఎక్కడ వున్నదీ చెప్పటానికి నిరాకరించినందుకు, బాలల అజమాయిషీ తగాదా కేసులో, ఒక 77 ఏళ్ళ ముదుసలి ముత్తవ తల్లి నిన్న జైలుకు వెళ్లింది.

అయిదు నిమిషాల సేపు సుపీరియర్ కోర్టు జడ్జి, మార్క్ ఏ పైఫర్ జరిపిన విచారణలో ఆ పిల్లల అమ్మమ్మ సూరిపీజియన్ ఏమీ మాట్లాడకుండా నోటికి తాళం వేసుకునట్లు మౌనం దాల్చింది.

లోగడ ఆ జడ్జి ఎదుట జరిగిన విచారణలలో ఆమె అచేతిగా వెడవి కదలకుండా గట్టి మౌనముద్ర వహించడమో, లేక ఆ ముగ్గురూ (అంటే తన కూతురూ, ఇద్దరు మనుమరాళ్ళూ) ఎక్కడ వున్నారో తాడ తనకేమీ తెలియదని చెప్పటమో జరిగి, జడ్జికి అమితమైన కోపం వచ్చి 'ఏ, అబద్ధాలాడుతున్నావు' అని ముసలమ్మని చీదరించుకోవటం జరిగింది.

నిన్న మధ్యాహ్నం ఆమెను క్రాన్‌స్టన్‌లోని వయోజనుల సంస్కరణ సంస్థకు తీసుకొని వెళ్ళందుకు భద్రతా అధికార్లు తగిన ప్రక్రియ అంతా జరిపారు అని జైలు ప్రతినిధి తోసోడీనిటో తెల్పారు.

తన కుమార్తె ఎలెన్‌యేట్స్, ఆమె పిల్లలు ఎక్కడ వున్నారో వెల్లడించేందుకు నిన్నటి దాకా, ఆ ముదుసలికి గడువు ఇచ్చిన జడ్జి పైఫర్, ఆమెనోరు విప్పి పలికేదాకా జైలులో నిర్బంధించబడాలి, అని ఉత్తర్వు చేశారు.

ఆ మనుమరాళ్ళ తండ్రి రస్సెల్ యేట్స్ తరపు న్యాయవాది శ్రీ నీల్ పెల్టిన్ ఆ ముదుసలి పీజియన్ తనకేమీ తెలియదనటం ఏ మాత్రం నమ్మతగినది కాదని వృత్తం చేశారు. ఇవాళ జరిగింది ఒక గంటలో ఎలెన్‌కు తెలియగలదు. ఆమె కూడా ఎంత నిర్దయురాలు అంటే పిల్లలను అప్పగించే కన్నా తన తల్లిజైలులో గడపటానికే ఇష్టపడుతుంది అని నీల్ పెల్టిన్ అన్నారు.

ఎడారి రాజుల పాలనకు స్వస్తి?

నికోసియా, సెప్టెంబరు 14: కువైట్. రాజకుటుంబాన్ని అధికారం నుంచి అవమానకరంగా తొలగించడంతో ఈ ఎడారి రాజ్యాల పాలకులు ఇంకెంత కాలం అధికారంలో వుంటారన్న ప్రశ్నలు వుదయిస్తున్నాయి. ఐదువారాల క్రితం ఇరాక్ కువైట్‌ను వశపరచుకోవడం కువైట్ ఎమీర్ బలహీనతకు నిదర్శనం. ఇంకా ఆప్రాంతంలో ఐదువందల తన రాజకుటుంబాలు పెత్తనం చెలాయిస్తున్నాయి. రాజకీయమార్పిడి సవనాలు బలంగా వీస్తున్నాయని, ఇరాక్ సైనికచర్య ఇక పాతకాలపు వ్యవస్థ అంతం కావడానికి సూచనగా చెప్పవచ్చని పరిశీలకులంటున్నారు.

సవూదీ తదితర దేశాల రాజులు సహాయం అర్థించారంటే వారి బలహీనతలు భయాలు ఏమిటో విశదమవుతున్నాయి. ఇరాక్ దాడి అరబ్ రాజ్యాల మధ్య రేగిన విభేదాలను సూచిస్తున్నాయి. ఆ రాజ్యాలు ఇరాక్ అనుకూల, సవూదీ అనుకూల వర్గాలుగా విడిపోయాయి. బహ్రీన్, ఖ్వాటర్, యు.ఎ.ఇ. సవూదీ దేశాలు గత్యంతరంలేక కువైట్‌కు మద్దతుగా నిలిచాయి.

పాశ్చాత్యవిధానాలు రాజకీయ విలువలు, ప్రజాస్వామ్యంపట్ల కొన్ని అరబ్ రాజ్యాలలో విశ్వాసం ప్రబలుతోంది. గల్ఫ్‌లో ఇక ప్రజాస్వామ్య మార్పులు వస్తాయని ప్రజలు భావిస్తున్నారని, చాలా ప్రభుత్వాలు ఆ దిశగా ముందుకు సాగుతున్నాయని ఎక్సిటర్ యూనివర్సిటీ గల్ఫ్ విభాగం డైరెక్టర్ శ్రీ బ్రెయిన్ ఫ్రీధామ్ సూచించారు. సద్దాం చర్యలు చుమురు సంపదపై పెత్తనం చెలాయించే అరబ్ రాజ్యాలు ఆ సంపద కొరవడిన రాజ్యాల మధ్య ఏర్పడివున్న తరతమ భేదాలు తీవ్రమవడానికి కారణభూతమయింది.

కువైట్ తరహా రాచరికపాలనకు స్వస్తి చెప్పే సూచనగా ఇరాక్ చర్యను ఇరాక్ వార్తాసంస్థ వర్ణించింది. వ్యవస్థ పూర్తి మార్పు తథ్యమని తెలిపింది.

ఇరాక్‌ను నెట్టివేసి కువైట్‌లో రాచరికాన్ని పునఃప్రతిష్ఠించినా అది నిలువకపోవచ్చని, పాశ్చాత్య రాజ్యాలు ప్రజాస్వామ్య వ్యతిరేక వ్యవస్థకు ప్రాణం పోయడం సాధ్యంకాదని శ్రీ ఫ్రీధామ్ అన్నారు.

అరబ్ ప్రపంచంలో ప్రజాస్వామ్యం చాలా అరుదు. మొత్తం 17 రాజ్యాలున్నాయి. వాటిలో ఆరు లౌకిక నియంత్రత్వాలు, ఆరు రాచరికాలు. ఐదింట్లో కొద్దిగా బహుళపక్షాల వ్యవస్థలు వున్నాయి. గల్ఫ్ షేక్‌లు 18వ శతాబ్దపు తరహాలో పరిపాలిస్తారు. ప్రజాస్వామ్య సంస్కరణలు గిట్టవు. రాజకీయపార్టీలు నిషేధం. చమురు సంపద అపారం, జనాభా బహుకొద్దికావడంతో ప్రజలలో అధికసంఖ్యాకులు సుఖమయజీవనం గడుపుతున్నారు.

బహ్రీన్, కువైట్ బాధ్యతాయుత ప్రజాప్రాతినిధ్యసంస్థల ప్రక్రియ అమలుచేశాయి. కాని అవి నిలువలేదు. లెబనాన్ ఒక ఉదాహరణగా ఫ్రీధామ్ చెప్పారు. తూర్పు ఐరోపాలో మార్పులవట్ల ఈ రాజ్యాలు భయాందోళనలు వ్యక్తం చేసాయి. ఇటీవల జోర్డాన్, అల్జీరియాలలో ఎన్నికలు జరిగాయి. కాని సనాతన ఇస్లామిక్ సంస్థలు చెప్పదగిన బలం పుంజుకున్నాయి.

సైనికనిపుణులను కదిలిస్తే సివిలియన్‌లకు చేటు

మాస్కో, సెప్టెంబరు 14: సోవియట్ మిలిటరీ నిపుణులు ఇరాక్ నుంచి వచ్చివేస్తే అక్కడ మిగిలే 5800 మంది సోవియట్ పౌరుల భద్రతకు ముప్పువాటిల్లే ప్రమాదం వున్నదృష్ట్యా, సైనిక నిపుణులను ఇరాక్‌లోనే వుంచివేయటం జరుగుతున్నదని, సోవియట్ విదేశాంగ మంత్రి శ్రీ ఎడ్వర్డ్ షెవర్డనాజే, సోవియట్ పార్లమెంటులో మంగళవారం చెప్పారు.

"మనపక్షాన కంట్రాక్టులు నెరవేర్చకపోతే, మన మిలిటరీ స్పెషలిస్టులకే గాక దానివలన, అనేకమంది సివిలియన్ స్పెషలిస్టులకు కూడా సంకటం ఏర్పడే ప్రమాదం వుంటుంది" అని ఆయన పేర్కొన్నారు.

ఇరాక్‌కు ఆయుధ సహాయం అందించే అన్ని దేశాలకంటే ఎక్కువగా అందించే చిరకాల మిత్రదేశం అయిన సోవియట్ యూనియన్ కువయిట్‌పై ఇరాక్ దాడి మర్నాటి నుంచి, ఆగస్టు 3 నుంచి ఆయుధాలు సప్లయిలు ఆపివేసింది. అయితే 190 మంది మిలిటరీ స్పెషలిస్టులు మాత్రం ఇంకా వున్నారు. వారు ఇరాకీ సైనికులకు శిక్షణ గరపుతూ సోవియట్ ఆయుధ సామగ్రి మరమ్మతు నేర్పుతున్నారు. ఈ వ్యవహారం అమెరికా ప్రెసిడెంట్ బుష్‌కు ఆందోళనకరం అయి, సోవియట్ మిలిటరీలో సలహాదార్లను ఇరాక్ నుంచి ఉపసంహరించుకోవలసినదిగా ఫినలాండ్‌లో జరిగిన శిఖరాగ్ర సభలో శ్రీ గోర్బచేవ్‌ను శ్రీ బుష్ కోరటం దానికి, శ్రీ గోర్బచేవ్ నిరాకరించటం గత ఆదివారం నాడు జరిగింది.

చిక్కుపడిన 3 వేల మంది సోవియట్ పౌరులను, తీసుకొని వెళ్లిపోవటానికి బాగ్దాద్ ప్రభుత్వం సోవియట్ యూనియన్‌కు అనుమతించింది. ఇట్లా తీసుకొని వెళ్ళేందుకు అనుమతించబడినవారిలో కువయిట్‌లో మొత్తం 883 మంది, ఇరాక్‌లోని మొత్తం 274 మంది బాలలూ, ఇరాక్‌లోని 699 మంది మహిళలలో అధిక సంఖ్యాకులూ వున్నారు, అని శ్రీ షెవర్డనాజే చెప్పారు.

ఇంకా మిగిలి వున్న 5800 మందిలో పురుషులూ సివిలియన్ నిర్మాణ ప్రాజెక్టులలో పనిచేసే వారు ఎక్కువగా వున్నారు.

విమానాల తయారీలో అమెరికా,రష్యాసహకారం

మాస్కో, సెప్టెంబరు 14: అంతర్జాతీయ వివాదాలు, లాభదాయకమైన అవకాశాలు బాగా వున్న కొత్త రకం పౌర విమానాల తయారీకి అమెరికన్-సోవియట్ సంయుక్త ప్రాజెక్టు అమలులోకి రావటానికి వున్న అన్ని అడ్డంకులనూ, ఆటంకాలనూ తొలగించి వేయగలమని, అమెరికన్ ప్రెసిడెంట్ జార్జి బుష్ వాగ్దానం చేశారు.

ఈ సంగతి, హెల్సింకీలో శిఖరాగ్ర సమావేశం అయిపోయిన వెంటనే సోవియట్ అధ్యక్షుడు మిఖాయిల్ గోర్బచేవ్, సోవియట్ టెలివిజన్‌కు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో తెలియచేశారు.

ఉభయపక్షాలూ, ఇద్దరు నాయకులూ, వర్షియన్ సందుశాఖ సంక్షోభం నవో, సోవియట్-అమెరికన్ సహకారానికి సంబంధించిన నిర్దిష్టమైన ప్రాజెక్టుల విషయమై, చర్చించారు. ద్వైపాక్షిక ఆర్థిక సహకారానికి అమెరికా నాయకత్వ వైఖరి, తమకు సంతృప్తిని కల్గించిందని, శ్రీ గోర్బచేవ్ పేర్కొన్నారు అని టాస్ తెలియచేసింది.

సహజ వనరుల ఇతోధిక హేతుబద్ధ వినియోగానికిగాను ప్రాజెక్టులను అమలుచేసే సావకాశాన్ని గురించి ప్రధానంగా ఇరువురు నాయకులు చర్చించారు. "సోవియట్ యూనియన్‌లో, సహజవనరుల ప్రయోజనదాయకంగా, పుపయోగించడం ప్రతిసారీ జరగటం లేదు"

అమెరికా పక్షం, "ఎనర్ ఇంజనీరింగ్" రంగంలో, మంచి ఆసక్తి కనపర్చుతున్నదని శ్రీ గోర్బచేవ్ పేర్కొన్నారు.

మూడు రోజులలో, అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ జేమ్స్. బేకర్ ఒక అమెరికా వ్యాపార వర్గం బృందం మాస్కో చేరుకొంటారని శాస్త్రీయ సహకార అవకాశాల గురించి, మాస్కోలో వివరంగా చర్చ జరుగగలదనీ, సోవియట్ అధ్యక్షుడు తెలియచేశారు.

సోవియట్ యూనియన్ తదితర దేశాల మధ్య మరింత ఫలప్రదమైన సహకారానికి, అమెరికా దోహదం చేస్తుందే కాని, ఆటంకం కల్గించబోదని శ్రీ గోర్బచేవ్ నొక్కి వక్కాణించారు.

అమెరికాలో లైసెన్సింగ్‌కు సంబంధించిన సమస్యలను పరిష్కరించవలసిన ఆవశ్యకతను అమెరికా అధ్యక్షుడు అవగాహనతో పరికించాలని, సోవియట్ అధ్యక్షుడు పేర్కొన్నారు. సోవియట్ యూనియన్ తన వంతుగా, విదేశీ పెట్టుబడికి సంబంధించిన అనేక సమస్యలను పరిష్కరించే నిమిత్తం శాసన నిర్మాణ చర్యలు తీసుకోవాలని వుందని, ఆయన చెప్పారు. గోర్బచేవ్ స్పష్టంగా తెలియచేస్తూ, సహకారం అభివృద్ధియైనది అతి విశిష్టమైనది అని శ్రీ గోర్బచేవ్ అభివర్ణించారు.

"ఉభయ దేశాలు, తమ ప్రజల భవితవ్యం గురించి, ప్రపంచంలో అన్ని దేశాల ప్రజల భవితవ్యం గురించీ అత్యున్నతమైన బాధ్యత జవాబుదారీ ప్రదర్శించాయి"అని, తాము విశ్వసిస్తున్నామని సోవియట్ అధినేత పేర్కొన్నారు.

మాస్కోలో సెక్స్‌పిచ్చోడు!

మాస్కో పోలీసులు ఈమధ్య ఓ సెక్స్ పిచ్చోడిని పట్టివేశారు. ఈ వ్యక్తి ఎనిమిదిమంది స్త్రీలను మానభంగంచేశాడు. వల్లురిని దారుణంగా అనుభవించి చంపివేశాడు! మరికొంతమందిపీద అత్యాచార ప్రయత్నంచేసి విఫలుడయ్యాడు!

నొప్పికూడా ఒక మందే!

సైన్స్-సైన్స్

తలనొప్పి వస్తే తలలో ఏదో జరుగుతున్నట్లు అర్థం. అలాగే ముక్కు దగ్గర నొప్పి వేస్తే ముక్కుకు ఏదో కాలోతున్నట్లు అర్థం. పోతే కడుపులో బాగలేకపోతే కడుపునొప్పి, గుండెలో బాగాలేకపోతే గుండెనొప్పి, కంట్లో బాగలేకపోతే కంటినొప్పి, వంట్లో బాగలేకపోతే వంటినొప్పి - ఇలాగ రకరకాల నొప్పులు తక్షణం బయలుదేరుతాయి.

దీన్నిబట్టి ఒక విషయం స్పష్టంగా తెలుస్తోంది. అనారోగ్యం వస్తే నొప్పి కలుగుతుందనే అంశం. వాస్తవానికి రోగం పెరగడంవల్ల నొప్పి వేయడం లేదు. రోగాన్ని తగ్గించడానికే నొప్పి పుడుతోంది. ఈ రోగం ముదురుతున్న కొద్దీ దానిని ఎదుర్కొనేందుకు మన వ్యవస్థచేసే గట్టి ప్రయత్నం వల్ల మనకు మరింత నొప్పిగా అనిపిస్తుంది.

నొప్పి ఆరోగ్య హేతువే

ఏదైనా అనారోగ్యం వస్తేనే కలిగే నొప్పి వాస్తవానికి ఆరోగ్య హేతువు. కడుపునొప్పి వస్తేనే కదా కడుపు సరిగా లేదనే విషయం తెలిసేది. కంట్లో నొప్పి పుడితేనేకదా మనం కంటిగురించి జాగ్రత్తపడేది. అంటే నొప్పిని ఒకరకంగా మనల్ని హెచ్చరించే సంకేతమని అనుకోవచ్చు. పోతే ఈ నొప్పికే కూడా స్వస్థతను చేకూర్చే గుణం ఉందనే విషయాన్ని మరిచిపోరాదు. నాడీ వ్యవస్థ, హార్మోన్ల వ్యవస్థ ఎలా అయితే భిన్నంగా, విశిష్టంగా ఉంటాయో ఈ నొప్పి వ్యవస్థ కూడా భిన్నంగా, విశిష్టంగా ఉంటుంది. అలా అని ఈ రెండు వ్యవస్థలతో నొప్పి వ్యవస్థకు సంబంధం లేదని చెప్పలేము. నిజం చెప్పాలంటే మన శరీర వ్యవస్థ మొత్తంలో ఈ నొప్పి వ్యవస్థ సంబంధం కలిగివుంది - ఒక భాగంగా ఉంటూనే - శరీర వ్యవస్థతో పూర్తిగా మిళితమై ఉందని చెప్పాలి. నొప్పి వల్ల ఎనర్జీ ప్రక్రియలు యథావిధిగా కోలుకుంటాయి. శరీరావయవాలన్నీ యథాలాపంగా ఆరోగ్యవంతం అవుతాయి. నొప్పి ప్రధాన లక్ష్యం ఇదే.

నొప్పివల్ల స్వస్థత చేకూరుతుందా?

నొప్పికి వున్న ఈ లక్షణాన్ని ఆధారంగా చేసుకొని ఈ నొప్పిని కృత్రిమంగా కలుగజేసి రోగులకు త్వరగా స్వస్థత చేకూర్చవచ్చని సోవియెట్ యూనియన్‌కు చెందిన కోపిలెవ్ అనే వైద్య నిపుణుడు రుజువులతో సహా చూపిస్తున్నాడు. మందుల ప్రశ్నే లేకుండా కేవలం నొప్పిని మాత్రమే ట్రీట్‌మెంట్‌గా చేసి రోగాన్ని కుదర్చవచ్చని ఈ డాక్టర్ కొంతమందికి అలా

కుదర్చటం ద్వారా అందరి దృష్టిలో బాగా వెలుగులోకి రాగలిగాడు.

కృత్రిమమైన నొప్పివల్ల స్వాస్థ్య ప్రక్రియ - రెస్టోరేటివ్ ప్రాసెస్ వేగవంతమౌతుంది. ఇది ఎందువల్ల అవుతుందన్న అంశాన్ని ఇంకా లోతుగా పరిశీలించవలసి ఉంది. స్వాస్థ్యప్రక్రియను నెరిపే కణజాలాలకు తగిన సందేశాలను అందించేలాగా మెదడును సిద్ధపరచడంలో ఈ నొప్పి ప్రధాన భూమికను నిర్వహిస్తూ ఉండవచ్చు. ఏయే కణజాలాలమీద ఈ నొప్పి ప్రభావం ఉంటుందనే అంశం ఇంకా స్పష్టంగా అవగాహనకు రాలేదని చెప్పడమే సమంజసంగా ఉంటుంది.

అస్త్మా, గుండెపోటు, నరాల జబ్బులు, కంటిదోషాలు, వగైరా వ్యాధులను నొప్పిద్వారా నయం చేయటంలో గణనీయమైన ప్రగతిని సాధించటం జరిగింది. మందులకు, మాకులకు లొంగని రుగ్మతలను నొప్పి చికిత్సద్వారా నయంచేయవచ్చునేమో అన్న ఆశాభావం కలుగుతోంది. ఈ నొప్పి చికిత్స పూర్తిగా శారీరక చికిత్స కాదు. అలా అని మానసిక చికిత్సా కాదు. రెండింటికీ చెందిందని అనుకోవచ్చు.

నొప్పిద్వారా రోగాన్ని కుదర్చడం గొప్ప విషయం. "ఉష్ణం ఉష్ణేన శీతలం" అంటే ఇలాంటిదేనా అని!

డాక్టర్ బాబు

అగ్రికల్చరల్ ఫోరం ఏర్పాటుకు యోచన

బందరు, సెప్టెంబరు 14: (నవవార్త): రు. 4.70 లక్షలు విలువచేసే 235.75 మెట్రిక్‌టన్నుల జింక్‌సల్ఫేటు ఒక్కొక్క రైతుకు 10 కిలోల వంతున 23507 మందికి వ్యవసాయమంత్రి శ్రీ డి.కె. సమరసింహారెడ్డి మంగళవారం సాయింత్రం- గుండుపాలెం గ్రామంలో ఏర్పాటైన సభలో ఉచితంగా పంచిపెట్టారు.

రుద్రవరం గ్రామానికి చెందిన 102 మందికి ఖరీఫు రుణాలుగా రు. 3,02400లు కూడా మంత్రి పంచారు. కలెక్టరు శ్రీ రాజీవ్‌శర్మ కూడా పాల్గొన్నారు.

ఎం.ఎస్.ఎల్, స్పిక్, ఇఫ్కో, క్రిక్కో పాక్టు, ఎన్.ఎస్.సి, ఆర్.సి.ఎఫ్, గోదావరి, జువారి, నాబార్డ్‌సంస్థలు ఈ ఎరువులు అందచేసారు.

బందరు మండలం గుండుపాలెం, రుద్రవరం, చిన్నాపురిపి, మాజేరు, వాడపాలెం వగైరా గ్రామాలకు చెందిన రైతులకు ఈ ఎరువులు పంచారు.

"దేశానికి వెన్నెముక అయిన రైతుల విషయంలో మా ప్రభుత్వం సర్వశక్తులు వినియోగించి ఆదుకుంటుంది. ఏ స్థితిలోను రైతుకు కష్టమనేది రాకుండా చేయాలన్నదే మా ప్రభుత్వ ధ్యేయం. అయితే ప్రభుత్వం యింకా తుదినిర్ణయం చేయలేదుగాని మంచి సంకల్పంతో మన రాష్ట్రంలో వ్యవసాయానికి సంబంధించి "అగ్రికల్చరల్ ఫోరం" ఒకటి చట్టబద్ధంగా చేయటం. దీనిలో అధికారులతోపాటు అయిదుగురు రైతులకు ప్రాతినిధ్యం కల్పించబడటం. రైతు ఎక్కడా ఎప్పుడూ ఎవరివల్ల మోసానికి గురికాకుండా ఈ ఫోరమని చేయాలన్న ధ్యేయంతో యోచన చేస్తున్నామని" వ్యవసాయశాఖ మంత్రి శ్రీ డి.కె. సమరశింహారెడ్డి ప్రకటించారు.

జిల్లాలో గతంలో మాదిరిగా గాక కలెక్టరు రైతాంగం విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపి సమస్యలు పరిష్కారానికి శీఘ్రంగా కృషిచేయటం కూడా జరుగుతుందని మంత్రి హామీ యిచ్చారు.

'ఎరువులు ఉత్పత్తి చేసేసంస్థలు, మధ్యదళారీలవల్ల రైతులు అధికధరలు చెల్లించే బెడద నివారించాలని' మంత్రి కోరారు.

జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు- శ్రీ పేర్ని కృష్ణమూర్తి ప్రభృతులు ప్రసంగించారు. ప్రభుత్వంమీది. ఆ ప్రభుత్వంలోని వాణ్ణి నేను. అందుచేత నేను మిమ్ము బాకీలు చెల్లించవద్దని చెప్పి చప్పట్లు కొట్టించుకోలేను.

ముఖ్యమంత్రి అమెరికాలో వుండి ప్రపంచ బ్యాంకుకు నుండి మన రాష్ట్రానికి 715 కోట్లు రుణం సాధించుకువచ్చారు. యిది రాష్ట్రం అదృష్టం. ప్రకృతి వైపరీత్యాలను శాశ్వతంగా ఎదుర్కొనేందుకు, డ్రైయినేజి, రోడ్లు వగైరాలకు దీనిని వినియోగించటం జరుగుతుంది.

ఆకుపచ్చ రేషను కార్డులు అర్హులకు విధిగా యిస్తాము. అర్హత తగలిగిన వారికి ఆకుపచ్చ కార్డులు యివ్వటం జరుగుతుంది. అలాంటి వారు కార్డు రానప్పుడు అధికారి దృష్టికి తెస్తే యిస్తామని, అఖిల పక్ష సమావేశంలో అన్ని పార్టీల వారు బోగసు కార్డులు రద్దుకు అంగీకరించి, కొందరు బయటకు వెళ్ళి విమర్శించుతున్నారని, కొందరు ఈ కార్డులతో వ్యాపారం చేస్తున్నందున బోగసు కార్డులు రద్దు చేస్తున్నారని, రాష్ట్రంలో కాంగ్రెసు ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని మంత్రి శ్రీ సమరసింహారెడ్డి చెప్పారు.

యిక్కడి విశ్వబ్రాహ్మణకాలనీలో ఏర్పాటైన విద్యుద్దీపాలకు స్విచ్ ఆన్ చేసి మంత్రి ప్రసంగిస్తూ విశ్వబ్రాహ్మణులు ఆభరణాల తయారీలో దేశానికి వన్నె తెచ్చారని రోల్డుగోల్డు పరిశ్రమ విశ్వ ఖ్యాతి గడించి ప్రస్తుతం వెనుకబడిపోయిందని, మా ప్రభుత్వం పేదలకు పాటుపడుతుంటే ఓర్వలేక కొందరు తప్పుడు పద్ధతుల్లో ప్రచారం చేస్తున్నారని మంత్రి అన్నారు.

ఈ సమావేశంలో ఎం.ఎల్.ఎ.లు శ్రీ పేర్ని కృష్ణమూర్తి, బూరగడ్డ వేదవ్యాస్, సయ్యాది చిన్నారావు, పిన్నమనేని కోటేశ్వరరావు, కలెక్టరు శ్రీ రాజీవ్‌శర్మ ప్రభృతులు పాల్గొన్నారు.

చిన్నారావు స్వాగతం పలికారు. శ్రీ పేర్ని కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు.

మున్సిపల్ కమీషనర్ శ్రీ కె. వెంకటేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

వాణిజ్యవీధి

భారత్‌కు ప్రపంచబాంక్ సహాయం

వాషింగ్టన్, సెప్టెంబర్ 14: భారత్‌తోసహా మరికొన్ని దేశాలకు అత్యవసర సహాయం అందించే ప్రతిపాదనను ప్రపంచబ్యాంకు పరిశీలిస్తోంది. గల్ఫ్ సంక్షోభంవల్ల ఆయా దేశాలలో తలెత్తిన ఆర్థిక పరిస్థితిని ఎదుర్కోవడానికి ఇది కొంతవరకు ఉపకరిస్తుంది.

ప్రస్తుతం ప్రపంచ బ్యాంకు సిబ్బంది గల్ఫ్ పరిణామాల ప్రభావం ప్రతిదేశంమీద ఎలా ఉందన్న అంశంపై నివేదికలు తయారు చేస్తున్నారు. వీటిని 20న ప్రారంభమయ్యే బ్యాంకు వార్షిక సమావేశాలలో అందజేస్తారు. ఆ సమావేశానికి భారత ఆర్థిక మంత్రి శ్రీ మధుదండావతే కూడా హాజరవుతున్నారు. అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచబ్యాంకుల కార్యక్రమాలు, వనరులనుబట్టి ఈ పరిహార సాయం అందుతుంది.

ఇరాక్ చర్యవల్ల భారత్, పాకిస్తాన్, టర్కీ, ఫిలిప్పైన్స్, బంగ్లాదేశ్ ఎకానమీస్, జోర్డాన్‌లు బాగా దెబ్బతిన్నాయని అంచనా వేశారు. నిర్మాణం పనులు, టూరిజం, ఎగుమతులు ఆగిపోవడంవల్ల కూడా ఈ దేశాలు గట్టిగా దెబ్బతిన్నాయి. ప్రస్తుత ధరల ప్రకారం భారత వార్షిక చమురు దిగుమతి బిల్లు మరో రెండు వందల కోట్ల డాలర్లు అధికవ్యయమవుతుంది. దీనివల్ల ఖజానా విదేశీ ద్రవ్యానికి గండి పడుతుంది.

ఇరాక్‌పై ఐక్యరాజ్యసమితి విధించి, అమలు జరుపుతున్న ఆంక్షలు భారత్ ఎగుమతులను గట్టిగా దెబ్బతీస్తాయి. గత దశాబ్దంలో భారత్‌నుండి ఇరాక్‌కు ప్రాజెక్టు ఎగుమతులు 3 వందల లక్షల డాలర్లు అని నమోదైంది. ఈ సంవత్సరం సంక్షోభంవల్ల భారత్‌ను ఈ రంగంలో 40 కోట్ల డాలర్లనష్టం వాటిల్లుతుంది. ఇంతేకాక గల్ఫ్‌లో స్థిరపడి భారత్‌కు విదేశీ మారకద్రవ్యం అర్జిస్తున్న స్థితి తారుమారవడంతో ఏటా 40 కోట్ల డాలర్లు నష్టం వాటిల్లడమేకాక స్వదేశానికి వస్తున్న వారందరికీ పునరావాసం, ఉపాధి కల్పించవలసివుంది.

గల్ఫ్‌లో చిక్కుకుపోయిన భారతీయుల్ని స్వదేశం తీసుకురావడానికి భారత్‌కు 30 కోట్ల డాలర్లు ఖర్చు అవుతుంది. అభివృద్ధి చెందుతున్న దేశాలకు సంక్షోభంవల్ల ఉత్పన్నమైన ఇబ్బందులు ఎదుర్కోవడం కష్టమని ప్రపంచబ్యాంకు ప్రాథమిక అధ్యయనంలో తేలింది.

నాన్ ట్రేడింగ్ రైస్ మిల్లర్ల నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబరు 14: నాన్ ట్రేడింగ్ రైస్ మిల్లర్లు ఈనెల 17న హైదరాబాదులో ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డిని కలుసుకొని వర్షాలు జరుపుదామన్నట్లు వారి సంఘం అధ్యక్షులు శ్రీ తుమ్మల గోపాలకృష్ణయ్య తెలియజేసారు.

ధాన్యం, బియ్యం మున్నగువాటిపై మల్టీ పాయింట్ టాక్స్ వసూలు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయంపై గత రెండేళ్ళుగా జరిగిన అమ్మకాలపై కూడా వసూలు చేయాలన్న నిర్ణయంవల్ల ఆయన ఆందోళన వెలిబుచ్చారు.

దీనివలన బియ్యం ధర బాగా పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

చిన్న మిల్లులపై అధ్యక్షులు తొలగిస్తే బియ్యం చౌకగా లభించగలవని ఆయన ఈ సందర్భంగా మరోసారి సూచించారు.

ఈ సమస్యపై ముఖ్యమంత్రిని కలుసుకున్నట్లు ఆయన తెలియచేశారు.

ఆకాశవాణి 15-9-90 శనివారం

హైదరాబాద్ "ఎ"

ఉ. 5.55 వందేమాతరం, మంగళధ్వని, దేశభక్తి గేయం
6.10 భక్తిరంజని
6.30 జ్యోతిపథం
7.00 ఈనాటిప్రసారవిశేషాలు
7.15 ఉదయతరంగిణి
7.45 ప్రసారతరంగిణి
8.30 ద్వారంనత్యనారాయణరావు వయొలిన్ వాద్యం
సా. 5.30 లలితసంగీతం
11.10 వాతావరణసూచన

హైదరాబాద్ "బి"

ఉ. 6.30 వందేమాతరం, మంగళధ్వని
7.10 సుగమ్‌సంగీత్
8.00 యువవాణి(తెలుగు)
8.25 యువవాణి(హిందీ)
9.15 సుగమ్‌సంగీత్
మ. 1.30 రైల్వేసమాచారం, ఇమ్రాత్‌ఖాన్-సితార్
సా. 5.30 ఉర్దూకార్యక్రమం
7.05 రైల్వేసమాచారం, యువవాణి(తెలుగు)
రా. 8.30 శాస్త్రీయసంగీతం
9.30 రైల్వేసమాచారం, సంగీతం-ఉర్దూకార్యక్రమాలు
10.30 వాతావరణసూచన

టీ.వి. 15-9-90 శనివారం

ఉ. 6.00 ఉన్నతవిద్యా కార్యక్రమాలు
7.00 ఉదయంప్రసారాలు
9.00 ఓలిస్కూల్
1.00 మధ్యాహ్నంప్రసారాలు
సా. 5.00 పి.మల్లేశ్వరరావు 'గజల్స్'
5.30 హిందీచలనచిత్రం
7.30 వార్తలు
7.45 హిందీసినిమా తరువాయిభాగం
8.30 సమాచార్
9.00 ఆఖరీదాస్-సీరియల్
9.30 దిన్యూస్
10.00 టిప్పుసుల్తాన్ ఖడ్గం
10.45 హిందీచలనచిత్రం 'దిల్ ఏక్ మందిర్'
తా. రాజ్ కుమార్, మీనాకుమారి

గర్భస్రావంపై బాంకుల్లో గందరగోళం

గర్భస్రావం, గర్భవిచ్ఛిత్తి జరిగిన సందర్భాలలో మహిళా ఉద్యోగులు ప్రసూతి సెలవుకు అర్హులుకారని ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఐ.బి.ఎ) తీసుకున్న నిర్ణయం బ్యాంక్ ఉద్యోగులలో తీవ్రమైన అసంతృప్తికి దారి తీసింది.

ఈ నిర్ణయంపై ఉద్యోగులు ఆంతరంగికంగా ఎంత ఆందోళన చెందుతున్నా మౌనం వహించటానికి కారణం క్షణప్రాదిపు చర్యలకు గురి అవుతామేమోనన్న ఆందోళన మాత్రమేనని ఇండిపెండెంట్ పత్రిక నిర్వహించిన అభిప్రాయసేకరణలో వెల్లడి అయింది.

ఇంతకుముందున్న బ్యాంక్ సర్వీస్ నిబంధనలను అనుసరించి మహిళా ఉద్యోగులు తమ సర్వీస్ కాలం మొత్తంలో ఒక సంవత్సరంపాటు ప్రసూతి సెలవుకు అర్హులు. అయితే ఒక్కోసారి మూడు నెలలకు మించి ఈ సెలవు తీసుకోవటానికి వీలు కాదు. బ్యాంక్ ఉద్యోగుల్లో 40 శాతం వరకూ వున్న మహిళా ఉద్యోగులు ఈ ప్రసూతి సెలవు సదుపాయాన్ని దుర్వినియోగపరుస్తున్నారని అందువల్ల పని దెబ్బతింటున్నదని అభిప్రాయపడిన ఐ.బి.ఎ. గర్భస్రావ, గర్భవిచ్ఛిత్తికి సంబంధించి ఈ సెలవును వాడుకోవటానికి వీలుకాదనే పరిమితి ప్రతిపాదించింది.

గత ఏప్రిల్‌లో జరిగిన రవ ద్వైపాక్షిక ఒప్పందంలో ఈ ప్రతిపాదనపై ఒప్పందం కుదిరింది. ఒప్పందంపై అలిండియా బ్యాంక్ ఎంప్లాయీస్ యూనియన్, నేషనల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయీస్ సంతకాలు చేశాయి. ఈ ఒప్పందం తమను దెబ్బతీయగలదని పది లక్షల మందికిపైగా గల బ్యాంక్ ఉద్యోగినులు ఆందోళన చెందుతున్న తరుణంలో ఈ నిర్ణయాన్ని మహిళా అధికారులకుకూడ వర్తింపచేయాలని ఐ.బి.ఎ. అలోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

విశాలభారతం

తమకు న్యాయంగా లభించవలసిన సెలవును ఉపసంహరించే ఈ నిర్ణయాన్ని అంగీకరిస్తూ సంతకాలు చేసిన యూనియన్లు తమను పూర్తిగా దగాచేశాయని ఉద్యోగినులు భావిస్తున్నారు. కమిటీలో ఒక మహిళా ప్రతినిధికూడా లేరు. "ప్రసవం కన్న గర్భస్రావం, గర్భవిచ్ఛిత్తి మహిళల ఆరోగ్యాన్ని మరింతగా దెబ్బతీస్తుందనన్న విషయం బహుశః వారికి తెలియదు" అన్నది ఒక ఉద్యోగిని. "సాధారణ ఋతుస్రావం పూర్తిగా ఆగిపోయినప్పుడు, గర్భాశయ వ్యాధివల్ల సమస్యలు ఎదురైనప్పుడు కొందరు ఉద్యోగినులు ప్రసూతి సెలవు వినియోగించుకుంటున్న మాట నిజమే కావచ్చు. ఇలాంటి సందర్భాలు యజమానుల దృష్టికి వస్తే ఆయా సందర్భాలకు సంబంధించి తగు చర్యలు తీసుకోవాలి. అంతేకాని ఉద్యోగినులు అందరూ ప్రసూతి సెలవును దుర్వినియోగం చేస్తున్నారనటం తప్పు" అని ఆమె అన్నారు.

గర్భస్రావం, విచ్ఛిత్తి సందర్భాలలో ప్రసూతి సెలవును వినియోగించుకునే అవకాశం ఇంతకుముందువున్నా, చాలామంది ఉద్యోగినులు పైవారికి ఆ కారణం చెప్పకోవటానికి సిగ్గుపడి ప్రసూతి సెలవునకు బదులు సెలవులనే వినియోగించుకుంటూ వచ్చారని మరో మహిళా ఉద్యోగిని వెల్లడించారు. పేరుకు 12 నెలల ప్రసూతి సెలవువున్నా చెక్కుమంది మహిళా ఉద్యోగులు కుటుంబ నియంత్రణ పాటించి ఇద్దరు బిడ్డలతోనే సరిపెట్టుకుంటున్నారనీ, అందువల్ల వారు 6 నెలలకు మించి ఈ సెలవును వాడుకోవటం లేదనీ మరో ఉద్యోగిని అన్నారు. ఇలాంటి సందర్భాలలో రెండు కాన్పులకు 12 నెలల సెలవు వినియోగించుకోవిస్తే సముచితంగా వుంటుందని ఆమె అభిప్రాయపడ్డారు.

ఇద్దరు బిడ్డలతో సరిపెట్టుకోదామని నిర్ణయించుకున్న సామాజిక స్పృహగల ఒక ఉద్యోగినికి మూడవసారి గర్భం వస్తే కొత్త నిబంధనకారణంగా గర్భస్రావం చేయించుకోకపోవచ్చని మరో ఉద్యోగిని అన్నారు. బ్యాంక్ యజమానుల నిర్ణయం ప్రభుత్వ ప్రోత్సహిస్తున్న కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని దెబ్బతీయగలదన్నారు.

"గర్భ స్రావం చెప్పిరాదు. ప్రసూతి సెలవు వినియోగించుకోవటానికి ఏ యువతి గర్భస్రావం చేసుకోదు. ఆరోగ్య కారణాలవల్ల డాక్టర్ల ద్వారా గర్భవిచ్ఛిత్తి చేయించుకునే సందర్భాలూ వున్నాయి. అలాంటి సందర్భాలలో ఉద్యోగినులకు ప్రసూతి సెలవు నిరాకరించడం మానవత్వం అనిపించుకోదు" అన్నది మరో ఉద్యోగిని.

ఒప్పందంపై సంతకాలు చేసిన కార్మిక సంఘాల నాయకులు ఇప్పుడు ఈ నిర్ణయం ఐ.బి.ఎ. దనీ, తమ సమ్మతి లేకుండా తీసుకున్న నిర్ణయమనీ అంటున్నారు. సమ్మతి లేకుండా సంతకాలు ఎలా చేశారన్నది ప్రశ్న. ఈ నిర్ణయాన్ని తాము అంగీకరించడానికీ, దీనిని తిరిగి సమీక్షించవలసిందనీ ఐ.బి.ఎ.కు లేఖ వ్రాసినట్లు మహారాష్ట్ర స్టేట్ బ్యాంక్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు శ్రీ ఎస్.జోషి వెల్లడించారు.

అయితే తమను ఇబ్బంది పెట్టడానికే యూనియన్ నాయకులు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారనీ ఉద్యోగినులు అంటున్నారు. యూనియన్ల నాయకులలో అనేకమంది రిటైర్డ్ ఉద్యోగులనీ, ఉద్యోగం చేస్తున్నవారు ఎన్ని ఇబ్బందులకు గురి అయినా ఈ నాయకులకు పోయేదేమీలేదని వారు అన్నారు.

యాజమాన్యం నిర్ణయంవల్ల ఆందోళన చెందుతున్న తోటి ఉద్యోగినులవల్ల ఉద్యోగులలో చెక్కుమందికి ఎంతమాత్రం సానుభూతిలేదని ఇండిపెండెంట్ పత్రిక జరిపిన ఇంటర్వ్యూలలో వెల్లడైంది. పలువురు ఉద్యోగులు నిజానికి యాజమాన్యం నిర్ణయంవల్ల హర్షం ప్రకటించారు.

"ఈ ఉద్యోగినులు యూనియన్ కార్యకలాపాలలో పాల్గొనకపోవడం సంగతి అటుంచి పాల్గొనే ఉద్యోగులను చిన్నచూపు చూస్తారు. మేము ఉద్యోగుల హక్కుకోసమే పోరాడటం లేదు. ఉద్యోగినులు మా కార్యకలాపాలలో మరుకుగా పాల్గొనపోయినా కనీసం మాటవరసకైనా మద్దతు ఇవ్వవచ్చు. ఆ పని చేయరు" అన్నాడొక ఎ.ఐ.బి.ఇ. సి. కార్యవర్గ సభ్యుడైన సీనియర్ అధికారి.

"తమ హక్కులను పరిరక్షించుకోవలసిన మహిళలకు గల ఏకైక మార్గం యూనియన్ కార్యకలాపాలలో పాల్గొనడం. సంప్రదింపుల్లో మహిళా ప్రతినిధి పాల్గొంటే వారి హక్కులకు రక్షణ ఉంటుంది" అన్నాడాయన.

"ఉద్యోగినుల సౌకర్యంపేరిట ఉద్యోగుల పట్ల వివక్షత చూపటం చాలాకాలం సాగుతూ వచ్చింది. ట్రాన్స్‌ఫర్ విషయంలోనూ అంతే. మగవాడికి ట్రాన్స్‌ఫర్ వస్తే వెంటనే తట్టా బుట్టా సర్దుకొని బయలుదేరాల్సిందే. అదే మహిళ విషయానికొస్తే ఆమె కావాలనుకుంటే ఉన్నచోటనే ఉండవచ్చు. పిల్లలను తీసుకొని భర్తను అనుసరించే అవకాశం భార్యకు కల్పించినప్పుడు భర్తకు అదేవిధమైన అవకాశం ఎందుకు కల్పించరు? పురుషులతో సమాన హక్కుకోసం నిరంతరం పోరాటం సాగించే మహిళలు ఇలాంటి ప్రత్యేక సదుపాయాలు కావాలని అర్థించడం అనుచితమన్న సంగతి ఇప్పటికైనా గుర్తించడం అవసరం" అన్నాడు మరో సీనియర్ బ్యాంక్ అధికారి.

గర్భస్రావాలకు, ప్రసూతి సెలవు వర్తిస్తుందా లేదా అనేది అలావుంచి కడుపుతో వున్న ఆడవారికికల సౌకర్యాలపై మగవారి "కడుపుమంట" ఈ వివాదంతో రచ్చకెక్కింది.

మండల్ సభ్యుని అసమ్మతి వాణి

వెనుకబడిన తరగతులకు చెందిన వారిలో ఆర్థిక స్థోమత గల వారిని గుర్తించి వారు రిజర్వేషన్ల వల్ల కలిగే ప్రయోజనాలను పొందకుండా నిరోధించవలసిన అవసరత కలదని మండల్ కమిషన్ సభ్యుడు, మాజీ పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎల్.ఆర్. నాయక్ పేర్కొన్నారు. మండల్ కమిషన్ నివేదికపై శ్రీ నాయక్ తన అసమ్మతి తెలుపుతూ ఒక 'నోట్' వ్రాశారు. శ్రీ నాయక్ షెడ్యూల్డ్ కులానికి చెందిన వారు.

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ కూపొందించిన సాంఘికంగా, విద్యా విషయకంగా వెనుకబడిన తరగతుల జాబితాను సవరించాలనీ, వెనుకబడిన తరగతులలోని 'అగ్రకులాల' వారిని గుర్తించాలని ఆయన అభిప్రాయపడ్డారు. వెనుకబడిన తరగతులకు చెందిన వారిలోని 'అగ్రకులాల' వారు మిగిలిన వారితో సమానంగా రిజర్వేషన్ల వల్ల కలిగే ప్రయోజనాలను పొందగలరనే భయాన్నే వ్యక్తం చేశారు.

వెనుకబడిన తరగతులలోని 'అగ్రకులాల' వారు కూడా రిజర్వేషన్ల వల్ల కలిగే లబ్ధిని పొందితే వాస్తవానికి సాంఘికంగా, ఆర్థికంగా, విద్యా విషయికంగా అణగద్రొక్కబడిన వారు మండల్ కమిషన్ నివేదిక ప్రకారం లభించే అవకాశాలను పూర్తిగా పొందలేక పోతారని శ్రీ నాయక్ ఆ 'నోట్'లో పేర్కొన్నారు.

శ్రీ బీ.పి. మండల్ తన నివేదిక సమర్పిస్తూ శ్రీ నాయక్ అసమ్మతిని కూడా ప్రస్తావించారు. అయితే అణగద్రొక్కబడిన వెనుకబడిన తరగతులకు ప్రత్యేక అస్తిత్వం యివ్వటం కమిషన్‌కు ఆమోదయోగ్యం కాదని శ్రీ మండల్ పేర్కొన్నారు. ఈ సూచనలను ఆయన తిరస్కరించారు.

షెడ్యూల్డ్ కులాల, తెగల వారి మాదిరిగా అణగద్రొక్కబడిన వెనుకబడిన కులాల వారికి గుర్తింపు నివ్వక పోవటం వల్ల శ్రీ నాయక్ రాజ్యాంగాన్ని దుయ్యబట్టారు. 27 శాతం రిజర్వేషన్లలో 15 శాతం విస్మరించబడిన వెనుకబడిన తరగతులకు కేటాయించాలని, షెడ్యూల్డ్ కులాల, తెగల వారితో సమానంగా మిగిలిన సౌకర్యాలన్ని వారు పొందేలా చూడాలని శ్రీ నాయక్ సూచించారు.

శ్రీ నాయక్ సూచించిన వర్గీకరణ ఉత్తరాది రాష్ట్రాలకు తగిన విధంగా వుంది. అరాష్ట్రాల్లో సాంఘికంగా, విద్యా విషయకంగా వెనుకబడిన ప్రజలకు కనీసం కొద్దిశాతం రిజర్వేషన్లు కూడా అందుబాటులో లేవు.

దక్షిణాది రాష్ట్రాల్లో ముఖ్యంగా తమిళనాడు, కర్నాటకలలో రిజర్వేషన్లకు దీర్ఘకాల చరిత్ర వుంది. ఆ రాష్ట్రాల్లో బ్రాహ్మణులను మినహాయించటంతోనే రిజర్వేషన్ల ప్రారంభమయ్యాయి. ఆ తర్వాత పరిస్థితుల్లో కొంత మార్పు వచ్చిన పిమ్మట బ్రాహ్మణేతరులైన కొందర్ని రిజర్వేషన్ల నుండి మినహాయించటం జరిగింది.

నిర్ణయాత్మక పాత్రలో భారత ఔషధ విధానం

భారత ఔషధ విధానాలు (ఐ.ఎన్.ఎం.) భారతదేశంలో ప్రాథమిక ఆరోగ్య అభివృద్ధిలో ఒకవంక అంతర్గత భాగమవుతున్నదని, 2వేల సంవత్సరం నాటికి అందరికీ ఆరోగ్య సాధనలో ఒక నిర్ణయాత్మక పాత్ర వహిస్తుందని నిపుణులు సిఫార్సు చేశారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 10నుంచి 20శాతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఐ.ఎన్.ఎం. ఆనుపత్రులు ఐ.ఎన్.ఎం. డాక్టర్లనే నడుపబడాలని, ప్రస్తుతం దేశంలో ఉన్న ఐ.ఎన్.ఎం. ఆరోగ్య కేంద్రాలుగా మార్పు చేయాలని ప్రణాళిక సంఘంలో జరిగిన ఒక సమావేశంలో ఐ.ఎన్.ఎం.కు చెందిన జాతీయ నిపుణుల బృందం సిఫార్సు చేసింది. రోగ నిరోధక ఆరోగ్యాభివృద్ధి దిశగా ఆరోగ్య విద్యపై శ్రద్ధ చూపుతూ 1-2 ఉపకేంద్రాలలో జనాభాకు ఎత్తంపు విధంగా ప్రతి ఐ.ఎన్.ఎం. ఆరోగ్య కేంద్రానికి 5వేల నుంచి 10వేల జనాభాకు సరిపడ సమగ్ర ఆరోగ్య భద్రతను కల్పించాలని ఆ బృందం సిఫార్సు చేసింది.

సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రణాళిక సంఘం సభ్యుడు శ్రీ జె.డి. సేఠి స్వదేశీ ఔషధ విధానాల ప్రపంచ ప్రాముఖ్యతను వివరించినట్లు అధికార ప్రకటన తెలిపింది. భారత ఔషధ విధానాల ప్రాక్టీషనర్లు దేశ సంస్కృతి, సంప్రదాయాలలో భాగమని, వారు సామాజికంగా అధికతరం ఆమోదం, యోగ్యత కలిగివున్నారని ప్రొఫెసర్ సేఠి అన్నారు. చాలా ఏళ్ళుగా ఐ.ఎన్.ఎం. ఒంటరి దయ్యంలాగని, నిర్లక్ష్యం చేయబడింది, దేశ ఆరోగ్య సర్వీసులలో గర్వించతగిన స్థానం పొందలేదని ఆయన నొక్కివక్కాణించారు.

రానున్న 8వ ప్రణాళికలోనూ, ఆ తరువాత దేశంలో భారత ఔషధ విధానాల అభివృద్ధికి దేశం అంకితమై వున్నదని ఆయన నొక్కి చెప్పారు. దేశంలో ఔషధ సంబంధమైన మొక్కలను అభివృద్ధిపర్చాల్సిన అవసరమున్నదని నిపుణులు నొక్కివక్కాణించారు. కొన్ని ఔషధ మొక్కలు అంతరించిపోవడంవల్ల వారు తీవ్ర ఆందోళన వ్యక్తంచేశారు. పర్యావరణ, అటవీశాఖ శ్రద్ధతో ఈ మొక్కలు ఉనికి కాపాడాల్సిన తక్షణావసరం ఉన్నదన్నారు.

ఐ.ఎన్.ఎం. ఔషధాల అభివృద్ధి, క్వాలిటీ కంట్రోలు నాణ్యతకు ఒక యంత్రాంగాన్నికూడా ఏర్పాటు చేయాల్సిన అవసరమున్నదన్నారు. గృహవైద్యం అభివృద్ధి ప్రాముఖ్యతను, సంప్రదాయ ఐ.ఎన్.ఎం. తోడ్పాటునిచ్చే వ్యక్తులకు తోడ్

ఒరులేయవి యొనరించిన నతివర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కిల్చున్

ఆంధ్రపత్రిక

శివలింకశంభుప్రసాద్
సంపాదకుడు: 1938-1972

ఘన విషాద గీతిక

గతంలో రాయలసీమను, ఇటీవల దక్షిణకోస్తాను ककావికలు చేసిన బాంబుదాడుల హంతక సంస్కృతి ఇప్పుడు ఉత్తరాంధ్ర జిల్లాలకు కూడా పాకి అక్కడి అమాయక జనాన్ని వట్టి వల్లారుస్తున్నది. అత్యంత విలువైన ప్రాణాలు వేలపిండేలా, దూది పిందెల్లా గాలిలో కలిసిపోతున్నాయి. గ్రామీణ సమాజం రాజకీయకక్షల బలి వేదిక మీద రక్త తర్పణం చేస్తున్నది. ఒకప్పటి ప్రశాంతతను, పరస్పర ఆత్మీయతానురాగ బంధాన్నీ కోల్పోయి వల్లీయులు కత్తులు కట్టిన కోడిపుంజుల్లా ఒకరి కుత్తుకలనొకరు కోసుకుంటున్నారు.

విజయనగరం జిల్లా గరుగుబిల్లి గ్రామంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ బాంబుదాడులకు దారి తీసి ఉన్నవళంగా ఏడు నిండు ప్రాణాలను కబళించిందన్న వార్త ఒడలు గగుర్పాటు తెప్పిస్తున్నది. ప్రాణాలెంత వలచనైపోయాయి కదా అనిపిస్తున్నది. రక్తం కళ్లజూడడం ఒక క్రీడగా మారిపోయిందనే భావన కలుగుతున్నది. మనిషి నోటిలో కోరలు మొలుస్తున్న వికృత దృశ్యం గోచరిస్తున్నది.

పదేళ్లుగా రగులుతున్న ఒక వేచీ ముదిరి ఇంతమంది ప్రాణాలను బలి తీసుకున్నది. అనలు ఈ తగాదా గ్రామంలోని మంచినీళ్ల ట్యాంకు విషయంలో అంకురించిందని వార్తను బట్టి తెలుస్తున్నది. దరిమిలా పార్టీలు, రాజకీయాలు ప్రవేశించి ఇరువర్గాల మధ్య పచ్చి గడ్డి కూడా భగ్గుమనే పరిస్థితిని సృష్టించాయి. పదేళ్లక్రితం ఈగొడవ ఆరంభమైనప్పుడు 'తెలుగుదేశం' పార్టీయే లేదు. కాని ఇప్పుడది ఒక వర్గాన్ని భుజాన వేసుకున్నదని రుజువౌతున్నది. వేరొక వర్గాన్ని కాంగ్రెస్ అంటి పెట్టుకున్నదని అర్థమౌతున్నది. అంటే రాజకీయ పార్టీలు గ్రామాలలోని కక్షలను చల్లార్చడానికి బదులు వాటిని ఎగసన దోస్తున్నాయని, సాధారణంగా క్షణాలలో చల్లారిపోయే కక్షలు, కార్పణ్యాలు రాజకీయాల గాలి సోకి బిగుసుకొని గట్టిపడుతున్నాయని రూఢి అవుతున్నది. చిన్న చిన్న గొడవలలో రాజకీయ పార్టీలు చిదుగులు వేసి రగిలిస్తున్నాయనుకోవలసి వస్తున్నది.

ఎప్పటిమాదిరిగానే ఇప్పుడు కూడా సంఘటన జరిగిన తర్వాతనే పోలీసులు ఆ గ్రామ సందర్శనకు వెళ్లారు. కక్షలు రగులుతున్న గ్రామం మీద ఒక కన్ను వేసి ఉంచాలన్న ధ్యాస వదేళ్లుగా పోలీసులకు కలగకపోవడం బాధకరమే. అంతా జరిగిపోయిన పిదప శవ పంచాయతీకి వెళ్లడం. అయినవారినీ కాని వారినీ పట్టి బంధించి కేసులు బనాయించి కోర్టుల చుట్టూ తిప్పడం తప్పిస్తే రగిలే వగలను గమనించి ముందుగానే అశాంతి ప్రజ్వలనను అరికట్టగలగడం మన పోలీసులకు ఇంకా నట్టువడలేదు. ఇప్పట్లో అటువంటి మంచి లక్షణం అబ్బుతుందని ఆశించలేము.

ఇటీవల కృష్ణాజిల్లా వేకనూరులోను, గుంటూరు జిల్లాలోని పలు గ్రామాలలోను బాంబుదాడుల బీభత్సం, సామూహిక హత్యాకాండ నిర్విఘ్నంగా జరిగిపోయాయి. ఇప్పుడు విజయనగరం జిల్లా గరుగుబిల్లిలో జరిగిన ఘాతుక హత్యల దుర్ఘటన ఊడా ఈ కోవలోనిదే. దాదాపు ఈ అన్ని దారుణోదంతాలలోను రాజకీయ కక్షల ప్రమేయం స్పష్టంగా కనుపిస్తున్నది. ఆదిలో అవి ఏ దాయాది కలహాలో లేక మరే ఇరుగుపొరుగు విభేదాలో అయి ఉండవచ్చు. కాలక్రమంలో రాజకీయవాదుల స్వార్థ ప్రయోజనాలు చోటు చేసుకొని ప్రత్యర్థి రాజకీయ పక్షాలు చెరొకవంక చేరి ఇరువర్గాల మధ్య విద్వేషాగ్నులను రగిలిస్తూ వచ్చాయని, ఫలితంగానే అవి వేడి పుంజుకుంటున్నాయని రూఢి అవుతున్నది. రాజకీయ పార్టీల మధ్య పోటీ ఎన్నికలకే పరిమితమై ఉంటే అది ప్రశాంత బ్యాలెట్ యుద్ధాన్నే పొడ్డుగా పెట్టుకొని సాగితే ఏ వేచీ ఉండేది కాదు. అటువంటప్పుడు స్థానిక కక్షల జోలికి వెళ్లవలసిన అగత్యమే రాజకీయ పార్టీలకు కలగదు. ప్రజలలో ప్రజాస్వామిక చైతన్యాన్ని పెంచి ఉంటేస్థానికమైన విభేదాల ఆసరాతో కుల మత వర్గ విద్వేషాల ఆలంబనతో వోటు పట్టం గడువుకొనే దుర్మార్గానికి పార్టీలు తల పడవలసిన అవసరం తల ఎత్తేది కాదు. ప్రజాస్వామిక చైతన్యాన్ని రగిలించడమంటే దొడ్డిదారిలో అధికార యోగాన్ని చేజిక్కించుకొనే అవకాశాన్ని విడనాడుకోవడమే. ఇందుకు రాజకీయ పార్టీలు సిద్ధంగా లేవు. కాబట్టే స్థానిక కీచులాటలలో తలదూర్చడం వాటికి అవసరమౌతున్నది.

ప్రతి గ్రామంలోను రెండు పార్టీలు. ప్రత్యర్థి కూటాలు. ఆ ఇంటి కాకి ఈ ఇంటి మీద వాలడానికి వీలులేని విద్వేషానల జ్వాలలు. ఇదీ నేటి మన పల్లెల పరిస్థితి. ఉత్తరాంధ్రలో ఇది భీకరస్థాయికి చేరుకున్నదని గురుగుబిల్లి హత్యల వంటి ఉదంతాలు రుజువు చేస్తున్నాయి. పూర్వం గ్రామాలలో పదుగురికి సంబంధించిన అవసరమేది తల ఎత్తినా వరదలొచ్చి చెరువుల గట్లు తెగిపోయినా, అగ్ని ప్రమాదాలో కరువు కాటకాలో సంభవించినా ఊరు ఊరంతా ఏకమై నివారణోపాయాలను అన్వేషించడం, సమిష్టి కృషితో సామాజిక అవసరాలు గడువుకోవడం ఉండేది. ఇప్పుడే రాజకీయ కక్షలు రగిలిన కారణంగా అటువంటి ఐకమత్యం బొత్తిగా అడుగంటిపోతున్నది.

ఏమైతేనేమి, స్వార్థ రాజకీయాల పుణ్యమా అని గ్రామాల జనజీవన ప్రశాంతత హరించుకుపోతున్నది. హితం అడుగంటిపోయిన ఆకుల్లా పల్లెపట్టులు వెలవెలా బోతున్నాయి. కక్షలకు, కార్పణ్యాలకు; పోలీసు స్టేషన్లకు, కోర్టులకు తమ జన జీవాలను బలి ఇచ్చుకుంటున్నాయి. ఇది వర్తమాన భారతంలో ఒక ఘన విషాదగీతిక. గరుగుబిల్లి ఘాతుక హత్యాకాండ అందుకు తాజా ప్రతీక.

దండావతేగారి 'అప్నాఘర్ యోజన'

(నిన్నటి సంచిక తరువాయి)

అపార్ట్‌మెంటులను, ఇళ్ళను కొనుక్కోడానికి కూడా ఈ పథకం క్రింద రుణం ఇవ్వబడుతుంది. అయితే ఆ ఇల్లు కట్టి 7 సంవత్సరాలు దాటి వుండకూడదు. స్థలం కొనడానికి రుణం లభించదు.

ఈ పథకం క్రింద రుణం పొందాలంటే ఆ వ్యక్తి వయసు, అర్హతలు, ఆదాయం, అతనిపై ఆధారపడి వున్న వారూ ఈ అంశాలన్నీ పరిగణనలోకి తీసుకోబడతాయి. వీటి ఆధారంగానే ఆ వ్యక్తికి ఇవ్వదగు రుణ పరిమితి నిర్ణయిస్తారు.

కాగా ఈ పథకం క్రింద పొందదగు కనీస రుణ పరిమితి రు. 20 వేలుగా గరిష్ట పరిమితి సాధారణంగా రు. 3 లక్షల 50 వేలు అయినప్పటికీ ప్రత్యేక పరిస్థితులలో రు. 16.5 శాతం పాలుసరి వడ్డీ మీద రు. 5 లక్షల వరకు అనుమతించవచ్చు. మొత్తం నిర్మాణ వ్యయంలో 80 శాతం మాత్రమే రుణమూ, మిగిలిన 20 శాతం రుణం పొందేవారు భరించాల్సి వుంటుంది.

రుణ తీరుమానానికి 5 నుండి 20 సంవత్సరాల వరకూ-ఆయా పరిస్థితులను దృష్టిలో వుంచుకుని-కాలపరిమితి నిర్ణయిస్తారు. ఏ పరిస్థితులలోనూ రుణ గృహాలు రిపైర్ మెంట్ కాలాన్ని మించి అనుమతించరు.

తీసుకున్న రుణం అనలు, వడ్డీ కూడా కలిపి సమాన నెలసరి వాయిదాలలో చెల్లించాలి. ప్రతి నెలా, ఆ నెలాఖరుకు మిగిలి వుండే మొత్తంపైనే వడ్డీ లెక్కించబడుతుంది. కాబట్టి ఈ నెలసరి చెల్లింపులు నెలాఖరున కాక, నెలా రంభంలోనే చేయడం వల్ల కొద్దిపాటి వడ్డీ ఆదా అవుతూంటుంది.

రుణం పొందడానికి, తీసుకునే వారు కాక మరొకరు కూడా సహ బాధ్యత (కోలేటరల్) వహిస్తూ రుణ పత్రాలపైన సంతకం చేయాలి. ఆ రుణం ద్వారా అభివృద్ధి చేయబడుతున్న ఆస్తి పత్రాలను 'జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ గృహ విత్త లిమిటెడ్' వద్ద కుదువ పెట్టాలి. అయితే ఎప్పటికప్పుడు తీరుమానం కాగా మిగిలి వుండే బాకీకి ఆ తనఖా వర్తిస్తుంది. ఇదికాక యింకా ఈ క్రింది వాటిలో కొన్నిగాని, వీన్నే ఒకటిగాని కూడా రుణగ్రహీత సమకూర్చగలగాలి.

జనరల్ ఇన్సూరెన్స్‌కు ఒప్పుదల బడ్డ ఎల్.ఐ.సి. పాలసీ

బ్యాంకు గారంటీ

షేర్లు (కుదువపెట్టడం)

స్థితిమంతుడయి పరపతి గల వారి పూచీ

-వీటితోబాటు ఆ ఆస్తి (ఇల్లు)ని పూర్తి విలువకు ఇన్సూర్ చేయాలి.

రుణ గ్రహీత ఈ పథకం కింద రుణ సహాయానికై దరఖాస్తు చేసేటప్పుడు కొన్ని ప్రత్యేక ఫార్మీలను చెల్లించాలి. అవి-

దరఖాస్తుతోబాటు, కోరుతున్న రుణం మొత్తంలో నూటికి 80 పైసలు (0.8శాతం) వంతున ప్రాసెసింగ్ ఫీజు (ఇది తిరిగి ఇవ్వబడదు).

రుణం మంజూరై పత్రాలపై సంతకాలు చేసే సమయంలో, రుణ సహాయంలో 1 శాతం (కనీస మొత్తం రు. 250లు) వంతున అడ్మినిస్ట్రేషన్ ఫీజు.

మిగిలిన వాటితో పోల్చితే జి.ఐ.సి.

గృహనిర్మాణ సహాయ సంస్థ వడ్డీ శాతం ఇది-

రుణపరిమితి (రూ.లలో)	హడ్కో	జి.ఐ.సి. (గృహ)	హెచ్.డి.ఎఫ్.సి.
20,000 వరకు-	8.5	12.0	12.5
20,001-50,000	11.0	12.5	13.5
50,001-1,00,000	12.0	13.5	14.0
1,00,001-2,00,000	13.5	14.0	14.5
2,00,001-3,50,000	----	15.0	----

రుణం మంజూరు అయిన వాటి నుండి 9 నెలల పిమ్మట అప్పటికింకా వినియోగించుకోబడకుండా మిగిలి వుండే మొత్తం మీద పూర్తి రుణం వినియోగం జరిగే వరకూ ఏడాదికి నూటికి రు. 1 వంతున కమిట్‌మెంట్ ఫీజు.

ఈ ఫీజులు కొద్దిపాటి తేడాలతో ఇతర గృహనిర్మాణ ఆర్థిక సహాయ సంస్థలు కూడా వసూలు చేసేవే.

ఒక ఆర్థిక సహాయక సంస్థకూ మరొక ఆర్థిక సహాయక సంస్థకూ మధ్య వడ్డీలు, వాయిదాలూ, నియమనిబంధనలు వంటి వాటిలో వుండే కొద్దిపాటి తేడాలు మాత్రమే ఇందులోనూ కనుపిస్తాయి. అది కూడా 'హడ్కో' రుణాల కంటే ఈ రుణాలకు వడ్డీ అరశాతం నుండి మూడున్నర శాతం వరకూ ఎక్కువే. కాగా బ్యాంకులు, హెచ్.డి.ఎఫ్.సి. రుణాల కన్నా దీని వడ్డీ అరశాతం నుండి ఒక్క శాతం వరకూ మాత్రమే తక్కువ అనిపిస్తుంది. జనతా సంఘటన ప్రభుత్వ ఆర్థిక మంత్రిగా శ్రీ దండావతే జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ వంటి సంస్థ ఆధ్వర్యంలో తలపెట్టే పథకం ఇంత కష్టినీటి తుడువుగా ఉండడం ఆశ్చర్యకరమే.

ఈ పథకం క్రింద రుణ సదుపాయం పొందగోరే వ్యక్తి అందుకు తగిన కొంత 'స్థలం' కలిగి వుండాలి. అతడు రుణ సహాయంలో ఐదోవంతు తన వాటా ధనంగా చెల్లించగల నిల్వ/ఆస్తి పరుడై కూడా వుండాలి. ఇంటి కోసం చేసిన రుణం వాయిదాలుగా కట్టడంతో బాటు దాడికి సమతూకంలో ఒక ఎల్.ఐ.సి. పాలసీ తీసుకుని దానికి కూడా ప్రీమియంలు చెల్లించుకోగల స్థోమతుగలవాడయి వుండాలి. కాకుండా ఈ రుణానికి అంతమాత్రం 'స్థితి' గల ఒక సహ పూచీదారుని కూడా తన కోసం పూచీ పడి తీసుకురాగల పరపతి, భరోసా [Sound] గల వాడయి వుండాలి. రుణ గ్రహీత తన యిల్లు 'గృహవిత్త' సంస్థకు తనఖాపెట్టడంతో ఈ హామీలు, చెల్లింపులూ పూర్తి చేయడానికి సిద్ధపడగలిగి వుండాలన్నమాట. స్థలంతో కలిసి, 'జి.ఐ.సి' తాను ఇస్తున్న రుణంకన్నా హెచ్చు విలువగల ఆ ఇంటినే తనఖా పెట్టుకుని ఆ పత్రాలే తన వద్ద పెట్టుకున్నప్పుడు ఇలాటి హిరణాక్ష్యపరాలూ, మార్వాడీ వడ్డీ నిబంధనలూ ఎంత ప్రజామోదమో, ఎంత ప్రజాస్వామ్యబద్ధమో శ్రీ దండావతే వంటి సోషలిస్టు అర్థనీతి శాస్త్రకోవిదులే చెప్పాలి.

అంతేకాదు, ఒక గృహస్తు గృహ నిర్మాణం కోసం ఇలాంటి అప్పు తీసుకున్న పాపానికి, ఆ కుటుంబం నవరంధ్రాలూ బిగించి ఆ రుణ పత్రానికి 'కట్టు జీవుల్లా' 'కట్టుబడి' మనుషుల్లా కట్టే పడవేయడం కాదేమో కూడా శ్రీ దండావతేగారే సెలవివ్వాలి.

స్థలం కొనడానికి చేసిన రుణం, మార్జిన్ మనీ చెల్లించడానికి చేసిన రుణం వీటి మధ్య నలిగిపోతూ, కనీసం ఎల్.ఐ.సి. పాలసీనయినా ప్రాణావసర సమయాల్లో కుదువబెట్టుకోడానికి స్వేచ్ఛ లేని ఆ కుటుంబం- సామాన్య, క్రింది మధ్య తరగతి కుటుంబమే అయితే- జీవచ్ఛవాల్లా మిగలడం తప్ప అన్యథా శరణం నాస్తి అనే చెప్పాలి.

కనుకనే శ్రీ దండావతేగారి 'జి.ఐ.సి గృహ విత్త లిమిటెడ్' గృహ నిర్మాణ రుణాలు కలవారికీ, నాలుగు రకాల ఆదాయంలో, నాలుగంకెలపై బడిన ఆదాయంలో కలబోసుకునే టాక్స్ చెల్లింపుదారులకే తప్ప ఇతరులకోసం కాదు కాదనే చెప్పాలి.

-జివియల్

31 ఏళ్లకే మేనేజింగ్ డైరెక్టర్

1987 జూన్ ఇరవయ్యో తేదీన హర్షవర్ధన్ వాయుదూత్ లిమిటెడ్‌కు మేనేజింగ్ డైరెక్టర్ అయ్యాడు. అప్పుడు అతని వయసు ముప్పై ఒక్క సంవత్సరాలు. ఇంత చిన్న వయసులోనే ఒక ప్రభుత్వ రంగ సంస్థకు మేనేజింగ్ డైరెక్టర్ అంటున విశిష్టత మనదేశంలో హర్షవర్ధన్‌కే చెందుతుంది. ఇరవై ఏడేళ్ల వయసులోనే హర్షవర్ధన్ వాయుదూత్ లిమిటెడ్‌కు జనరల్ మేనేజర్ అయ్యాడు.

అరగంటలో ఆరుకోట్లరూపాయల దోపిడీ

పంజాబ్‌లోసూలూడియానాలో వున్న పంజాబ్ నేషనల్ బ్యాంకును 1987 ఫిబ్రవరి పన్నెండవ తేదీన సాయుధులైన పెద్దరిస్టులు దోచుకొన్నారు. ఇరవై అయిదుమంది పెద్దరిస్టులు పోలీసుల వేషంలో వెళ్లి ఆరుకోట్ల రూపాయలను దోచుకొన్నారు. ఈ దోపిడీ కార్యక్రమం పూర్తికావడానికి పట్టుమని అరగంట కూడా పట్టలేదు. ఒక్క తుపాకీ గుండు కూడా పేల్చవలసిన అవసరం కలగలేదు. మనదేశంలో జరిగిన అతి పెద్ద బ్యాంకు దోపిడీ ఇదే.

అత్యధిక నికర లాభం

టాటా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ లిమిటెడ్ 1987-88 వ సంవత్సరంలో 112.15 కోట్లరూపాయల నికరలాభం ఆర్జించి మన దేశంలో రికార్డు సృష్టించింది. అదే ఆర్థిక సంవత్సరంలో 85.56 కోట్ల రూపాయల నికర లాభం సంపాదించి "బజాజ్ ఆటో" రెండవ స్థానం పొందింది.

మన ఆర్థిక వ్యవస్థపై చమురు యుద్ధం ప్రభావం

(నిన్నటి సంచిక తరువాయి)

నానేనికి రెండవపక్క చూస్తే, ఈ ఉత్పత్తులకు సంబంధించిన ఇతర తయారీదారులు అంతగా ఇబ్బందుల పాలవరు. ఉదాహరణకు దేశంలోని ఎమ్.ఇ.జి. తయారీదారులైన ఇతరులే. పాలిస్టర్ ఉత్పత్తులలో ముఖ్యమైనవారు ఎన్.ఓ.సి.ఐ.ఎల్., ఐ.పి.సి.ఎల్., ఇండియా గ్లైకోల్. ఈ ముగ్గురు తయారీదారులలో మొదటి ఇద్దరు స్వంతంగా ఎథిలీన్‌ను తయారుచేయగలరు. ఇండియా గ్లైకోల్ వారు ఎమ్.ఇ.జి. తయారికి నాఫ్ పెట్రోలియం మార్గాన్నే ఎంచుకున్నారు. ఈ క్రొత్త అభివృద్ధికరమైన పంథాలో ఇండియా గ్లైకోల్ వారు మరింత ప్రయోజనం పొందగలరు. ఇదంతా టెక్నలాజికల్ సమస్యలను కూడా అధిగమించటం మీదనే ఆధారపడి ఉంది. ఈ సమస్య అనతికాలంలోనే ఎదురవుతుంది కూడా.

ప్రత్యక్షంగా దెబ్బతినే పరిశ్రమలే కాక, పెట్రోలియం, పెట్రోలియం ఉత్పత్తుల పరపరా నష్టగిల్లడం మూలంగా, ధరలు పెరగడం మూలంగా - వీటికి సంబంధించిన పరిశ్రమలు కూడా శుష్కించిపోతాయి. పెట్రోలు ధర పెరగడంతో రవాణా ఖర్చులు ఇబ్బడిముబ్బడిగా పెరగక తప్పదు. ఈ సమస్య ఉత్పన్నమవటంతో పరిశ్రమలు ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కోక తప్పదు.

పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెరగడంతో పి.వి.సి., హెచ్.డి.పి.ఇ.ల మీద ఆధారపడిన పరిశ్రమలు కూడా సమీప భవిష్యత్తులో కష్టనష్టాలను ఎదుర్కొంటాయి. అంతర్జాతీయ మార్కెట్‌లోని ఆయిల్ రేటు పెరుగుదల ఒక్కటే ఇందుకు కారణం కాదు. సుమారు రెండు మిలియన్‌ల మంది మన దేశస్థులు వివిధ తరహా ఉద్యోగాలలో మిడిల్ ఈస్ట్ దేశాలలో ఉన్నారు. వీరంతా ఏడాదికి అయిదు బిలియన్ల డాలర్లను మన దేశానికి పలు రకాలుగా తరలిస్తారు. (ఇది ఒక అంచనా మాత్రమే) మరి హీనపరిస్థితులు నెలకొంటే, రాబోయే విపత్కర ఒత్తిడుల మూలంగా విదేశీ మారకద్రవ్యం తగ్గే పరిస్థితి ఉంది. మన దేశస్థులు, అందునా తెలుగువారు అనేకమంది రిక్త హస్తాలతో స్వదేశానికి తరలిరావడం ఆగస్టు నెల ఆఖరి వారంలో మనం గమనించే ఉన్నాం.

పెట్రోలియం దిగుమతుల రేట్లు పెరిగి, ఇతర ప్రతికూలమైన పరిస్థితులు ఎదురైతే - దిగుమతులపై విధింపబడిన ప్రభుత్వ కఠిన నిబంధనలు వెనక్కి మరలే అవకాశం ఉంది. ఆర్థిక స్థితిగతులపై ఎటువంటి ఒత్తిడులు లేకుండా సాధ్యమైనంత మెరుగుదల కోసం నియమ నిబంధనలు కొంతమేర సడలవచ్చును.

1990-91 ఆర్థిక సంవత్సరంలో దిగుమతులపై విపరీత ఆంక్షలు మినహాయింపబడతాయి. 1990 ప్రారంభం నాటి పారిశ్రామిక రంగపు అవరోధాలు ఈ ఆర్థిక సంవత్సరంలో సమసిపోతాయి. పరిస్థితుల ప్రాబల్యంతో ఈక్విటీలలో సెకండరీ మార్కెట్ ప్రతికూలంగా కనబడుతుంది. ఆగస్టు మొదటివారం లోనే బాగా తగ్గుముఖం పట్టాయి. బి.ఎస్.ఇ. వద్ద ఇండెక్స్ దరిదాపు వంద పాయింట్లుపడిపోయింది. దీనికి కారణం జూలై 30 న అధికార వర్గాలు విధించిన కఠిన నిబంధనలే. కువైట్ దురాక్రమణకు ముందున్న స్థాయిని తిరిగి చేరుకోవటానికి అవకాశం ఉంది.

ఇండియన్ కార్పొరేట్ జగత్తు స్వర్ణయుగంలోకి ప్రవేశిస్తుందని అతిశయోక్తిగా మనం ఊహించవచ్చు. వంద శాతం పెరిగిన దిగుమతి పెట్రోలియం ధరలలో పారిశ్రామిక ప్రపంచం పెద్దె పెద్ద అంగలు వేస్తూ ముందుకు పోతుందని సూక్ష్మపరిశీలనతో గ్రహించవచ్చు.

ఎలాగైతేనేమి, చాలామంది చిన్న పెట్టుబడిదారులలో, మార్కెట్‌ను పరిశీలించే వారిలో ఈ పరిణామం పట్ల తేలిక అభిప్రాయం ఏర్పడింది. చాలా భాగం - వివిధ స్టాక్ మార్కెట్ గణాంకాలు వారి అంచనాలకు దగ్గరగా రావడమే దీనికి కారణం. అంతే కాదు, జూన్ నెల మధ్యలో ప్రారంభమైన ఆరు వారాల కాలంలో కళ్లు తిరిగేంతగా 300 పాయింట్స్ అధిరోహించటం కూడా ఒక కారణం. ఇటువంటి సమయంలో సగటు పెట్టుబడిదారుడు స్టాక్ మార్కెట్ బలహీనపడుతుందని విశ్వసించటం చాలా కష్టం. ఈ అంశాన్ని మనం అవగాహన చేసుకోవచ్చు. మరి చురుకైన ఇన్వెస్టర్స్ మాటేమిటి?

ఈ రంగంలో భారీ పెట్టుబడిదారులు, అనుభవమున్న స్టాక్ బ్రోకర్లు, మ్యూచువల్ ఫండ్స్‌వారు మొదలైనవారిని చురుకైన ఇన్వెస్టర్స్‌గా పరిగణనకు తీసుకున్నప్పటికీ వాతావరణం ఏటవాలుగానే కన్పించి తీరుతుంది. వాస్తవాన్ని తీసుకుని పరిశీలిస్తే మరో అంశాన్ని గమనించాలి. జూలై 30 వ తేదీన ఎక్స్ఛేంజి అధికార వర్గాలు స్పెక్యులేటివ్ వ్యాపారంపై ఆంక్షలను సడలించారు. బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి వద్ద దాదాపు రికార్డు స్థాయిలో రు. 250 కోట్ల మొత్తం వ్యాపారం జరిగింది.

పబ్లిక్ రంగానికి సంబంధించిన మ్యూచువల్ ఫండ్స్ సెకండరీ మార్కెట్‌లో అద్వితీయమైన విజయం సాధించాయి. స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, మరి అనేక పబ్లిక్ రంగంలోని బ్యాంకులు మ్యూచువల్ ఫండ్స్ విశేషాభివృద్ధికి గాను కష్టపడి చిన్న పెట్టుబడిదారులు నుండి భారీస్థాయిలో సొమ్ము వసూలు చేశారు. 1990 ప్రారంభానికే ఈ మాదిరి ఫండ్స్ బాగా నిలదొక్కుకుని విపరీతంగా సెకండరీ మార్కెట్‌లో పెట్టుబడులు సాధించాయి. గత కొన్నివారాల నుంచి మరికొన్ని బ్యాంకులు పెట్టుబడులు స్వీకరిస్తూనే ఉన్నాయి.

ఈ ఫండ్స్‌లో సమకూరిన కొన్ని వందల కోట్ల రూపాయలను ఈక్విటీలలో పెట్టుబడి పెడతారు. రు. 50 వేల కోట్ల పెట్టుబడి కలిగిన ఈ మ్యూచువల్ ఫండ్స్ వ్యాపార రంగంలో విశేష పాత్ర కలిగి వున్నాయి. ఏమైతేనేం అనేకమంది పెద్ద ప్రమోటర్లు దీనిని అవగాహన చేసుకొన్నారు. కేవలం పెట్టుబడులకు రక్షణ ఉండటం, సరసమైన రేట్లలో పలు కంపెనీల షేర్లను కొనుగోలు చేయటం వంటివి ముఖ్యం కాదు. ఎందుకంటే తరచుగా బహిరంగపరచబడే ధరల కొటేషన్లలో మనం ఊహించలేని కప్పదాట్లు ఉంటాయి.

రానున్న కొద్ది నెలల్లో (1991) మార్కెట్ భవిష్యత్తుకు సంబంధించి సీరియస్‌గా చర్చించదలిస్తే మ్యూచువల్ ఫండ్ నిర్వాహకులు నవ్వులపాలవుతారని ఊహించవచ్చు. మార్కెట్ ఏ సమయంలో ఏ దిశగా పయనిస్తుందో ఖచ్చితంగా ఎవరు నిర్ణయించగలరు. సుదూర భవిష్యత్తులో సద్దామ్ హుస్సేన్ మనం ఊహిస్తున్న రాజకీయ తంత్రాన్ని ఎటాపంచలు చేస్తాడు. మనం రెండు నెలల క్రితమే బి.ఎస్.ఇ. ఇండెక్స్ ఈ సంవత్సరాంతానికి నాలుగంకెలకు చేరుకుంటుందని అభిప్రాయపడ్డాం. అయితే అతి స్వల్ప కాలంలోనే మన ఊహ వాస్తవ రూపం దాల్చింది. ఈ ఏడాది చరమాంకంలో ఇండెక్స్ ప్రస్తుత పరిస్థితికి కాస్త ఎగువనగానో, దిగువనగానో చేరుకుంటుంది కాని, ఇదే పరిస్థితి కొనసాగదు.

ఈనెల 9 వ తేదీన ఆదివారం నాడు అమెరికా, రష్యాల అధినేతలు ముఖాముఖిన చర్చించబోతున్నారు. కువైట్ దురాక్రమణపై తమ తమ అభిప్రాయాలు, ఆలోచనలు కలబోసుకుంటారు. స్టాక్ ఎక్స్ఛేంజీల వాతావరణంపై ఖచ్చితమైన ఇవాలు రాబట్టాలంటే - అమెరికన్లు, అరబ్‌లు కువైట్ మీదకు, సౌదీ అరేబియా రాజ్యం మీదకు యుద్ధం ప్రకటించడానికి సంసిద్ధత వెలిబుచ్చుతారా? లేదా? అన్న మీమాంసతో పశ్చిమ దేశాలవైపుకు చూడవలసిందే. ఈ దేశాలు తమ ఎండిపోయిన ఎడారులలో ప్రపంచం కన్నుకుట్టే అయిల్ నిల్వలను కలిగి ఉన్నాయి.

- శ్రీ వాసవ్య

మంచిమాట

నిద్రించుచున్న గ్రామమును వెల్లువ ముంచివేయునట్లు, బహుకేళ్ళలను, పూవులను నేకరించుటకే తంటాలుపడుచుండు పంచల చిత్తుని మృత్యువు గ్రహించును.

-ధమ్మపదము

తల్లులుకాబోయేవారు సిగరెట్ త్రాగితే?

దుర్వ్యసనాల పక్కన కోరల్లో ఎక్కువ ఇరుక్కొంటే ఇలాంటి సమస్యలు, మళ్ళీ బయటపడే ప్రసక్తి ఉంటుందా? బరోషాలో 1493లో మొట్ట మొదటిసారిగా పొగత్రాగారు. ఇంకో మూడేళ్ళలో 500 సంవత్సరాలు నిండిన సందర్భంలో వేడుక కూడా చేసుకోబోతున్నారు. క్రమేణా మగవారితోపాటు ఆడవారూ పొగత్రాగుతున్నారు. 1960లో ప్రపంచంలో మగవారిలో నగరాలలో, ఆడవారిలో నాలుగవంతు మంది పొగత్రాగగా, ఇప్పుడు ఆడవారిలో పొగత్రాగే వారి సంఖ్య మగవారికి అంటే మగవారితో అన్ని విషయాల్లో ఎలాగున్నా ఈ విషయంలో సమానంగా త్రాగుతున్నారు. ముఖ్యంగా పట్టణవాసులు, పదిమందున్న ఆడవారే ఎక్కువగా పొగత్రాగేవారి లిస్టులో ఉన్నారు.

వీరి మూలంగా తల్లులకు కలిగే అనారోగ్యం పిండశిశువుల పుట్టబోయే పిల్లల ఆరోగ్యం తప్పనులేదు. పొగత్రాగేవారి (శ్రీ శేరా భుజుమిల) [illegible] పెట్టుకోవటాలు, పుట్టబోయే పిల్లలకు [illegible] ఉండాల్సిన [illegible] మరణించటం, [illegible] పుట్టిన [illegible] మరణించటం, కొన్ని సందర్భాల్లో ఎక్కువ [illegible] ఉండడం పొగపీల్చటం తగులుతుంది. గర్భిణి స్త్రీలు, పొగత్రాగిన [illegible] పరిశోధకులు, కోచ్, కెనడా, పాలస్తీనా, బల్గేరియా [illegible] అనే ప్రదేశాల్లో [illegible] రేడియో ఇంక్యూబేటర్లు, [illegible] పిండాలు, [illegible] మాత్రపిండాలు, ఎముకల నిర్మాణం, మూత్రపిండాలు, [illegible] పిల్లలు, [illegible] తగ్గిపోతాయి. [illegible] తల్లులు [illegible] పొగత్రాగితే [illegible] పిల్లలు [illegible] ఉంటారు. [illegible] చూచి [illegible] ఎక్కువ [illegible] ఉపయోగం [illegible] పొగత్రాగేవారి [illegible] పిల్లలు [illegible] పుట్టిన [illegible] పిల్లలు [illegible] పిల్లలు [illegible] పిల్లలు

మదన్‌లాల్ స్టీల్ వర్కర్లపైతప్పుడు కేసులు

హైదరాబాద్, సెప్టెంబరు 14: బొల్లారం వద్ద వున్న మదన్‌లాల్ స్టీల్ యాజమాన్యం అక్రమచర్యలు ఖండిస్తూ ఎ.ఐ.సి.టి.యు. ఒక ప్రకటన చేసింది. అందులో శ్రీ విక్రమకుమార్ ఇలా వివరించారు.

"గత 5 మాసాలుగా 65 మంది కార్మికుల అక్రమ తొలగింపులకు నిరసనగా మెదక్ జిల్లా పారిశ్రామికవాడలోని మదన్‌లాల్ స్టీలు కార్మికులు శాంతియుతంగా నిరవధిక సమ్మె చేస్తూ సంఘటితంగా పోరాడుతున్నారు. సమ్మెను విచ్ఛిన్న చేయటానికి అనేక విధాలుగా మదన్‌లాల్ స్టీలు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ మనోహర్‌లాల్ గావించిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. సంగారెడ్డి కార్మికశాఖ సహాయాధికారి దగ్గర కేసు కన్సిలేషన్లలో కొనసాగుతున్నది. ఈ పరిస్థితిని ఎదుర్కోలేని యాజమాన్యం జిన్నారం పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ కె.ఎం.ఖాన్, నర్సాపూర్ పోలీస్ సబ్-ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎం.వి. రెడ్డిలకు లక్షల రూపాయల డబ్బు ఇచ్చి యాజమాన్యం లొంగదీసుకున్నది. బొల్లారం సర్పంచ్ శ్రీ వి.ప్రతాప్‌రెడ్డి, అతని అనుచరగూండాలు శ్రీ మల్లారెడ్డి ఇతర వ్యక్తులతో కుమ్మక్కై మదన్‌లాల్ స్టీల్ ఫ్యాక్టరీలో కార్మిక సంఘం లేకుండా చేయాలనే కుట్రతో యాజమాన్యం పోలీసుల స్థానిక సర్పంచ్ గూండాలు సంయుక్తంగా సిగ్గువిడిచి కార్మికులపై దాడిచేయటం, వేధించటం కొనసాగిస్తున్నారు. యాజమాన్యం సెక్యూరిటీ గార్డులలాగ జిన్నారం పోలీసులు వ్యవహరిస్తున్నారు. లంచానికి బానిసయైన ఎస్.ఐ.కె.ఎం. ఖాన్ నర్సాపూర్ సి.ఐ. ఎం.వి.రెడ్డి, యాజమాన్యం సొంతమనుష్యులుగా వ్యవహరిస్తున్నారు.

తమ ఉద్యోగాలకోసం పోరాడుతున్న ఈ కార్మికులపై 147, 148, 307, 324, 149 మొదలగు ఐ.పి.సి. కేసులను నమోదు చేశారు. నేటి వరకు కోర్టు ద్వారా బెయిల్ దొరకకుండా పోలీసులు తీవ్ర ప్రయత్నాలు గావిస్తున్నారు.

స్థానిక సర్పంచ్ అతని గూండాలు గావించిన దాడులపై వ్రాతపూర్వక ఫిర్యాదులు ఇచ్చినా అరెస్టు చేయక, కేసు నమోదు చేయక శ్రేక్షకుల పాత్ర వహించిన పోలీసులు ఏ కారణం లేకుండానే యాజమాన్యం డబ్బులకు లొంగి కార్మిక సంఘ కార్యకలాపాలను అరెస్టులు, కేసులు, దాడులు గావించుటద్వారా భయానక వాతావరణాన్ని సృష్టించి, కార్మికుల ఐక్యతను విచ్ఛిన్న పర్చాలనే కుట్రతో ఈ అరెస్టులు గావిస్తున్నారు. పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చినా వివిధమైన చర్య తీసుకోకపోవటం శోచనీయం.

యాజమాన్యంతో మిలాఖత్ అయి కార్మికులకు వ్యతిరేకంగా దాడులు గావిస్తున్న జిన్నారం పోలీస్ ఎస్. శ్రీ కె.ఎం.ఖాన్, నర్సాపూర్ సి.ఐ. శ్రీ ఎం.వి.రెడ్డి మరియు బొల్లారం సర్పంచ్ వి.ప్రతాప్‌రెడ్డి అతని గూండాల చర్యలను ఎ.ఐ.సి.టి.యు. రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది.

ఈ విషయంలో పోలీసు ఉన్నతాధికారులు మౌనం వీడి తమ క్రింద స్థాయి పోలీసుల చట్ట వ్యతిరేక కార్యకలాపాలను, కార్మిక సంఘ ఉద్యమాలలో జోక్యంను అరికట్టి నర్సాపూర్ సి.ఐ, జిన్నారం ఎస్.ఐ.లపై తక్షణమే తగిన విచారణ జరిపి చర్య తీసుకోవలసిందిగా ఎ.ఐ.సి.టి.యు. రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేస్తున్నది.

మదన్‌లాల్ మేనేజింగ్ డైరెక్టర్‌ను తక్షణమే అరెస్టు చేసి 307 క్రింద కేసు నమోదుచేయాలని, అతనికి తొత్తుగా వ్యవహరిస్తున్న స్థానిక బొల్లారం సర్పంచ్ వి. ప్రతాపరెడ్డి అతని గూండాలను అరెస్టు చేయాలని ప్రభుత్వానికి ఎ.ఐ.సి.టి.యు. రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేస్తున్నది. అరెస్టు అయిన మదన్‌లాల్ స్టీలు కార్మిక నాయకులను బేషరతుగా విడుదల చేసి, అక్రమ పోలీసుకేసులను ఉపసంహరించవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.

ఈ విషయంలో ప్రభుత్వం పోలీసు ఉన్నతాధికారులు ఏవిధమైన చర్య తీసుకోని యెడల సెప్టెంబర్ 17 నుండి 22 వరకు రాష్ట్ర సచివాలయం ముందు పికెటింగ్, ధర్నాలు ఎ.ఐ. సి.టి.యు. నిర్వహిస్తుందని హెచ్చరిస్తున్నాము."

న్యాయసహాయం

కరీంనగర్, సెప్టెంబర్ 14:(నవవార్త) కరీంనగర్‌లో ఈ నెల 7వ తేదీన జిల్లా సెషన్స్ జడ్జి అధ్యక్షతన న్యాయసహాయ సంఘం సమావేశమై 3 కేసులను పరిష్కరించింది.

జమ్మికుంట మండలం బావిలాల గ్రామానికి చెందిన అప్పాదాలికి సివిల్ కేసు క్రింద 100 రూపాయలు, కొట్నపల్లి మండలంలోని సోయన్నపల్లి గ్రామ నివాసి యామ మల్లయ్యకు 200 రూపాయలు షేక్ మొహినుద్దీన్‌కు 150 రూపాయలు న్యాయసహాయంక్రింద మంజూరు చేశారు.

మంత్రివర్గవిస్తరణలో ఎస్.సి,ఎస్.టిలకు అన్యాయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 14: రిజర్వేషన్లపై చిచ్చు రగులుతున్న సమయంలో ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డి మంత్రివర్గాన్ని విస్తరించి తనకులస్తులకే పెద్దపీట వేసి అనేక కీలకశాఖలు తన వద్ద వుంచుకొని ఎస్.సి, ఎస్.టి వారికి కనీసం ఒక్కరికైనా క్యాబినెట్ హోదా కల్పించకపోవడం విచారకరమని ఐక్యయువజన సమాఖ్య రాష్ట్రకమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్.యాదగిరి నేడొక ప్రకటనలో ఆరోపించారు.

గత 5000 సంవత్సరాలనుండి ఎస్.సి, ఎస్.టి, బి.సి.లు అగ్రకులపెత్తందార్ల, భూస్వాములచేత అణచబడ్డారని, వారికి ప్రభుత్వాలు రిజర్వేషన్లు కల్పిస్తే కొందరు స్వార్థపరులు ఆందోళనలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

పైలట్ ఫ్యాక్టరీకోసం ప్రభుత్వసంకల్పం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబరు 14: మంగళగిరి పైర్డ్ ఫ్యాక్టరీ నిర్మాణం కార్యరూపం దాల్చేందుకు గట్టికృషి జరుగుతున్నదని రాష్ట్ర ఆర్థిక, రవాణాశాఖల మంత్రి శ్రీ కె. రోశయ్య వెల్లడించారు.

నగరంలోని 13 సిటీ రూట్లలో 16 బస్సులను ప్రవేశపెట్టే కార్యక్రమాన్ని గురువారం విద్యాధరపురం డిపో వద్ద లాంచనంగా ప్రారంభిస్తూ, ఆర్.టి.సి. మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ హెచ్.జె. దొర ఇటీవల విదేశాల్లో ఈ ప్లాంట్‌ను గూర్చి చర్చలు జరిపారని, ఇన్నాళ్ళు నివాదంగా ఉన్న పథకాన్ని నిజం చేయాలన్నది తమ లక్ష్యం అని ఆయన చెప్పారు.

34 లక్షల జనాభాకు పెరిగిన రాష్ట్ర రాజధాని నగరానికి సర్క్యులర్ రైలు మార్గం కోసం ప్రయత్నించినా వెలించేట్లు కన్పించలేదని, అందుకు ప్రత్యామ్నాయంగా "లైట్ రైల్వే పథకం" పరిశీలనలో వున్నదని, దీనిపై మనిపాలో శ్రీ దొర చర్చలు జరిపారని, అక్కడ ఇటీవలే ఈ పథకం అమలులోనికి తేబడిందని శ్రీ రోశయ్య చెప్పారు.

గల్ఫ్ సంక్షోభంతో జపాన్ సహా అనేక దేశాలు ఎక్కడ పెట్టుబడి పెట్టేందుకు వీలున్నదా అనే ప్రయత్నాల్లో ఉన్నాయని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని భారతదేశం ప్రయత్నిస్తున్నదని ఆయన వివరించారు.

రాజధానికి సర్క్యులర్ రైలు

జాతీయ రవాణారంగంలో ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ అన్ని విషయాల్లో అగ్రభాగాన వున్నదని, ఇంధన పొదుపులో పేలలను పాటించడంలో, అధిక వినియోగశక్తిని సాధించడంలో మనం ముందున్నామని, ఇందుకు ఆర్.టి.సి. సిబ్బంది, కార్మికులు అభినందనీయులని ఆయన అన్నారు.

విజయవాడ బస్‌స్టేషన్ కాంప్లెక్స్‌కు 23న ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేస్తారని శ్రీ రోశయ్య చెప్పారు.

92లో వచ్చే కృష్ణా పుష్కరాలను దృష్టిలో వుంచుకొని, నగర పాలకసంస్థ, రాష్ట్ర ప్రభుత్వము కలసి ఇప్పటి నుంచే ఒక పథకాన్ని రూపొందించి అమలు పరచడానికి కృషి చేస్తాయని ఆయన చెప్పారు.

నగరంలోని బైపాస్ జాతీయ రహదారిని తక్షణం బాగుపరుస్తామని ఆయన తెలియజేశారు.

ఎక్కడ ఏ తగాదా వచ్చినా, అరికి భార్యా భర్తల మధ్య కలహం వచ్చినా ఆర్.టి.సి. బస్సు ఆ కోపాగ్నికి గురవుతూ వున్నదని ఆయన ఆందోళన వెలిబుచ్చారు. జరిగిన నష్టం భారమంతా ప్రజలపైన పడుతుందనేది అందరూ గుర్తించాలని ఆయన ఎత్తిచూపారు.

ఆర్.టి.సి. రీజనల్ మేనేజరు శ్రీ ఎం. మల్లన్న స్వాగతం పలుకుతూ జనవరి 1న వర్తార్తి జాతీయం చేసి 194 బస్సులు ప్రవేశపెట్టామని, త్వరలో వాటిసంఖ్య 220కి పెంచగలిగామని చెప్పారు.

శాసనసభ్యుడు శ్రీ ఎం.కె. బేగ్ అధ్యక్షత వహించారు. పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి విద్య, మేయరు డా. శంకర్, పోలీసు కమిషనర్ శ్రీ వి. భాస్కరరెడ్డి ప్రసంగించారు.

కంప్యూటర్ ట్రైనింగ్ కేంద్రాన్ని శ్రీమతి విద్య ప్రారంభించారు.

కమ్యూనిటీబావులపథకం ఎం.ఒ.ఒ.లకువప్పగించాలి

హైదరాబాద్, సెప్టెంబరు 14: రంగారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ స్థాయీ సంఘం సభ్యులు కమ్యూనిటీ ఇరిగేషన్ బావుల పథకం అమలును మండల అభివృద్ధి అధికారులకు వప్పగించాలని సూచించారు. సంఘ సమావేశం 11న జరిగింది. ఈ సూచనలను జిల్లా అభివృద్ధి సమీక్షామండలి సమావేశం ఎదుట వుంచగలమని కలెక్టరు శ్రీ రామలక్ష్మణ్ పామీ ఇచ్చారు.

ప్రజాపరిషత్ వైర్మన్ శ్రీ దేవేందర్ మాట్లాడుతూ 29 ఇరిగేషన్ బావులకు రు. 709 వేలు ఖర్చయిందని తెలిపారు.

జీవనధార పథకం క్రింద మంజూరైన 27 బావులకు రు. 434 వేలు ఖర్చయిందని చెప్పారు. అన్ని మండలాలలో 1500 ఇండ్లు సమానంగా పంపిణీ చేయాలని సభ్యులు కోరారు. మోమిన్‌కలాన్ గ్రామం వద్ద క్రొత్త ఇండ్ల కాలనీ నిర్మాణం బాధ్యత చేపట్టవలసిందిగా ఎం.ఎల్.ఎ. శ్రీ చంద్రశేఖర్ కలెక్టరును, వైర్మన్‌ను కోరారు.

పశుసంవర్ధకశాఖ కార్యకలాపాలు ఈ సమావేశం సమీక్షించారు.

గ్రామీణబ్యాంకుసిబ్బంది సమ్మెనిర్ణయం

ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల సిబ్బంది సంఘం ఈ నెల 20న వచ్చే నెల 29న తమ డిమాండ్ల సాధనకు సమ్మె చేయాలని నిశ్చయించాయి. రాష్ట్రశాఖ సమావేశాలు అక్టోబర్ 7న జరపాలని తీర్మానించారు. 1500 మంది ప్రతినిధులు పరిశీలకులు పాల్గొంటారు.

బ్యాంకుఅధికారుల కోర్కెలదినోత్సవం

అఖిలభారత బ్యాంకు అధికారుల సమాఖ్య పిలుపుమేరకు అనుబంధ సంఘాల ఆధ్వర్యాన ఈ నెల 7న ప్రధాన, డివిజనల్, ప్రాంతీయ కార్యాలయాల ఎదుట ప్రదర్శనలు జరిగాయి. యాజమాన్య ప్రతినిధులకు మహజర్లు సమర్పిస్తూ తమ కోర్కెలు వివరించారు.

అధికారులకు పింఛను పథకం అమలు చేయాలని కార్యదర్శి శ్రీ అనంతకృష్ణారావు కోరారు.

టి.వి.పిక్చర్‌ట్యూబ్ ఉత్పత్తిదారులకునష్టం

ఎల్.పి.జి. కేటాయింపుల తగ్గింపు వలన టి.వి. పిక్చర్ ట్యూబ్ ఉత్పత్తిదారులకు చాలా నష్టం వాటిల్లుతున్నది. "పల్సినా" సంస్థ ఒక ప్రకటనలో ఈ విషయమై పలుమార్లు అభ్యర్థన సంపడం జరిగిందని తెలిపింది. దేశంలో కర్మాగారాలు కెపాసిటీ మేరకు తయారుచేయలేని స్థితిలో గ్లాస్‌షెల్స్, పిక్చర్ ట్యూబ్స్ దిగుమతులు తప్పనిసరి కాగలవని సూచించింది.

పుట్టపర్తిఉషశ్రీ లేనిలోటు తీరనిది

ఆలేరు, సెప్టెంబర్ 14: సరస్వతీపుత్ర, మహాకవి, బహుభాషా వేత్త సాహితీ విమర్శకులు పుట్టపర్తి నారాయణాచార్యుల అస్తమయం తెలుగు సాహిత్యానికి తీరనిలోటు అని ప్రముఖ కవి శ్రీ తిరునగరి అన్నారు. శివతాండవం, పెనుగొండ లక్ష్మి, షాజీ వంటి కావ్యాలు ఆంధ్ర సాహిత్యంలో అనర్ఘరత్నాలని ఆయన అన్నారు. ఉషశ్రీ రామాయణ, భాగవతాలను సరళవచనంలో వ్రాశారని, తన సుమధుర కంఠంతో రేడియో ప్రసంగాలు చేశారని, ఆయనను ఆంధ్రప్రజలు చిరకాలం గుర్తుంచుకుంటారని, కథా రచయితగా నవలాకర్తగాకూడా ఆయన లబ్ధి ప్రతిష్ఠులని, ఆయన మరణంపట్ల శ్రీ తిరునగరి ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.

వనపర్తిలో తాపీకార్మికుల మహాసభ

వనపర్తి, సెప్టెంబరు 14:(నవవార్త) తాపీ కార్మికుల సమగ్ర చేతనాలు భద్రత గురించి డిమాండ్లపై ధర్నా జరగనున్నట్లు మహబూబ్‌నగర్ జిల్లా వనపర్తి పట్టణ తాపీ కార్మికుల రెండవ మహాసభలో తీర్మానించారు.

ఈ సభకు తాపీ కార్మికుల సంఘం అధ్యక్షులు శ్రీ చిర్ల చంద్రయ్య అధ్యక్షత వహించారు. వనపర్తి తాపీ కార్మిక సంఘాన్ని రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘానికి అనుబంధం చేయాలని సమావేశంలో తీర్మానించారు.

సంఘం ప్రారంభమైననాటినుండి కార్మికుల యజమానుల మధ్య అవగాహన పెంపొందినదని, సమస్యలు సామరస్యంగా పరిష్కరించామని వారు తెలుపుతూ కార్మికులకు తిరుగులేని ఐక్యత కావాలని శ్రీ చంద్రయ్య తెలిపారు. అనంతపురం వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టారు.

తాపీ కార్మికులకు ప్రమాదాలు జరిగితే సంఘసభ్యులంతా కలసి సహాయసహకారాలు అందిస్తున్నట్లు కార్యదర్శి శ్రీ చిలుక బాలస్వామి చెప్పారు.

తాపీ కార్మికులకు పారిశ్రామికంగా గుర్తించాలని సమగ్రచేతనం గురించి చట్టం చేయాలని తీర్మానించారు.

అలాగే శ్రీ చంద్రయ్య చిలుక బాలస్వామి అధ్యక్ష, కార్యదర్శులుగా తిరిగి ఎన్నికయ్యారు.

వె.బ. తరగతుల ఉద్యోగుల సంక్షేమ సంఘం

హైదరాబాద్, సెప్టెంబరు 14: ఆంధ్రప్రదేశ్ వె.బ. తరగతుల ఉద్యోగుల సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం 8 ఉదయం ప్రెస్‌క్లబ్‌లో జరిగింది. శ్రీ పి. సుందరయ్య అధ్యక్షత వహించారు. మండల్ కమిషన్ నివేదికను అమలుపరచాలని నిర్ణయించినందుకు శ్రీ వి.పి.సింగ్‌ను అభినందించారు.

నూతన అధ్యక్షులుగా శ్రీ కె. శ్రీరాములుమూర్తి, కార్యదర్శిగా శ్రీ ఎ. పద్మనాభయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ముఖ్యశాఖల్ని గుప్పెట పెట్టుకోవడం ముఖ్యమంత్రికి తగదు

మిర్యాలగూడ, సెప్టెంబర్14: రాష్ట్రమంత్రి వర్గ సభ్యులకు శాఖల కేటాయింపులు పరిశీలిస్తే రాష్ట్రంలో అధికారం కేవలం ముఖ్యమంత్రి డాక్టరు యమ్. చెన్నారెడ్డి గుప్పిట్లో ఉందనేది అర్థమవుతుందని అనలు పరిపాలన అనేదివుందా అనిపిస్తుందని తెలుగుదేశం పార్టి నల్గొండజిల్లా ప్రచారసభ్యుడు శ్రీ సి.డి. రవికుమార్ అన్నారు. స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారం కేంద్రీకరించుకొని నియంతృత్వ పోకడలను అనుసరిస్తున్నారని కీలకమైన శాఖలను తనవద్దే ఉంచుకొని నామమాత్రంగానైన మంత్రులకు అధికారం లేకుండా పరిపాలనసౌలభ్యంకోసం వారికి కీలకమైన శాఖలను కేటాయించకుండా తనవద్ద వుంచుకొనుట ప్రజాస్వామ్య విరుద్ధమని ఆయన అన్నారు. ప్రజాస్వామ్యం మంత్రులకు కీలకశాఖలను కేటాయించి వారిపై పర్యవేక్షించాల్సిన ముఖ్యమంత్రి అన్ని శాఖలు తన గుప్పిట్లో పెట్టుకొనుట శోచనీయమని ఆయన అన్నారు.

గ్రామాధికారులను అక్టోబరు రెండు నుండి నియమించడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించి తిరోగమన చర్యగా వర్ణించారు. గత ప్రభుత్వం దుకాణాలన వారికి సారాయిపేలం వల్ల నిరుద్యోగ ఉద్యోగులకు ఉపాధి కల్పించిదని పాలన పద్ధతిని తిరగతోడడంవల్ల బడా వ్యాపారులే సారావ్యాపారంపై గుత్తాధిపత్యం సాగించి నిరుద్యోగ యువకులకు అవకాశందొరకకుండా పోతుందని, పాతపద్ధతిని కొనసాగించాలని ఆయన కోరారు.

కరీంనగర్‌లోపార్క్, ఈతకొలను ఏర్పాటు

కరీంనగర్, సెప్టెంబరు 14: కగీంనగర్‌లో పార్కు, ఈతకొలను ఏర్పాటుకు విద్యార్థినుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని శాసనసభ్యుడు శ్రీ జగపతిరావు తెలియచేశారు.

ఇటీవల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్. విద్యార్థులతో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమానికి ఆయన విచ్చేసారు. విద్యార్థులు వివిధ ప్రాంతాలలో 5000 మొక్కలను నాటారు. ఈ వనమహోత్సవ ముగింపు సమావేశంలో జిల్లా పరిషత్ వైర్మన్ శ్రీ సుద్దాల దేవయ్య, మున్సిపల్ వైర్మన్ శ్రీ దేవేందర్‌రావు, జిల్లా కలెక్టర్ శ్రీ ప్రభాకర్, పి.థామస్, జాయింట్ కలెక్టర్ శ్రీ అరవిందరెడ్డి తదితరులు పాల్గొనగించారు. ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీ కె.శంకరాచారి, నెహ్రూ యువక్ కేంద్రం కో- ఆర్డినేటర్ కుమారి విజయరావు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీ సింగమరాజు, రోటరీ క్లబ్ అధ్యక్షులు శ్రీ ముకేశ్ చంద్ర, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆదోనిఆర్ట్సు-సైన్సు కాలేజిబంద్

ఆదోని, సెప్టెంబర్ 14: రిజర్వేషన్లకు వ్యతిరేకంగా, అనుకూలంగా విద్యార్థులు అలజడి ఉన్నందున ముందు జాగ్రత్త ఆదోని ఆర్ట్సు-సైన్సు కాలేజి అక్టోబరు 2 వరకు బంద్ చేసినట్లు తెలిసింది. సెకండరీ పాఠశాలలు యధావిధిగా నడుస్తున్నాయి.(కం)

వాసవీకో-ఆపరేటివ్ స్టోర్సు

అనంతపురంలోని శ్రీ వాసవీ కో-ఆపరేటివ్ స్టోర్సు కార్యవర్గం అధ్యక్షుడు: మేడా సుబ్రహ్మణ్యం, కార్యదర్శి: వై.సత్యనారాయణ, సహాయకార్యదర్శి: ఆర్. మల్లశ్‌గుప్త, డైరెక్టర్లు:కోవూరి రామయ్య, ఇ.అశ్వర్థనారాయణగుప్త.

రెవిన్యూసర్వీసెస్ అసోసియేషన్ కార్యవర్గం

ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అనంతపురం జిల్లా పెనుగొండ రెవిన్యూ డివిజన్ శాఖ నూతన కార్యవర్గం.

అధ్యక్షుడు:ఎస్.ఎ.రహిమాన్, అసోసియేట్ అధ్యక్షుడు:ఎం.రత్నపాల్, ఉపాధ్యక్షుడు :ఎస్.బాబ్‌జాన్, కార్యదర్శి:జె.వరప్రసాదరావు, సంయుక్త కార్యదర్శి:బి.భోగన్న, కోశాధికారి:జి.ప్రభాకర్ బాబు. మరో 10 మందిని ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లుగా, 5 గురిని జిల్లా కౌన్సిలర్లుగా ఎన్నుకొన్నారు.

తిరునగరికి పలువురిప్రసంశలు

ఆలేరు, సెప్టెంబర్ 14: గుండాల జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగుపండితునిగా పనిచేసి ఇటీవల కొల్లూరుకు బదిలీ అయిన శ్రీ తిరునగరికి ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామ ప్రజలు సాదరంగా వీడ్కోలు చెప్పారు. ఈ నెల 7న జరిగిన సభకు ప్రధానోపాధ్యాయులు శ్రీ వై.రాంరెడ్డి అధ్యక్షత వహిస్తూ శ్రీ తిరునగరి ఉత్తమ ఉపాధ్యాయుడేకాక ప్రముఖకవి కావడం వలన గుండాల పాఠశాలకు ప్రత్యేకమైన గుర్తింపు వచ్చిందన్నారు. విద్యార్థులలో కవితారచన సాహిత్యవ్యాసంగం వారి ప్రోత్సాహంవల్లనే ఏర్పడిందన్నారు. సర్పంచ్ శ్రీ కొంపల్లి రాజేశం మాట్లాడుతూ శ్రీ తిరునగరి బదిలీవలన ఆయనకు సౌకర్యం కలిగినా తమకు నష్టమే జరిగిందన్నారు. శ్రీయుతులు టి.రాములు, కె.రాములు, కె.సుభాష్ రెడ్డి, టి.గోపాల్‌రెడ్డి, ఎస్.సత్యనారాయణ, శ్రీ నయీమ్ అహ్మద్ మొదలగు విద్యార్థులు మాట్లాడారు. శ్రీ తిరునగరి తమపై తీర్మియత చూపిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

లబ్ధిదారులు622మంది

నిర్మల్, సెప్టెంబరు 14: నిర్మల్ నియోజకవర్గంలోని పదహారు గ్రామాలకు చెందిన 622 మందికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రుణాల మాఫీ లాభాన్ని పొందుతున్నారని నిర్మల్ రైతు సేవా సహకార సంఘం అధ్యక్షులు మదనంతరావ్ తెలిపారు. 622 మంది తీసుకొన్న 24,21,114 రూపాయలు, మాఫీ జరుగుతుందని ఆయన అన్నారు. వీరిలో ఎస్.సి, ఎస్.టి వారు 150 మంది వరకు ఉన్నారని ఆయన పేర్కొన్నారు.

బీదవిద్యార్థులకు ఉచితపుస్తకాలపంపిణీ

వనపర్తి, సెప్టెంబరు 14:(నవవార్త) మహబూబ్ నగర్ జిల్లా వనపర్తి వీర శైవ సమాజానికి చెందిన బీద విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేసినట్లు వనపర్తి వీరశైవ సమాజ కార్యదర్శి శ్రీ ఎం.మల్లికార్జున్ చెప్పారు. అలాగే ప్రతిసంవత్సరం వీర శైవ బీద విద్యార్థులకు పుస్తకాలతోపాటు స్కాలర్‌షిప్‌లు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నామని, అవకాశాన్ని వీర శైవ బీద విద్యార్థులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. (కం)

సర్వేయర్‌పై దౌర్జన్యం

రైల్వేకోడూరు,సెప్టెంబరు 14నవవార్త) ఓబులవారిపల్లె మండల పరిధిలోని రాష్ట్ర గనులసంస్థ (ఎ.పి.ఎం.డి.సి.) లో సర్వేయర్‌గా పని చేస్తున్న లోకనాథంపై గత గురువారం కొందరు వ్యక్తులు దాడిచేసినట్లు ఓబులవారిపల్లె పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు అందింది. సర్వేయర్ లోకనాథం రాష్ట్ర గనులు అభివృద్ధిసంస్థదైన ఎ.పి.ఎం.డి.సి. హద్దులు నిర్ణయించడంవల్ల గిట్టని వారు ఇలా దాడికి పాల్పడినట్లు తెలిసింది. ఈ చర్యను నిరసిస్తూ ఎ.పి.ఎం.డి.సి. సిబ్బంది తమ కార్యాలయంలో విధులను బహిష్కరించారు. ఓబులవారిపల్లె పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తుసాగిస్తున్నారు. (కం)



విజయ్‌కుమార్ చిత్రప్రదర్శనలో వరకట్న సమస్య మొదలయిన చిత్రరూపాలు

నేటి సమాజదర్పణం, విజయ్‌కుమార్ చిత్రాలు

మిర్యాలగూడ, సెప్టెంబరు 14: సామాజిక పరిస్థితులకు అద్దంపడుతూ, అసమానతల్లో నలుగుతున్న ప్రజల సమస్యల్ని తనచిత్రలేఖనం పెయింటింగ్స్ ద్వారా తెలియచేస్తున్న చిత్రకారుడు శ్రీ విజయ్‌కుమార్ గురుపూజోత్సవం సందర్భంగా మిర్యాలగూడ జూనియర్ కళాశాలలో తను చిత్రించిన పెక్కు చిత్రాలను ప్రదర్శించారు. 'వరకట్న సమస్య' చేనేత కార్మికుల ఆత్మహత్యలు అక్షరాన్యత పల్లెజీవితం, ప్రకృతిదృశ్యాలు అంశాలతో పలుచిత్రాలను చిత్రించి అనేకచోట్ల ప్రదర్శించానని శ్రీ విజయ్‌కుమార్ తెలిపారు.

చదువుకుంటూ చిత్రకళపై ఆసక్తి వున్న విద్యార్థులకు అవకాశంగా 'కళా నికేతన్' స్థాపించానని, దాని ద్వారా బ్యాచ్‌కి 30 మంది విద్యార్థినీ, విద్యార్థులకు చిత్రకళ నేర్పుతున్నానని ఆయన చెప్పారు.

ప్రతివిద్యార్థి ఐదుగురిని విద్యావంతులుగా చేయాలి

ఆదోని, సెప్టెంబర్14: రిజర్వేషన్లకు అనుకూలంగా, వ్యతిరేకంగా ఉద్యమాలు సాగుతున్నప్పటికి ఆదోని ఆర్ట్సు-సైన్సుకాలేజి విద్యార్థులు అక్షరాన్యత దినోత్సవాన్ని మనంగా జరపగలిగారు. ప్రతి కాలేజి విద్యార్థి కనీసం ఐదుమందిని అక్షరాస్యులుగా చేయాలని వక్తలు పిలుపునిచ్చారు.

ఆర్ట్సు-సైన్సు కాలేజికి చెందిన జాతీయసేవాపథకం, వయోజన విద్యా ప్రోగ్రాం సంయుక్త ఆధ్వర్యాన అంతర్జాతీయ అక్షరాన్యత సంవత్సరాన్ని పురస్కరించుకొని అక్షరాన్యత దినోత్సవాన్ని పాటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలుహాలులో ఏర్పాటైన సభకు యం.యల్.ఎ. శ్రీ రాయచోటి రామయ్య అధ్యక్షత వహించారు. వయోజన విద్యా ప్రోగ్రాం అధికారి శ్రీ మిట్నాల రామమూర్తి అధ్యాపనం పలుకుతూ, ప్రపంచంలోని అక్షరాన్యత, నిరక్షరాన్యతగల దేశాలను గురించి తెలియచేస్తూ అంతర్జాతీయ అక్షరాన్యత సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రతి విద్యావంతుడు మరోకరిని అక్షరాస్యునిగా చేయాలని అన్నారు. శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ సౌజన్యంతో ఆదోనిలో 5 వయోజనకేంద్రాలు ఏర్పాటు అయ్యాయని, ప్రతి కేంద్రమందు 30 వయోజనులు విద్యను అభ్యసిస్తున్నారని, వయోజనులు వారి వృత్తిలో నిపుణత సాధించుకోటాన్కి దైనందిన వ్యవహారాలు రాజకీయ పరిజ్ఞానం పెంపొందుటకు వయోజన విద్య అవసరమని, జాతి అభివృద్ధి సంక్షేమం ఆజాతి ప్రజల విద్యపై ఆధారపడి ఉందని అన్నారు.

అక్షరాన్యత దినోత్సవం పురస్కరించుకొని ప్రతి విద్యార్థి మరొకరికి విద్యదానం చేసి అజ్ఞానాన్ని పారద్రోలాలని, వయోజన విద్య ముఖ్యంగా స్త్రీలకు ఎంతో అవసరమని, ఒక స్త్రీ విద్యావంతురాలైతే కుటుంబమంతా విద్యావంతులు అవుతారని సామాజిక స్పృహ, కాలుష్య నివారణ, కుటుంబసంక్షేమం నేర్పాలని, ఇందులో అని సంచందసంస్థలు పాల్గొనాలని కాలేజి ఆర్థికశాస్త్ర అధ్యాపకులు ఆచార్య ఎ.సి. చంద్రమౌళి పిలుపునిచ్చారు.

రి-వాల్యూయేషన్ తేదీని పొడిగించండి

నందికొట్కూరు, సెప్టెంబరు 14: శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ వారు గత సంవత్సరం ఏప్రిల్‌లో నిర్వహించిన డిగ్రీ మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థుల రిజల్స్, మార్కుల జాబితాలు చాలా ఆలస్యంగా కళాశాలలకు పంపారు. నందికొట్కూరు డిగ్రీ కళాశాల విద్యార్థులకు మార్కుల జాబితాలు అందకముందే రీవాల్యూయేషన్ తేది ముగిసిపోయింది. దీనితో విద్యార్థులు దిక్కుతోచక సతమతమవుతున్నారు. బాగావ్రాసిన సబ్జెక్ట్‌లో పెయిల్ కావడం లేదా చాలా తక్కువ మార్కులు రావడం జరిగిన విద్యార్థులు నిరాశచెందుతున్నారు. అందువల్ల విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో వుంచుకొని రీ-వాల్యూయేషన్ తేదీని పొడిగించాలని ఎ.ఐ.ఎస్.ఎఫ్. నాయకులు శ్రీ పి.ఇమామ్ సాహెబ్, శ్రీ ఎం.చంద్రశ

...మండల్ కమిషన్‌కు అనుకూలంగా ఎస్.ఎఫ్.ఐ. సచివాలయం వరకూ ఊరేగింపు జరిపిన దృశ్యం.

జిల్లా కేంద్రాల్లో సంగీతకళాశాలలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్14:

గ్రామీణస్థాయి నుండి సాంస్కృతిక రంగంలో పురోగతిని సాధించిన నాడే దేశం సంపూర్ణంగా సాంస్కృతిక రంగంలో అభివృద్ధి చెందినట్లవుతుందని రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాలశాఖ మంత్రి డాక్టర్ గీతారెడ్డి అన్నారు.

శుక్రవారం నాడిక్కడి జవహర్‌లాల్ నెహ్రూ టెక్నికల్ యూనివర్శిటి కేంద్ర కార్యాలయ ఆవరణలో "జాతీయస్థాయిలో సాంస్కృతిక విధానం" అనే అంశంపై ప్రాంతీయ గోష్ఠిని ఆమె ప్రారంభించారు. కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలోని సాంస్కృతిక వ్యవహారాలశాఖ నిర్వహించిన ఈ ప్రాంతీయ సదస్సులో ఆంధ్ర, కేరళ రాష్ట్రాలకు చెందిన సుమారు 80 మంది ప్రతినిధులు హాజరైనారు.

ఈ సదస్సులో మంత్రి శ్రీమతి గీతారెడ్డి ప్రారంభోపన్యాసం చేస్తూ నగరాలు, పట్టణాలు ఒక మేరకు సాంస్కృతిక రంగంలో పురోగతి సాధిస్తున్నప్పటికీ పల్లెప్రాంతాలు మాత్రం ఆశించిన ఫలితాలు ఇవ్వడంలేదని అన్నారు.

భారతీయ విశ్వవిద్యాలయాలు దేశంలోని జిల్లా కేంద్రాలలోనైనా ఒక సంగీత, నృత్యకళాశాలను ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు.

గ్రామీణప్రాంతాల్లో మంచి నైపుణ్యం ఉన్న కళాకారులు ఉన్నారని వారికి తగినట్లుగా ప్రోత్సాహం లభించకపోవడంతో వారి ప్రతిభను చూపలేకపోతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. విభిన్న భాషా, ప్రాంతీయ సంస్కృతులను ప్రతిబింబింపజేయగల ఒకే ఒక సాధనమైన సాంస్కృతికరంగాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతోనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతి ఏటా కోటిరూపాయలు ఖర్చుచేస్తుందని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాష్ట్రంలో పది సంగీత, నృత్య కళాశాలలను ప్రభుత్వం నడుపుతుందని శ్రీమతి గీతారెడ్డి తెలిపారు.

సాహిత్య అకాడమి పునరుద్ధరణ

1983 లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం రద్దుచేసిన సాహిత్య అకాడమీని ప్రస్తుత

గీతారెడ్డి సూచన

రాష్ట్ర ప్రభుత్వం పునరుద్ధరిస్తుందని రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాలశాఖ మంత్రి శ్రీమతి గీతారెడ్డి తెలిపారు. సాహిత్య అకాడమిని పునరుద్ధరిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి గతంలో హామీ ఇచ్చారని, ముఖ్యమంత్రి ఇచ్చినహామీ నిలబెట్టుకొనేందుకు సిద్ధంగానే ఉన్నారని ఆమె వివరించారు. కాగా ఆ గోష్ఠిలో కేంద్ర సాంస్కృతిక వ్యవహారాలశాఖ కార్యదర్శి శ్రీ భాస్కర్ గోపి, రాష్ట్రప్రభుత్వ సాంస్కృతిక కార్యదర్శి శ్రీ ఎస్.కె. పచౌరి, నాగపూర్‌లోని దక్షిణ మధ్య ప్రాంతీయ సాంస్కృతిక కేంద్రం డైరక్టర్ ప్రొఫెసర్ కమలాకర్ ఎస్. తదితరులు హాజరైనారు.



ఆందోళనలో భాగంగా రక్తదానం చేస్తున్న రిజర్వేషన్ వ్యతిరేక ఉద్యమ కార్యకర్త.

పారామిలటరీదళాలు: కేంద్రంహామీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14:

రాష్ట్రంలో నక్సలైట్ల హింసాకాండను ఎదుర్కోవటానికి 5 బెటాలియన్ల పారామిలటరీ దళాల్ని పంపించవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన అభ్యర్థనకు ప్రాధాన్యత ఇచ్చి పరిశీలిస్తామని కేంద్రం హామీ యిచ్చింది. శుక్రవారం రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డి కేంద్ర హోంమంత్రి శ్రీ ముఫ్తీ మహ్మద్ సయీద్‌ను కలుసుకుని హామీ పొందారు.

రాష్ట్రంలో నక్సలైట్ల హింసాకాండను ఎదుర్కోవటానికి కేంద్రప్రభుత్వం పూర్తి సహాయసహకారాల్ని ఇవ్వగలదని హోంమంత్రి హామీ ఇచ్చినట్లు శుక్రవారం విడుదలైన అధికార ప్రకటన వెల్లడించింది. అదనపు పారామిలటరీ బలగాలతోపాటు ఆయుధాల్ని, మందుగుండు సామగ్రికూడా ఇవ్వవలసినదిగా డా.రెడ్డి హోంమంత్రిని అభ్యర్థించారు. ప్రత్యేకంగా బొగ్గుగనుల ప్రాంతంలో హింసను అణిచివేయవలసినదిగా హోంమంత్రి డా. రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

తీవ్రవాదుల ప్రాబల్యం ఉన్న ప్రాంతాలలో వారి కార్యకలాపాల్ని అదుపుచేయటానికి ప్రభుత్వం చేపట్టిన దశలవారీ కార్యక్రమాల్ని గురించి శ్రీ చెన్నారెడ్డి హోంమంత్రికి వివరించారు.

గత 6 నెలల కాలంలో భూమిలేని నిరుపేదలకు 1 లక్షా 50 వేల ఎకరాల్ని రాష్ట్రప్రభుత్వం పంపిణీచేసినట్లు ఈ అధికారప్రకటన తెలిపింది.

హిందూముస్లింనాయకుల ప్రతిపాదనకు ఒ.కె.

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14:

రామజన్మభూమి-బాబ్రీమసీదు సమస్యకు సామరస్యపూర్వకమైన పరిష్కారాన్ని కనుగొనేందుకు కంచి శంకరాచార్య, ప్రముఖ ముస్లింనాయకులు చేసిన "యిచ్చి పుచ్చుకునే" ప్రతిపాదనను ప్రభుత్వం ఆమోదించింది.

సయ్యద్ అహ్మద్‌బుఖారీ సహా ముస్లిం నాయకులు, కంచిశంకరాచార్య చేసినట్లు వెలువడిన ప్రకటనలను హర్షిస్తున్నాము. సంప్రదింపులద్వారా పరిష్కారానికి ప్రభుత్వం తీసుకొనే సరికొత్త చొరవకు ఈ ప్రకటనలు నాందీ కాగలవని ప్రభుత్వం పేర్కొంది.

బీడీకార్మికులకు10వేల ఇళ్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 14:

రాష్ట్రంలో బీడీ కార్మికుల కోసం సుమారు పదివేల ఇళ్లను నిర్మించటానికి ప్రభుత్వం సంకల్పించిందని కార్మిక ఉపాధికల్పనాశాఖమంత్రి శ్రీ జె.చిత్తరంజన్‌దాస్ తెలిపారు. ఈ మేరకు త్వరలోనే తాము కేంద్రప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని శ్రీ చిత్తరంజన్‌దాస్ తెలిపారు.

సచివాలయంలో శుక్రవారంనాడు పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ శ్రీ చిత్తరంజన్ పైవిధంగా పేర్కొనారు. కేంద్ర ఎక్సైజ్‌శాఖ ఒక బీడీకి 30 పైసల చొప్పున 1986 నుంచి సెస్సు వసూలు చేస్తున్నదనీ, ఆమేరకు కేంద్రం వద్ద 6.19 కోట్లు వుందనీ, ఆ డబ్బుతోనే గృహనిర్మాణ కార్యక్రమం చేపడతామని ఆయన వివరించారు. ఈ ఇళ్ళను రు.5 వేల సబ్సిడీతో ఒక వడ్డతిన, వెయ్యి రూపాయల సబ్సిడీతో తొమ్మిది సంవత్సరాలలో వడ్డీ లేకుండా రుణమిచ్చే మరో వడ్డతిన నిర్మిస్తామని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రంలో 5,959 బీడీల తయారీకేంద్రాలున్నాయనీ, 2,31,979 మంది బీడీ కార్మికులున్నారని ఆయన పేర్కొంటూ బీడీ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు నిన్న తాను యాజమాన్యాలతో, కార్మిక సంఘాలతో చర్చలు జరిపానన్నారు.

బీడీకార్మికులకు పి.ఎఫ్, గ్యాట్యుటెల్లింపులలో చొరవ తీసుకుంటామని ఆయన తెలిపారు. కేంద్రం వద్ద వున్న సెస్సు నిధులతో బీడీ కార్మికులకు సంక్షేమపథకాలు, వైద్యశాలలు, పాఠశాలలు క్రమక్రమంగా నిర్మిస్తామని ఆయన తెలిపారు.

బీడీలు, చుట్టలకు సంబంధించిన చట్టాలను పటిష్టవంతంగా అమలుపరచటానికి తన అధ్యక్షతన అధికారులతో, అనధికారులతో కూడిన కమిటీని ముఖ్యమంత్రి ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు.

ప్రస్తుతం మంత్రులయిన శ్రీ షబ్బీర్ అలీ, శ్రీ ఎం. నర్సింహారెడ్డి, శాసనసభ్యులు శ్రీమతి అరుణ, శ్రీ వీరారెడ్డి ఇందులో సభ్యులుగా వున్నారని ఆయన చెప్పారు.

రాష్ట్రంలోవున్న 7 కార్మికవిభాగాలలోని అధికారుల పనితీరును తాను శాసనసభ సమావేశాలనంతరం సమీక్షిస్తానని మంత్రి చెప్పారు.

వ్యవసాయ కూలీల సమస్యలను పరిష్కరించేందుకు, కనీసవేతనాలను నిర్ధారించేందుకు నవంబర్ మొదటివారంలో తాను హైదరాబాద్‌లో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

మంత్రిజానీబాడీగార్డు, కానిస్టేబుల్ ఘర్షణ

గుంటూరు సెప్టెంబరు 14: (నవవార్త): రాష్ట్రమంత్రి శ్రీ జానీ బాడీగార్డుకు ట్రాఫిక్ కానిస్టేబుల్‌కు ఘర్షణ జరగడంతో పట్టణంలో కొంతసేపు ట్రాఫిక్ నిలిచిపోయింది. గాంధీపార్కులో గురువారం రాత్రి బహిరంగసభ ముగిసే సమయంలో మంత్రి బాడీగార్డు ఒక లిఫ్టులో పార్కువద్దకు వస్తుండగా ట్రాఫిక్ పోలీసులు నిలిపివేసారు. వాహనాల రాకపోకలకు ఈ రోడ్డు అనుమతించవద్దని సి.ఐ. ఆదేశాలు ఇచ్చినట్లుకానిస్టేబుల్ చెప్పడంతో బాడీగార్డు సంయమనంకోల్పోకుండా తాను మంత్రి బాడీగార్డనని చెప్పకొని లిఫ్టు ముందుకు తీసుకెళ్లాడని తెలిసింది.

ఈ సందర్భంగా ఇరువురి మధ్య వర్షణ జరిగిందని, మంత్రి బాడీగార్డు రివాల్వర్ బయటకు తీసారని, ఇరువురు కలయబడ్డారని, ప్రత్యక్షసాక్షులు తెలిపారు. ఈ సమయంలో మరికొందరు పోలీసులు పార్కువద్దకు వెళ్లి ఎస్.ఐ. సహాయం కోరారు. ఇదే సమయంలో శ్రీ జానీ వర్గీయులు కొందరు విషయం తెలుసుకొని పోలీసులు నడిచాలని నినాదాలు ఇచ్చారు. ఆ రోడ్డు మీద వెళ్లే సిటీబస్సులను, ఇతర వాహనాలను బలవంతంగా నిలిపివేసారు. ఇదే సమయంలో సి.ఐ. శ్రీ నాగరాజు అక్కడికి చేరుకోగా మంత్రి బాడీగార్డు తనపై దౌర్జన్యం చేసాడని కానిస్టేబులు ఫిర్యాదు చేసారు. అయితే అక్కడ ఏర్పడిన పరిస్థితిని చూసి తమ కానిస్టేబుల్ దౌర్జన్యం చేసినట్లుగా ఫిర్యాదు చేయమని జానీ వర్గీయులను కోరారు.

సభలు-సమావేశాలు

విశ్వసాహితి ఆధ్వర్యాన జస్టిస్ కె.పున్నయ్య అభినందనసభ. శ్రీ పాతుకూచి సాంబశివరావు అధ్యక్షత వహిస్తారు. శ్రీ ఆర్.వి.ఆర్.చంద్రశేఖరరావు వైస్‌ఛాన్సలర్, ఓపెన్ యూనివర్సిటీ ముఖ్యతిథిగా పాల్గొంటారు.

15నరైల్వేపనివారల సమాఖ్యవార్షికసమావేశం

హైదరాబాద్, సెప్టెంబర్ 14:

దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ 21వ వార్షిక జనరల్ కౌన్సిల్ సమావేశాలు 15 నుంచి 17 వరకు విజయవాడలో జరుగుతాయి. శ్రీయుతులు సుందరేశన్, నాయుని నరసింహారెడ్డి ప్రసంగిస్తారు. శ్రీ జె.పి.చౌటిగల్గొంటారు. శ్రీ కె.ఎస్.ఎన్.మూర్తి అధ్యక్షత వహిస్తారు.

భోపాల్‌లో "కవిభారతి"

భోపాల్, సెప్టెంబర్ 14:

రెండవ భారతీయ కవి సమ్మేళనం 'కవి భారతి' గురువారం ఇక్కడ ప్రారంభమైంది. ఈ కవిసమ్మేళనం ప్రతి మూడు సంవత్సరాలకొకసారి జరుగుతుంది. భారత్ భవన్ నిర్వహించిన ఈ మూడు రోజుల సమ్మేళనంలో పంజాబ్, అస్సామీ, ఒరియా, ఉర్దూ, తమిళ, గుజరాతి, తమిళ్, సంతాలీ, మరాఠీ, మళయాళం భాషకు చెందిన యువకవులు పాల్గొన్నారు. మొదటి 'కవి భారతి'ని భారత్ భవన్ 1987 మార్చిలో నిర్వహించింది.

శీనయ్య "రాజీనామా" కురంగంసిద్ధం!

నెల్లూరు, సెప్టెంబరు 14: (నవవార్త): రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి తన మంత్రి పదవికి రాజీనామా చెయ్యడానికి రేపో మాపో నిర్ణయాన్ని గైకొనేలోతున్నట్లు అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ప్రస్తుత మంత్రి వర్గంలో తానే సీనియర్ అని శ్రీ శ్రీనివాసులురెడ్డి ప్రకటించుకొన్నా, ఆయనకు జూనియర్‌లకు కూడా ఇవ్వని పశు సంవర్ధకశాఖ (పాడి పరిశ్రమాభివృద్ధి లేకుండా) చేటాయించి ఆయన్ను అవమానించారని ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డిపై శ్రీ శీనయ్య అనుయాయులు కారాలు, మిరియాలు నూరుతున్నారు. శ్రీ శ్రీనివాసులురెడ్డిని తన మంత్రి పదవికి రాజీనామా చెయ్యమని వారు తీవ్ర వత్తిళ్లు ప్రారంభించినట్లు తెలిసింది. శ్రీ శ్రీనివాసులురెడ్డి తనకు తిరిగి ఇచ్చిన మంత్రి పదవి బాధ్యతల్ని షిరిడీ వెళ్లి శ్రీ సాయిబాబా దర్శనం అనంతరం చేపట్టాలని నిశ్చయించుకొన్నారు. ఆయన తన షిరిడీ యాత్ర పూర్తి చేసుకొని మంగళవారం రాజధానిలో కాలుపెట్టారు. మంత్రి పదవి బాధ్యతలు చేపట్టకుండానే, జరిగిన అవమానానికి మంత్రి పదవికి రాజీనామా చెయ్యమని ఆయన అనుయాయులు కొందరు శాసనసభ్యులు పట్టుపడుతున్నట్లు తెలియవచ్చింది.

శ్రీ శీనయ్య జరిగిన అవమానానికి క్రుంగిపోయి మనస్తాపనతో రాజీనామా సమర్పించనన్నంతనే పూపాలు బలం కావడంతో ఎత్తుకు పై ఎత్తుగా ఏకంగా శ్రీ శ్రీనివాసులురెడ్డికే మంత్రివర్గం నుంచి ఉద్వాసన పలికించాలని ముఖ్యమంత్రి మొదిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ విషయమై ఆయన ఢిల్లీలోని అధిష్ఠానవర్గం నాయకులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు కొన్నివర్గాల ద్వారా తెలిసింది.

తాను "చండ శాసనుడు"గా శ్రీ శీనయ్యను తొలగించి చెరగని ముద్రవేయించుకోవాలని శ్రీ చెన్నారెడ్డి తపోతపాలుడి పోతున్నట్లు ఆయన అధిష్ఠాన వర్గంలో జరుపుతున్న మంతనాల్ని బట్టి విదితమవుతుంది. మొన్నటి మంత్రివర్గ విస్తరణ సమయంలోనే శ్రీ శీనయ్యకు ఉద్వాసన ఉంటుందని రాజకీయ పరిశీలకులు చేసిన పూహాగానాలు కొద్దిలో తప్పి శ్రీ శీనయ్యకు ఎందుకు పనికి రాని దున్నపోతుల, ఎద్దుల శాఖను కేటాయించి నిజమయ్యాయి. శ్రీ శీనయ్య ఈ పదవిలో వున్నా సాధారణ శాసనసభ్యుడుగా వున్న ఒకటే అన్న తీరులో ఆయనకు మంత్రి పదవి శ్రీ చెన్నారెడ్డి కట్టబెట్టారు. శ్రీ రాజీవ్ గాంధి శీనయ్యను మంత్రివర్గం నుండి తొలగించరాదని పట్టుబట్టిన కారణంగా, శ్రీ రాజీవ్ గాంధి మాట కాదనలేక మంత్రి పదవి శీనయ్యకు ఇస్తూ పరోక్షంగా శ్రీ చెన్నారెడ్డి కక్ష తీర్చుకున్నట్లు శ్రీ శీనయ్యకు లభించిన మంత్రి పదవి చెప్పకనే చెబుతుంది.

జరిగిన పరాభవాని, తట్టుకోలేని మట్టుగాగా భావిస్తున్న శ్రీ శీనయ్య రాజీనామా సమర్పించడానికి నిర్ణయం గైకొన్నట్లు ఆయన అనుయాయులు చెప్పడాన్ని బట్టి తెలుస్తోంది. శ్రీ శీనివాసులు రెడ్డి శ్రీ రాజీవ్ గాంధిని కలుసుకొని, చర్చించి ఆ తర్వాత తన రాజీనామా సమర్పించే యోచన వున్నట్లు కొందరు చెబుతున్నారు. ఒకప్పుడు ముఖ్యమంత్రిగా శ్రీ చెన్నారెడ్డి పాలనను ఎండగట్టి రాష్ట్రంలోనే తనకంటూ ఒక ప్రత్యేక పొందారు. ఇప్పుడు శ్రీ చెన్నారెడ్డితో సఖ్యతగా వుంటూ ముఖ్యమంత్రి కావడానికి తన వంతు కృషి చేసి చెన్నారెడ్డికి అత్యంత ఆప్తులుగా వున్నారు. పి.సి.సి. అధ్యక్షులుగా శ్రీ చెన్నారెడ్డి నియామకం జరగడానికి అప్పట్లో శ్రీ శీనయ్య కృషి ఎంతైనా వుంది.

ఈ విధంగా ఒకప్పుడు శ్రీ చెన్నారెడ్డికి బహిరంగ ప్రత్యర్థి అయిన శ్రీ శ్రీనివాసులురెడ్డి, తిరిగి ఇప్పుడు ఆ ప్రత్యర్థి స్థానాన్నే ఎన్నుకుంటాడా అన్నది ప్రశ్నగా మిగిలివుంది. అప్పట్లో శ్రీ చెన్నారెడ్డిని ముఖ్యమంత్రిగా తొలగించడానికి ప్రధాన కారణమైన శ్రీ శీనయ్య ఇప్పుడు శ్రీ చెన్నారెడ్డి ముఖ్యమంత్రి పదవి తొలగించడానికి కారణభూతుడవుతాడా అన్నది కూడా ప్రశ్నగానే వుంది. శ్రీ శ్రీనివాసులు రెడ్డి రాజీనామా చెయ్యడం జరిగితే, రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి పరిపాలనా తీరుపై పార్లమెంటు సభ్యులు శ్రీ వై.ఎస్. రాజశేఖరరెడ్డి రగిల్చిన శ్రీ చెన్నా అసంతృప్తి కుంపటికి తగు సహకారం అందిస్తాడేమోనని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఏదిఏమైనా శ్రీ శ్రీనివాసులురెడ్డి రాజీనామా ఇవ్వడం అంటూ జరిగితే ప్రస్తుత ప్రభుత్వానికి కొంత తలనొప్పి తప్పదన్నది స్పష్టంగా కనిపిస్తున్నది.

జిల్లాస్థాయి నాటిక పోటీలు

నంద్యాల, సెప్టెంబరు 14: (నవవార్త)

నంద్యాల ఆర్యవైశ్య సంఘం వారు దసరానవరాత్రుల సందర్భంగా జిల్లాస్థాయిలో పాటలు, నాటికలు, ఏకపాత్రాభినయాలపోటీలు నిర్వహిస్తున్నట్లు నంద్యాల వైశ్య యువజన సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. పాండురంగయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ పోటీలలో పాల్గొనదలచినవారు ఈ నెల 16వ తేదీ లోపల తమపేర్లను వైశ్య యువజనసంఘ హనుమ క్రియేషన్స్ వారి సహకారంతో నిర్వహిస్తున్నట్లు శ్రీ పాండురంగయ్య తెలిపారు.

బీవరేజెస్‌కార్పొరేషన్ కార్మికుల ఉద్యమంఉధృతం

హైదరాబాద్, సెప్టెంబర్ 14:

బీవరేజెస్ కార్పొరేషన్ క్యాజువల్ కార్మికులకు పర్మినెంటు చేయవలసిందిగా కోరుతూ బీవరేజెస్ కార్పొరేషన్ వర్కర్స్‌యూనియన్ ప్రధానకార్యదర్శి వి.బాల్‌రాజు ఈనెల 10వ నుండి ఆమరణనిరాహారదీక్ష జరుపుతున్నారు. ఇదే సమస్యపై జూలై 12 నుండి ధర్నాలు, రిలే నిరాహారదీక్షలు చేయడం జరిగినది. ఆగస్టులో లేబర్ కమీషనర్ సమక్షంలో జనరల్ మేనేజర్ వెంకటరత్నం వర్కర్లసమస్యలను ఆగస్టు 31 లోపుగా తీరుస్తామని వ్రాతపూర్వకంగా హామీ నివ్వడం జరిగినది. కాని సమస్యలు పరిష్కారంకాలేదు. అందుకని రాష్ట్ర వ్యాప్తంగా కార్యవర్గ సమావేశం అనంతరం ఉద్యమాన్ని ఇంకా ఉధృతం చేయదలచుకున్నామని ఉపప్రధాన కార్యదర్శి శ్రీ కె.వీరస్వామి తెలిపారు.

నిర్వాసితులకుభద్రతామండలివరం

(1వ పేజీ తరువాయి)

రంగా వుందని ఇరాక్ చెబుతూనే వుంది. అయితే తన సైన్యాన్ని పోషించుకోవడానికే ఇరాక్ ప్రథమ ప్రాధాన్యం యిస్తోంది" అని ఆయన అన్నారు.

ఇరాక్‌కు ఆహారాన్ని నౌకలద్వారా సంపేముందుగా స్వతంత్రులైన నివులులు ఇరాక్, ఆక్రమిత కువాయిట్‌లలో ప్రజలు నిజంగా కడగండ్ల పాలవుతున్నారనే విషయాన్ని నిర్ధారించాలని మండలి తన తీర్మానంలో నిర్దేశించింది.

అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థకానీ, మరే యితర మానవసేవాసంస్థకానీ ఆహారాన్ని సంపిణీచేయాలని లేదా ఆహార సంపిణీని పర్యవేక్షించాలని యీ తీర్మానంలో వివరించారు.

అమెరికా, సోవియట్ యూనియన్, బ్రిటన్, ఫ్రాన్స్, ఫిన్లండ్, కెనడాలు ప్రతిపాదించిన యీ తీర్మానానికి చైనా, కొలంబియా, ఇథియోపియా, ఐవరీకోస్ట్, మలేషియా, రుమేనియా, జైరే అనుకూలంగా ఓటు చేయగా, క్యూబా, ఎమెన్ వ్యతిరేకంగా ఓటు చేశాయి.

క్యూబా తన స్వంతతీర్మానాన్ని ప్రతిపాదించింది. దానిలో మానవతాదృక్పథంతో పనిచేయవలసిన పరిస్థితులకు విస్తృతనిర్వచనం యిస్తూ ఇరాక్, కువాయిట్‌లలోని పౌరులకు అపారంగా ఆహారపదార్థాల సరఫరాకు అవకాశం కల్పించింది. అయితే ఆ తీర్మానం ఆమోదం పొందడానికి అవసరమైన 9 కనీస ఓట్లు కూడా రాలేదు. క్యూబా, చైనా, ఎమెన్ మాత్రమే దానికి అనుకూలంగా ఓటు చేయగా అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, ఫిన్లండ్, కెనడా వ్యతిరేకించాయి. మిగిలిన వారు ఓటింగ్‌లో పాల్గొనలేదు. యుద్ధసమయంలో శత్రుదేశ పౌరులకు తిండికేకుండా మాడ్చడం అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధమని, ప్రస్తుతం పౌరులను నిర్బంధంగా ఆహారసరఫరా సాగించడమే మానవతాపూర్వక చర్య అని క్యూబా రాయబారి రికార్డో అవార్కన్ వాదించారు.అయితే ఆ తీర్మానం వీగిపోయింది.

ప్రస్తుతం మండలి ఆమోదించిన తీర్మానం ప్రకారం ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి జేవియర్ పెరెజ్ డిక్యూలర్ సమితి సంస్థలు, యితర మానవసేవాసంస్థల ద్వారా ఇరాక్ ఆక్రమిత కువాయిట్‌లలో ఆహారానికి తీవ్ర కొరతవుందా అనే విషయాన్ని నిర్ధారించుకుంటారు.

మసాచ్‌ట్యాకి వద్ద రాస్తారోకో జరుపుతున్న ఎబివిపి విద్యార్థులు

15 మంది అరెస్ట్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 14:

నగరశివారులోగల రామాంతపూర్‌లో శుక్రవారం ఉదయం జరుపవర్గాల మధ్య జరిగిన ఘర్షణలో నగరంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా 144 సెక్షన్ విధించారు.

రామంతపూర్ సంఘటనలో బాధ్యులైన 15 మంది వ్యక్తులను అరెస్టుచేసినట్లు ఎస్.పి. శ్రీ బి.కమల్ కుమార్ తెలిపారు

రంగారెడ్డిజిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ బి.కమల్‌కుమార్ కథనం ప్రకారం రామంతపూర్ ప్రాంతంలో ఇటీవల నెలకొల్పిన వినాయకవిగ్రహ ఏర్పాన్ని గురువారం రాత్రి ఆర్.డి.వో. తన సిబ్బందితో వెళ్లి తొలగించారు. శుక్రవారం ఉదయం విషయాన్ని తెలుసుకొన్న ఆ ప్రాంతపు హిందువులు కొందరు ముస్లిం వ్యక్తికి చెందిన చెప్పల దుకాణాన్ని దగ్ధం చేశారు. అది చాలదన్నట్లు మసీదును కూడా దగ్ధం చేసేందుకు ప్రయత్నించారు.

సమాచారం అందిన వెంటనే హైదరాబాద్ రేంజి డిఐజి శ్రీ చిత్తూరు కోటేశ్వరరావు రంగారెడ్డి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ బి. కమల్‌కుమార్, అదనపు పోలీసు సూపరింటెండెంట్ శ్రీ నర్సింహారెడ్డి తన సిబ్బందితో వెళ్లి గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

పరిస్థితి సమీక్షించేందుకు వక్ఫ్ మంత్రి శ్రీ షబ్బీర్ అలీ, ఎం.ఐ.ఎం పార్టీ శాసనసభ్యులు శ్రీ అహ్మదుల్లాఖాన్ సంఘటన స్థలాన్ని సందర్శించారు. ప్రస్తుతం పరిస్థితి ప్రశాంతంగా వుందని పోలీసులు తెలిపారు.

ఇది ఇలా వుండగా రామంతపూర్ సంఘటనకు స్పందించి కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు చార్మినార్ ప్రాంతంలో రాళ్లురువ్విసట్లు తెలిసింగి. పుకార్లు లేవడంతో తూర్పుమండలం ఎస్.పి. శ్రీ ఆర్. సీతారామారావు పర్యవేక్షణలో కాచిగూడా ఎ.సి.పి. శ్రీ సి.వి.సుధాకరరావు పర్యవేక్షణలో పోలీసుబందోబస్తు ఏర్పాటుచేశారు.

మధ్యంతర ఎన్నికల్లో బోఫోర్స్

(1వ పేజీ తరువాయి)

గిపోయింది. నైతికంగా పునరుజ్జీవనం పొందింది. తప్పకుండా సమాచారం అందించిన బారత్ అధికారులు ఎవరో తెలుసుకోవటానికి దర్యాప్తు జరిపించవలసిన ప్రధాని శ్రీ వి.పి.సింగ్ ఆ పనిచేయకపోవటంతో ఆయనదక్ష నైతికంగా తిరోస్కృతమైంది.

అమితాబ్ నిర్దోషి అని కోర్టులో నిర్ధారణ అయిన తరువాత విడుదల అయిన ఆయన మొదటి చిత్రం "అజ్‌కా అర్జున్" బాక్స్ ఆఫీసువద్దలు కొడుతున్నది. అజ్‌కాఅర్జున్ దర్శకుడు శ్రీ కె.సి.బొకాడియాకు దర్శకుడిగా ఇది మొదటి చిత్రం. హీరో గత నాలుగేళ్ళుగా ఫ్లాప్‌హీరో. అయినా చిత్రం మహాత్తర విజయం సాధించటానికి కారణం హీరో నైగల ఆరోపణలు అసత్యాలని తేలిపోవటం.

చిత్ర విజయంపై వ్యాఖ్యానిస్తూ శ్రీ అమితాబచన్ అన్న మాటలు గమనార్హం. *నటుడి వ్యక్తిగత జీవిత ప్రభావం అతడి వృత్తిపై వుంటుందని నేను ఎన్నడూ విశ్వసించలేదు.* అందువల్లనేనా ఇటీవలి చిత్రాలు అంత బాగా అడకపోవటానికి కారణం బోఫోర్స్ అని ఎన్నడూ అనుకోలేదు. కోర్టులో నేను నిర్దోషినన్న విషయం నిరూపణ అయిన తరువాత వెలువడిన అజ్‌కా అర్జున్ బ్రహ్మాండమైన విజయం సాధించటం చూచిన తరువాత నీ అభిప్రాయాన్ని గురించి పునరాలోచన చేయవలసి వుంటుందనుకుంటాను. అయినా ఈ విజయం కాకతాళీయం కావచ్చునన్న అనుమానం నాకు ఇంకా వుంది. కాకతాళీయం అనే మాట అమితాబచన్ నమ్రతను మాచిస్తున్నదేకాని అంతెలు చూస్తే ఇది కాకతాళీయం కాదన్న మాటను నిర్ధారిస్తున్నాయి. ఉదాహరణకు దాదాగిరీ చిత్రం కనూళ్ళు బొంబాయిలో మొదటివారం 75 శాతం, రెండవవారం 50 శాతం మాత్రమే. అదే అజ్‌కా అర్జున్ చిత్రం గాంధీ వర్గాలలో విడుదల అయినా మొదటివారం 99.8 శాతం, రెండవవారం 87.17 వసూలు చేయగలిగింది. ఢిల్లీలో ఈ చిత్రం మొదటివారం నూటికి నూరు శాతం, రెండవవారం 96 శాతం వసూలు చేసింది. మిగిలిన అన్ని కేంద్రాలలోనూ పరిస్థితి ఇదే. ఈ చిత్రం-ఇప్పటికే ఒక్క బొంబాయిలోనే రు.60 లక్షలకు పైగా వసూలు చేసింది.

బోఫోర్స్ దెబ్బ ఎంత పెద్దదెబ్బో అమితాబచన్‌ను చూస్తే విదితమౌతుంది. అమితాబచన్‌ను అదుపాజ్ఞాలనికి కృంగదీసిన బోఫోర్స్ శతఘ్ని అతడు నిర్దోషి అని నిరూపణ అయిన వెంటనే అకాశానికి ఎగిసింది. ఇది చిత్రసీమకు సంబంధించి

ఇక రాజకీయరంగానికి సంబంధించి బోఫోర్స్ శతఘ్ని శ్రీ రాజీవ్‌గాంధీని, ఆయన నాయకత్వానగల కాంగ్రెస్‌ను ఎంత పెద్ద దెబ్బతీసిందో అందరికీ తెలుసు. రేపు లోక్తల్లో ఆయన పేరులేదని నిరూపణ అయినప్పుడు ఆయన హిమాలయోత్తుంగ శిఖరాలను తిరిగి చేరుకోవటం సంగతి అలా వుంచి బోఫోర్స్ శతఘ్ని ఎవరిని దెబ్బతీస్తుందో ఎవరికీ తెలియదు. జనతాపార్టీ నాయకుడు శ్రీ సుబ్రహ్మణ్యస్వామికి అందిన సమాచారం ప్రకారం బోఫోర్స్ ముడుపులు ముట్టినవారిలో కొంతమంది ప్రస్తుత పాలకపక్షం సభ్యులు అయిన అంతటితో ఆగలేదు. "గత 9 నెలల్లో లండన్, న్యూయార్క్‌లు సందర్శించిన నేషనల్ ఫ్రంట్, మిత్రపక్షాల నాయకుల హోటల్ బిల్లులు ఎవరు చెల్లించారో తెలుసుకోవాలి" అన్నారు.

ఇటీవల ఇండియాటుడేలో పత్రికా ప్రచురించిన తాజా సమాచారంవల్ల బోఫోర్స్ బేరసారాల్లో ప్రస్తుత వాణిజ్య మంత్రి, అప్పటి విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ అరుణ్ నెహ్రూకు ప్రధానపాత్ర వు

సినిమా ముచ్చట్లు

పీపుల్స్ ఎన్‌కౌంటర్

ఉషాకిరణ్ మూవీస్ పతాకంపై ఎ.మోహన్‌గాంధీ దర్శకత్వంలో రామోజీరావు నిర్మిస్తున్న "పీపుల్స్ ఎన్‌కౌంటర్" చిత్రం షూటింగ్ సెప్టెంబర్ 5వ తేదీన అరకువ్యాలీ-అనంతగిరి పరిసరాల్లో ప్రారంభమైంది. వినోద్‌కుమార్, సంధ్య మీద మొదటిషాట్ పాటతో ప్రారంభించి తీశారు. నృత్యదర్శకులు రఘురాం పాట చిత్రీకరణకు దర్శకత్వం వహించటంతోపాటు ఈ చిత్రంలో ఒక ప్రత్యేక పాత్రనుకూడా పోషిస్తూ ఒక వన్నెపేశంలో పాల్గొన్నారు.

ఈ చిత్రంలో మొత్తం ఆరు పాటలు, రెండు సాంగ్ బిట్స్ రికార్డింగ్ పూర్తి చేసుకొని మొత్తంస్క్రిప్టు చేతిలో పెట్టుకొని షూటింగ్ ప్రారంభించారు. ఇది ఉషాకిరణ్‌కి ప్రొడక్షన్ నెం-29, తెలుగులో 18వ చిత్రం. ఇది సినిమాస్కోప్‌లో నిర్మిస్తున్న మొదటి చిత్రంకూడా.

"పీపుల్స్ ఎన్‌కౌంటర్" కథావరంగాను, ఆర్టిస్టుల దృష్టితోను నిర్మాణదృష్టితోకూడా ఉషాకిరణ్ మూవీస్‌తో నిర్మించిన చిత్రాలలో భారీ చిత్రం అవుతుంది. మహాభారతం లాగా ఇందులో ఎన్నో ముఖ్యమైన పాత్రలున్నాయి. తగిన అనుభవం వున్న ఆర్టిస్టులతోపాటు సుమారుగా 40-50 మంది యువకళాకారులకు అవకాశం ఇవ్వడం జరిగింది. ఇంకా కొంతమందికి అవకాశాలు వచ్చే పాత్రలు వున్నాయి. షెడ్యూల్సు పూర్తయ్యేనాటికి ఆయా ఆర్టిస్టుల్ని ఎన్నుకోవడం జరుగుతుంది.

భానుప్రియ, వినోద్‌కుమార్, చరణ్‌రాజ్, శివకృష్ణ, రాళ్లపల్లి, చలపతిరావు, మల్లికార్జునరావు, కాకరాల, మాడా, రమణారెడ్డి(హైద్రాబాద్) నటిస్తున్నారు. ప్రత్యేకపాత్రల్లో రచయిత పరుచూరి వెంకటేశ్వరరావు, డ్యాన్స్‌మాస్టర్ రఘురాం కనిపిస్తారు. శ్రీకాంత్, ఆర్.వి.ప్రసాద్ కూడా ఉన్నారు. సంధ్య, నిర్మలమ్మ, జయలలిత, మధుబాల, స్పందన ఇప్పటికి ఎన్నికైన ముఖ్యపాత్రధారులు.

కథ:ఉషాకిరణ్‌మూవీస్, రచన:పరుచూరి బ్రదర్స్, పాటలు:వేటూరి సుందరరామూర్తి, సంగీతం:ఎం.ఎం.కీరవాణి, కెమెరా:డి.ప్రసాద్‌బాబు, కూర్పు:గౌతంరాజు, ఆర్ట్:వి. శ్రీనివాసరాజు, నృత్యం:రఘురాం, నిర్వహణ:కె.వి.ఎస్.ఆర్.కె.ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: అట్లూరి రామారావు, దర్శకత్వం :ఎ.మోహన్‌గాంధి, నిర్మాత: రామోజీరావు

రాజేంద్రప్రసాద్, నర్రా, బాబూరావు

"నవయుగం" పాటల ప్రదర్శన!

టి. కృష్ణ మెమోరియల్ పిక్చర్స్ పతాకంపై ఎమ్. నాగేశ్వరరావు నిర్మించిన 'నవయుగం' చిత్రంలోని అయిదు పాటలను మద్రాసు ఎం. ఎం. థియేటర్‌లో పాత్రికేయులకు ప్రదర్శించారు.

ఈ అయిదు పాటలలో ఓ పాట ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం, జానకి పాడగా, మిగిలిన నాలుగు పాటల్ని వందేమాతరం శ్రీనివాస్, జానకి, మాధవపెద్ది రమేష్ బృందం పాడారు. పాటలన్నీ సమాజత్వానికి దగ్గరగా ఉన్నాయి. ఈ సందర్భంగా జరిగిన ప్రెస్‌మీట్‌లో రచయిత ఎం.వి.ఎస్. హరనాథరావు మాట్లాడుతూ, టి. కృష్ణ మెమోరియల్ పతాకంపై నిర్మించిన 'నగటు మనిషి' అందరి ప్రశంసలు అందుకొంది. అదే బేనర్‌లో నిర్మాణమవుతున్న ఈ ద్వితీయ చిత్రాన్ని ఆ చిత్రంకంటే ఉన్నతస్థాయిలో రూపొందించాలని కృషి చేశాం. వ్యాపారపరంగా కూడా చాలా సంతృప్తికరంగా ఉంది. రాజేంద్రప్రసాద్‌కు ఇది ఓ విభిన్నతరహా చిత్రం అవుతుంది అన్నారు.

నిర్మాత ఎం. నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ చిత్రాన్ని సెప్టెంబరు మూడవ వారంలో విడుదల చేయడానికి ప్లాన్ చేసినట్లు చెప్పారు.

రాజేంద్ర ప్రసాద్, వినోద్‌కుమార్, నర్రా, సంజీవి, మహర్షి రామన, నల్లూరి వెంకటేశ్వర్లు, కె. ఎస్. టి. శాయి, ఎం. బి. కోటేశ్వరరావు, వి.ఎస్. కామేశ్వరరావు, తాతినేని రాజేశ్వరి, రేణుక, గౌరి, జయశీల, ఏభూరి, ప్రసాద్, సీతారామయ్య, ప్రతాప్ మరియు పోకూరి బాబూరావు నటించిన ఈ చిత్రానికి ఎం.వి.ఎస్. హరనాథరావు, ఆర్. రామారావు, కృష్ణ-చక్ర, సోమనాథ్, సత్తిబాబు, బి. కోటేశ్వరరావు, సాంబశివరావు, ప్రమీలారాణి సాంకేతికవర్గం.

దర్శకత్వం : కె. ఆదిత్య
నిర్మాత : ఎం. నాగేశ్వరరావు.

- బి. ఎ. రాజు

నాగార్జున "చైతన్య" కోసం 5లక్షలరూపాయలతో జైలు సెట్!

రెండ్ సెట్టర్ నాగార్జున హీరోగా ప్రతాప్‌పోతన్ దర్శకత్వంలో శ్రీ తిరుమలేశ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న భారీ చిత్రం "చైతన్య"కోసం 5 లక్షల రూపాయల వ్యయంతో కళాదర్శకుడు తోట తరణి ఆధ్వర్యంలో జైలు సెట్ వేసి అయిదు లోజులపాటు ఆ సెట్‌లో షూటింగ్ చేశారు.

దాదాపు 250 అడుగుల ఎత్తుతో ఓ వంతెనను ఈ సెట్‌లో ఓ భాగంగా నిర్మించారు. నాగార్జున- గౌతమిలపై ఓ పెప్పీ పాటను ఈ షెడ్యూలులో చిత్రీకరించారు. సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ నెలల్లో జరిగే షెడ్యూల్సుతో ఈ చిత్ర నిర్మాణం పూర్తవుతుంది.

నాగార్జున- ప్రతాప్‌పోతన్‌ల కాంబినేషన్‌లో తయారవుతున్న ఈ విభిన్నతరహా కమర్షియల్ చిత్రానికి మాటలు: సింగీతం శ్రీనివాసరావు, సంగీతం: ఇళయరాజా, పాటలు: వేటూరి, కెమెరా: నాజీర్ మీనన్, కళ: తోట తరణి, కూర్పు: లెనిన్- విజయన్, డాన్స్: సుందరం, ఫైట్స్: విక్రమ్‌దర్మా, ప్రొడక్షన్ కంట్రోలర్: రామదాస్, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్స్: ఓ. నాగేశ్వరరావు, మురళి, కథ- స్క్రీన్‌ప్లే- దర్శకత్వం: ప్రతాప్‌పోతన్, నిర్మాత: సత్యంబాబు, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: కె. జగన్నాథరావు.

- బి.ఎ.రాజు

ఐ.టి.సి లిమిటెడ్ — ఆసియాడ్ స్పెషల్

అగ్రస్థానానికి ద.కొరియాఆరాటం

1988 సియోల్ ఒలింపిక్స్‌లో దక్షిణ కొరియా క్రీడాకారులు వీరవిహారం చేశారు. తొమ్మిది ఆటలకు సంబంధించిన 33 బంగారు పతకాలలో 12 బంగారు పతకాలు సాధించి సియోల్‌లో తమ పూర్తి ఆధిక్యత కనపరిచింది దక్షిణ కొరియా. సియోల్‌లో చైనా తర్వాత స్థానాన్ని ఆక్రమించిన కొరియాకు కేవలం ఒక బంగారు పతకం మాత్రమే తక్కువగా లభించింది.

సియోల్ ఒలింపిక్స్ తర్వాత అదే ఉత్సాహంతో బీజింగ్ బయలుదేరుతోంది కొరియా. అయితే చైనాకు సరిమైన పోటీని దక్షిణ కొరియానుంచి ఎదురుకాకపోవచ్చు.

రిటైర్‌దెబ్బ

సియోల్ ఒలింపిక్స్ తర్వాత కొంతమంది క్రీడాకారులు రిటైరు కావడం దక్షిణ కొరియాకు ఇబ్బంది కలిగిస్తుంది. అయినప్పటికి చాలవరకు కొరియాకు బంగారు పతకాలు సాధించే అవకాశాలున్నాయని భావిస్తున్నారు. 1986 ఆసియాడ్‌తో పోల్చి చూస్తే దక్షిణ కొరియాకు 50 నుంచి 60 వరకు బంగారు పతకాలు లభించే అవకాశాలున్నాయి. 1986లో 224 పతకాలు సాధించిన కొరియాకు బడాస్టార్స్ రిటైర్ అవడంతో కొత్తవారికి శిక్షణ ఇవ్వడంలో ముందంజలోనే వుంది.

సియోల్ సంచలనం:

ఆసియాడ్‌లో ఇంతవరకు చివ్వకోదగ్గ స్థాయిలోనే ప్రతిభ కనపరుస్తున్న కొరియా 1986 లో మొత్తం 617 పతకాలలో 224 పతకాలుసాధించి సియోల్‌లో సంచలనం సృష్టించింది. 1982లో ఢిల్లీలో 92 బంగారు పతకాలు సంపాదించిన దక్షిణ కొరియా సియోల్‌లో బంగారు పతకాలు సాధించటంలో ముందడుగు వేసింది. బాక్సింగ్ నవలపివస్తుంది. జిమ్నాస్టిక్స్‌లో చైనా, జపాన్, ఉత్తర కొరియా, దక్షిణకొరియాకు సవాలు ఎదురుకావచ్చు.

దక్షిణ కొరియా షూటర్లు ఇప్పటివరకు అత్యంత ప్రతిభ కనపరుస్తూ వచ్చారు. పిస్టల్ షూటింగ్‌లో పార్క్ యంగ్ టేక్, పీహ్యూ-సాక్, పీసాన్-హాక్ ప్రపంచంలో అత్యుత్తమ షూటర్లుగా పేరు పొందారు. దక్షిణ కొరియా సైకిలింగ్‌లో స్త్రీల విభాగంలో కిమ్‌చాంగ్-షిన్ సైన్-బోయి, షిమ్-మీ బంగారు పతకాలు సాధించే అవకాశాలున్నాయి. అలాగే బ్యాడ్‌మింటన్‌లో కొరియా బలంగా వుంది. ప్రత్యేకించి డబుల్స్‌లో కొరియాకు తిరుగులేదు.

టేబుల్ టెన్నిస్‌లోఆసియాడ్ ఒలింపిక్స్ ఛాంపియన్ నామ్‌క్యుయో బంగారు పతకం సాధించవచ్చు. అయితే చైనా ఆటగాళ్ల నుంచి గట్టి సవాలు ఎదురుకావచ్చు. స్వదేశం లోనే పోటీపడటం చైనా ఆటగాళ్లకి ప్లస్ పాయింటు

అవకాశాలు మెండు:

వరల్డ్ కప్ ఫుట్‌బాల్ పోటీలలో దక్షిణ కొరియా నిరాశపరిచినప్పటికి ఆసియాలో బలమైన జట్టుగా పేరుంది. బంగారు పతకం సాధించే అవకాశాలున్నాయి. మహిళల హాకీలో కూడా కొరియా బంగారు పతకం కోసం హోరాహోరీగా పోరాడుతుంది. బంగారు పతకాలు సాధించే బాక్సర్లు కొరియాకు కొండంత అండగా వున్నారు. రెజ్లింగ్, ఎయిట్ లిఫ్టింగ్‌లో కూడా కొరియాకు పతకాలు సాధించే అవకాశాలు మెండుగా వున్నాయి. జూడోలో జపాన్‌కు సరిమైన ప్రత్యర్థులు కలిగిన కొరియా జూలో సైనల్స్‌లో జపాన్‌కు తగ్గపోటీగా నిలుస్తుంది.

బీజింగ్ ఆసియాడ్ కోసం దక్షిణ కొరియా క్రీడాబృందాలకు ప్రత్యేక శిక్షణాపిచ్చాట్లు చేసింది. క్రీడాకారులకి అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు కలిగివుండేట్టుగా జర్మనీ కోచ్‌లతో శిక్షణ కల్పించింది. ఉత్తర కొరియాకూడా ఈ శిక్షణ విషయంలో ఏమీ తీసిపోలేదు.

అయితే ఉత్తర, దక్షిణ కొరియాలు యునైటెడ్ కొరియాగా ఒకే జట్టు వీర్పడి పోటీకి పంపిస్తే చైనాకు గట్టి ప్రత్యర్థి అయి ఆసియాలో తిరుగులేని ఆధిక్యత కనపరిచే అవకాశాలున్నాయి.



కిమ్‌చాంగ్-షిన్

నామ్‌క్యూయో

యువరాజకీయ నాయకుల అమెరికన్ కౌన్సిల్ ప్రతినిధివర్గం శ్రీమతి అండ్రియా అడెల్మన నాయకత్వాన ముఖ్యమంత్రిని 13వ కలుసుకున్నారు

నాల్గవ ఆసియాకప్ నిర్వహించనున్న భారత్

ఢాకా, సెప్టెంబరు 14: నాల్గవ ఆసియా కప్ క్రికెట్ పోటీలు మన దేశం నిర్వహిస్తుంది. డిసెంబరు 23 నుంచి జనవరి 3 వరకు ఈ పోటీలు జరుగుతాయి.

ఢాకాలో మంగళవారం జరిగిన ఆసియన్ క్రికెట్ కాన్ఫరెన్స్ (ఎ.సి.సి.) సమావేశంలో ఈ పోటీల విషయంపై నిర్ణయం జరిగింది. ఎ.సి.సి. ప్రసిడెంట్ బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి శ్రీ అనిసుల్ ఇస్లామ్ మహమ్మద్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

భారత క్రికెట్ కంట్రోల్ బోర్డ్ అధ్యక్షుడు శ్రీ బి.ఎన్. దత్ పాకిస్తాన్ క్రికెట్ కంట్రోల్ బోర్డ్ గౌరవ కార్యదర్శి శ్రీ ఆరిఫ్ అలి అబ్బాసీ, శ్రీలంక క్రికెట్ కంట్రోల్ బోర్డ్ ఉపాధ్యక్షుడు శ్రీ పెలెట్ పెరుమాల్, బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

బంగాదేశ్ 1988లో మూడవ ఆసియాకప్ నిర్వహించింది. అక్టోబర్ 31న జరిగే సమావేశంలో భారత్ ఆసియా కప్ నిర్వహణ వివరాలు అందజేస్తుంది.

లంకాప్రైర్ లీగ్‌లో ఆడనున్న మనోజ్ ప్రభాకర్

మాన్‌చెస్టర్, సెప్టెంబరు 14: ప్రముఖ ఔట్ ఆల్ రౌండర్ మనోజ్ ప్రభాకర్ రాబోయే సీజన్‌లో ఇంగ్లండ్ లీగ్ మ్యాచ్‌లలో పాల్గొంటున్నారు.

ఇటీవల ముగిసిన భారత్ ఇంగ్లండ్ సీరీస్‌లో మనోజ్ ప్రభాకర్ పెద్దగా వికెట్లు తీసుకోలేకపోయినప్పటికి బౌలింగ్ బాగానే చేసాడనిపించాడు. మూడో టెస్ట్‌లో ఇంగ్లండ్ బ్యాట్స్‌మెన్స్‌ని ప్రభాకర్ గడగడలాడించాడు. ఈ సీరీస్ 1-0 తేడాతో భారత్ పరాజయం పాలయిన విషయం తెలిసిందే.

ముఖ్యమంత్రి క్షమాపణచెప్పాలి

అనంతపురం, సెప్టెంబరు 14: విద్యాశాఖాధికారిని గురుపూజోత్సవ సందర్భంగా ముఖ్యమంత్రి అవమానించడాన్ని సహించరాని విషయమని ప్రతిపక్ష కార్మికనాయకులు శ్రీ జి.వి.ఎస్. ప్రసాద్ ఒక ప్రకటనలో విమర్శించారు. గురుపూజ సందర్భంగా విద్యాశాఖాధికారిని అవమానించటమంటే గురువుల్ని అవమానించటమే అని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఆయనకు క్షమాపణ చెప్పాలని శ్రీ ప్రసాద్ డిమాండ్ చేశారు.

రవాణాకళానిలయం నూతనకార్యవర్గం

అనంతపురంలోని రంగస్థల కళా సంస్థ "ఆర్ట్స్‌కో" రవాణా కళానిలయం నూతన కార్యవర్గం.

అధ్యక్షుడు: బి. సీతారాం. ఉపాధ్యక్షుడు: జి. కైలాసమూర్తి. ప్రధానకార్యదర్శి: పి. బాలచంద్రరావు, కోశాధికారి ఎస్.కె. అజీజ్, సాంస్కృతిక కార్యదర్శి: ఎస్.కుళ్లాయప్ప, క్రీడాకార్యదర్శి: కె. గోపీనాథ్.

రిజర్వు బ్యాంకు ఎబ్బంది ముఖ్యమంత్రి సహాయనిధికి తమ విరాళాన్ని శ్రీ చెన్నారెడ్డికి 13వ అందజేశారు

రాడికల్స్‌కిరణ్,రాజులను కోర్టులోహాజరుపరచాలి

అనంతపురం, సెప్టెంబరు 14: రాడికల్ యువజన సంఘం కార్యకర్తలు కిరణ్, రాజులను కదిరి పోలీసులు ఆగస్టు 24వ తేదీన అరెస్టు చేశారని రాడికల్ విద్యార్థి సంఘం కార్యదర్శి శ్రీ రఘు ఒక ప్రకటనలో తెలిపారు. అరెస్టుచేసిన కార్యకర్తలను ఇంతవరకూ కోర్టులో హాజరుపరచలేదనీ, వారిని వివిధ పోలీస్ స్టేషన్లకు త్రిప్పుతూ చిత్రహింసలు పెడుతున్నట్లు శ్రీ రఘు పేర్కొన్నారు.

ఆరోగ్యంగా తిరిగి వచ్చిన సుబ్రహ్మణ్యం

బొంబాయి, సెప్టెంబరు 14: మహారాష్ట్ర గవర్నర్ శ్రీ సి. సుబ్రహ్మణ్యం న్యూయార్క్ నుంచి గత అర్ధరాత్రి ఇక్కడకు చేరుకున్నారు. ముఖ్యమంత్రి శ్రీ శరద్‌పవార్ ఆయన మంత్రివర్గ సహచరులు పోలీసు అధికారులు విమానాశ్రయంలో ఆయనకు స్వాగతం పలికారు.

టెక్సాస్ ఆస్పత్రిలో బైపాస్ సర్జరీ నిమిత్తం శ్రీ సుబ్రహ్మణ్యం ఆగస్టు 21న న్యూయార్క్ వెళ్లారు.

ప్రభుత్వ ముద్రణాలయ సిబ్బంది ముఖ్యమంత్రి సహాయనిధికి తమ విరాళాన్ని చెక్కుగా శ్రీ చెన్నారెడ్డికి 13వ తేదీన అందజేశారు

రైతుకూలీ సంఘం నాయకులను వెంటనే విడుదల చెయ్యాలి

హైదరాబాద్, సెప్టెంబర్ 14: రైతుకూలీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఆర్థిక, సాంఘిక సామాజిక, రాజకీయ, అంశాలను బోధించడానికి రైతుకూలీసంఘం కార్యకర్తలు ఇటీవల ఆదిలాబాద్‌జిల్లా రైతుకూలీసంఘం కమిటీ లక్సెట్టిపేట మండలం గూడెం గ్రామంలో శిక్షణా తరగతులు నిర్వహిస్తుండగా సాయుధ పోలీసులు ఆకస్మికదాడులు జరిపి కార్యకర్తలను బూతులు తిడుతూ తరగతులు జరగకుండా చేసి, అక్కడవున్న రాష్ట్ర కార్యదర్శి, కా. వేములవల్లి వెంకట్రామయ్య, జిల్లా కార్యదర్శి శ్రీ బి. కనకయ్య, అశోక్‌లను అక్రమంగా అరెస్ట్ చేసారనీ, శ్రీ వెంకట్రామయ్య ఇంటిని ధ్వంసంచేసి, అరెస్టుచేసిన వారి ఆచూకీ తెలపకపోవడం పట్ల ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థిసంఘం ఖండిస్తూ, తమ నిరసన వ్యక్తం చేసింది.

అక్రమంగా అరెస్టు చేసిన రైతుకూలీ సంఘం నాయకులను వెంటనే విడుదల చేయాలని శ్రీ మాదాల నారాయణస్వామి, శ్రీ టి. పాండురంగారావు, శ్రీ పి. రంగారావు, శ్రీ నున్నా నాగేశ్వరరావు తదితరులు ఒక సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు.

'కామన్‌గుడ్‌ఫండ్' కమిటి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 14: రాష్ట్ర దేవాదాయశాఖ కమిషన్ ఏర్పాటు చేసిన నిధులను పర్యవేక్షించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక కామన్‌గుడ్ ఫండ్ కమిటిని పునః ప్రారంభించింది. ఈ కమిటీకి ముఖ్యమంత్రి చైర్మన్‌గా వ్యవహరిస్తారు.దేవాదాయశాఖ మంత్రి, ప్రభుత్వ కార్యదర్శి, దేవాదాయశాఖ కమిషనర్, తిరుపతి తిరుమల దేవస్థానం కార్యనిర్వహణాధికారి సభ్యులుగా ఉంటారు. అధికారేతరసభ్యులలో శ్రీయుతులు ఎం. శ్రీనివాసులురెడ్డి, బి. కృష్ణ, కె. ప్రభావతమ్మ తదితరులు వ్యవహరిస్తారు.

బాపూజీ విమర్శ

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 14: మండల్ కమిషన్ రిజర్వేషన్‌ల విషయంలో చేసిన సిఫార్సులను అమలు పరుస్తామని 1989 ఎన్నికలలో హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆ ఎన్నికలలో అధిక మెజార్టీ రావడంతో మండల్ కమిషన్‌రిపోర్టును అమలు చేయలేదనీ పైగా, ఈనెల 6వ తేదీన పార్లమెంటులో ఆయన చేసిన ప్రసంగం రిజర్వేషన్ వ్యతిరేకులను రెచ్చగొట్టేదిగా ఉందనీ స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ విమర్శించారు.

12వ తేదీన జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యాపరంగా వెనుకబడటానికి కులం కూడా ఒక కారణం అని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుని ఉదహరించారు.

పురావస్తుశాఖనిర్లక్ష్యం ప్రాచీనశిల్పాల మటుమాయం

కరీంనగర్, సెప్టెంబర్ 14: ధర్మపురి మండలంలో ప్రాచీన శిల్ప సంపదకు సరియైన రక్షణలేదని గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రముఖ పురావస్తు లిపి పరిశోధకులు కీర్తిశేషులు సంగనబట్ల నరహరిగారు జన్మించిన ధర్మపురిలో శిల్ప సంపదకు విలువనీడ లేకపోవడం గమనార్హం.

దేవస్థానం ఆరుబయట గోదావరి గట్టుపైన గల శిల్పాలు ఆలనాపాలనాలేక అవసానదశకు చేరుకునేస్థితిలో వున్నాయి.

అడపాదడపా వచ్చే వరదలవలన గట్టుపైగల శిల్ప సంపద గోదావరి గర్భంలో కలిసే ప్రమాదముంది. దేవాదాయశాఖ ఆధీనంలో గల రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో ప్రాచీన ఉమామహేశ్వర సంపలోహ విగ్రహం మాయమై తిరిగి లభించకముందే గ్రామ శివారులలో ఉన్న అక్కపెల్లి రాజేశ్వరుని గుడి సమీపంలోని ప్రాచీన నృసింహస్వామి శిల్పం మాయమై ఆశ్చర్యాన్ని కలిగించినా, ఆ శిల్పం తిరిగి లభించి పోలీసు స్టేషన్‌లో పూజాపునస్కారాలు లేకుండా పుండడం గమనార్హం. ఈ విషయంలో దేవాదాయశాఖ మరియు రాష్ట్ర పురావస్తుశాఖ తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామప్రజలు మరియు చరిత్రకారులు అభిప్రాయపడుతున్నారు.



Printed and Published By Nageswararao Estates Ltd., at the Andhra Patrika Press, 1-2-369/5, Gagannahal Domalguda, Hyderabad-500029, Editor: G. Sreerama Murthy, (Hyderabad) Phones: Business: 68092; Editorial: 68037.